ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

23-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 111 పేజీలు: 10+4 వెల: 6.50


ఇడి అన్ని హద్దులు దాటేసింది: 'సుప్రీం'

కేరళలో మళ్లీ విజృంభిస్తున్న కరోనా

5లో

# పంటలవారీగా సాగు ప్రణాళిక

- డిమాండ్ ఉన్న పంటలనే రైతులు వేయాలి
- హెచ్డీ బర్లే పొగాకుకు ఈ యేడాది క్రాప్ హాలిడే
- ప్యూర్ జ్యూస్‌లపై జిఎస్టీ తగ్గింపునకు కృషి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పంటల సాగు అనేది జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు అనుగుణంగా జరగాలని, ఇందుకు సంబంధించి పంటల వారీ సాగు ప్రణాళికపై వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్‌సప్లయ్ మధ్య సమతూకం ఉంటుందన్నారు. అలాగే కేవలం డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగు చేస్తే రైతులు నష్టపోకుండా పోకుండా ఉంటారని అన్నారు. క్రాప్ ప్లానింగ్ అనేది చాలా శాస్త్రీయంగా జరగాలని, జాతీయ అంతర్జాతీయ ప్రరిణామాలు, మార్కెట్లు, దిగుబడులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆర్టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టిపెట్టాలన్నారు. కమిటీలోకి కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, రామానాయుడును సభ్యులుగా తీసుకున్నారు. పొగాకు, కోకో, మామిడి, ధాన్యం రైతుల సమస్యలపై సిఎం క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులు, మంత్రులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.

**అవసరాన్ని బట్టి ప్రభుత్వం ద్వారా కోకో కొనుగోళ్లు :** రైతుల దగ్గర ఉన్న కోకో పంట నిల్వలను కేజీ రూ. 500కు కంపెనీల ద్వారా కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.500 కన్నా తక్కువకు రైతులు పంట అమ్మాల్సిన అవసరం లేదని... అవసరమైతే ప్రభుత్వం ద్వారా నేరుగా కొనుగోళ్లు జరపాలని చెప్పారు. ప్రస్తుతం 1,200 మెట్రిక్ టన్నుల నుంచి 1500 మెట్రిక్ టన్నుల కోకో నిల్వలు ఉన్నాయని... వీటిలో 600 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని వాటిని మాత్రమే కొనుగోళ్లు చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**హెచ్డీ బర్లే పొగాకు నిల్వల వివరాల నమోదు :** సుమారు 20,000 మిలియన్ కేజీల మేర రాష్ట్రంలో రైతుల దగ్గరున్న హెచ్డీ బర్లే పొగాకు నిల్వలను కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. డిమాండ్ లేనందున రైతులు నష్టపోకుండా ఉండడానికి ఈ ఏడాది హెచ్డీ బర్లే పొగాకు రకానికి క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నట్టు అధికారులు చెప్పారు. రైతుల దగ్గర హెచ్డీ బర్లే రకం పొగాకు నిల్వలు ఎంత ఉన్నాయనే దానిపై యాప్ ద్వారా కచ్చితమైన వివరాలు సేకరించాలని చెప్పారు. టొబాకో బోర్డులో ఇందుకు సంబంధించి సెల్ ఏర్పాటు చేసి రోజువారీ కొనుగోళ్ల వివరాలను నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు హెచ్డీ బర్లే, వైట్ బర్లే రకాలను టొబాకో బోర్డులో చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి

>>2



గురువారం విజయవాడలో జీవ వైవిధ్యంపై ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డి.సిఎం పవన్

## ప్రతి జిల్లాలో బయో డైవర్సిటీ పార్కు

ప్రతి గ్రామంలో పల్లెవనం

సనాతన ధర్మం మతోన్మాదం కాదు: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటాం. చెట్లు తొలగించడం కాదు. ప్రతిఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకృతి నుంచి తీసుకోవడం కాదు. ఇవ్వడానికి అలవాటు పడాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో ప్రకృతి నుంచి తీసుకోవడమే కానీ ఇవ్వడం

>>2

## రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

విజయసాయిరెడ్డి అమ్ముడుపోయారు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఖజానాను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టారని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా అయన రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అంశాల మీద ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేసనట్లుతెలిపారు. ఆయనవివిధంశాలపై ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ,వాటికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక నాణేనికి రెండో వైపులా.. కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు సరిపడా ఉన్నప్పటికీ, 53 లక్షల చదరపు అడుగుల పైచిలుకు విస్తీర్ణంతో కొత్త నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఏముందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనవసరపు వ్యయంతో పాటు, కాంట్రాక్టులు కట్టబెట్టి ఆర్థిక ప్రయోజనాలు పొందడానికే ఈ భారీ నిర్మాణాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం ఆరు బ్లాకుల్లో

>>2

## 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

భారీ వర్షసూచన

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు మే 23 లేదా 24 నాటికి కేరళలోకి ప్రవేశించడానికి అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 26 నాటికి రాయలసీమ మీదుగా ఆంధ్రాలోకి ప్రవేశిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇకపోతే వచ్చే 2,3రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిసింది.తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక-గోవా తీరాల నుండి కోస్తాంధ్రవరకు సముద్ర మట్టా

>>2

## ఢిల్లీలో సిఎం చంద్రబాబు

రెండు రోజులు పర్యటన, నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండ్రోజుల పర్యటన కోసం అమరావతి నుంచి ఢిల్లీకి గురువారం బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఈ నెల 23వ తేదీన ఏడుగురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై మంత్రులతో చర్చించి సహకారం కోరనున్నారు. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, సిఆర్ పాటిల్, జితేంద్ర సింగ్‌లతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిఫెన్స్ పరిశ్రమలు, స్పేస్ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు, పోలవరం బనకచర్లకు కేంద్ర సాయం, ప్రతి ఇంటికీ తాగునీరు, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, తదితర అంశాలపై సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో ప్రధానంగా చర్చించనున్నారు. సిఎం ఢిల్లీ పర్యటన షెడ్యూల్ ఉదయం 10గంటలకు పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సిఎం భేటి కానున్నారు. ఉదయం 11 గంటలకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కానున్నారు.

మధ్యాహ్నం 12 గంటలకు జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో, మధ్యాహ్నం ఒంటిగంటకు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3గంటలకు ఆర్థికశాఖ మంత్రి

>>2






గురువారం రాజస్థాన్‌లోని బికనీర్‌లో కర్నిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# పంటలవారీగా సాగు ప్రణాళిక

>> లేఖ రాశారు. అలాగే ఈ వారం తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో రైతాంగ సమస్యలపై చర్చిస్తానని సిఎం తెలిపారు.

**మ్యాంగో జ్యూస్ వినియోగం పెంచేలా చర్యలు**

మ్యాంగో పల్ప్‌కు సంబంధించి ఆర్డర్లు రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందకుండా తక్షణమే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలు కొనుగోళ్లు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అయితే పాతనిల్వలు కంపెనీల దగ్గర మిగిలి పోవడంతో కొత్తగా కొనుగోళ్లు చేయడానికి ఆస్కారం లేకుండా పోయిందని అధికారులు వివరించారు. అలాగే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం కూడా ఇందుకు కారణమైందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేలా అధికారులు చూడాలని సిఎం అన్నారు. ప్యూర్ జ్యూస్‌లపై సైతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం జీఎస్టీ విధించడంతో మామిడి కొనుగోళ్లు మందగించాయని... ప్యూర్ జ్యూసెస్‌కు జీఎస్టీ తగ్గించేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అలాగే మ్యాంగో పల్ప్ జ్యూస్ వినియోగం పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించడంతో పాటు... తిరుమలకు వచ్చే భక్తులకు టిటిడి మ్యాంగో జ్యూస్ అందించే అంశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వరి, టొమాటా రైతుల సమస్యపైనా చర్చ**

టొమాటో పంట గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంలో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి... రైతులు ఆశించిన ధర వచ్చేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. మరోవైపు ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్య లేదని, ఏ ప్రాంతాల్లో అయితే తడిచిన ధాన్యం ఉందో వాటిని కూడా కొనుగోలు చేశామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదండ్ల మనోహర్, గొట్టిపాటి రవి, రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఢిల్లీ బయలు దేరిన వెళ్ళిన సిఎం చంద్రబాబు**

గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో వివిధ సమీక్షలు,సమావేశాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు సాయంత్రం ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. ఢిల్లీలో ఆయనకు ఎపికి చెందిన కేంద్రమంత్రులు కూటమి ఎంపీలు ఘనస్వాగతం పలికారు.అక్కడ నుంచి ఆయన జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు.ఈ రాత్రి అక్కడే బస చేసారు.ఈ నెల 23న ఢిల్లీలో ఏడుగురు కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీకానున్నారు.,ఈ నెల 24న నీతి ఆయోగ్ పాలక మండలి భేటీకి హాజరవుతారు.తిరిగి 24న ఢిల్లీ నుంచి నేరుగా సీఎం కుప్పం వెళ్లనున్నారు.

## బయో డైవర్సిటీ పార్కు

>> అలవాటు లేకుండా పోయిందని అన్నారు. ప్రకృతిని రక్షించుకుంటే.. ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. మన రాష్ట్రంలోనూ అటవీ భూములు ఆక్రమించుకునే వారు ఉన్నారు... కొత్తగా అడవులు సృష్టించాలన్న ఆలోచన ఉన్నవారు కరవయ్యారన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు మన ఇంటి నుంచే మొదటి అడుగు వేయాలని కోరారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తరపున ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పర్యావరణం అంటే కేవలం మొక్కలకు సంబంధించిన విషయం కాదు. అది మన జీవన శైలి. ప్రకృతిని పరిరక్షించుకుంటేనే పర్యావరణ సమతౌల్యం సాధ్యపడుతుంది. ప్రకృతి పరిరక్షణకు మనం ఏమైనా చేయాలి అనుకుంటే ముందుగా ఉన్నదాన్ని చెడగొట్టకుండా ఉంటేచాలు. నా వరకూ నేను 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి అక్కడ సహజంగా మొక్కలు పెరిగే ఏర్పాటు చేశాను.మన సంస్కృతి చెప్పే వసుధైక కుటుంబం ప్రతి జీవికి బతికే హక్కు కల్పిస్తుంది. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన వంతు మనం చిన్న చిన్న పనులు చేస్తే చాలు. ప్రకృతి విధ్వంసం ప్రమాదకరం. దాన్ని సరిదిద్దుకోకపోతే సమస్త మానవ జాతి నష్టపోతుంది. మొక్కలు నాటితే దాన్ని ఆధారంగా చేసుకుని ఎన్నో జీవులు వస్తాయి. మనతో పాటు సమస్త జీవరాశులు బతకాలన్నదే జీవ వైవిధ్యం తాలూకు సారాంశం. జీవ వైవిధ్యాన్ని పెంచడం మనందరం బాధ్యతగా స్వీకరించాలి.మన పూర్వీకులు చెట్లను పూజించే వారు. నదులను దేవతలుగా భావించేవారు. సనాతనధర్మం అంటే మతోన్మాదం కాదు.. ప్రకృతిలో మమేకమయ్యే జీవన విధానం. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. మనిషి చేసే విధ్వంసం ఊహించని స్థాయిలో ఉంది. తూర్పు కనుమలలో మనకున్న శేషాచలం, నల్లమల, పాపికొండలు జీవ వైవిధ్యానికి నిలయాలు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, ఏపీటీఎస్ ఛైర్మన్ మోహన్ కృష్ణ, బోర్డు మెంబర్ సెక్రెటరీ రామకృష్ణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము, ఏపీ ఎఫ్.డి.సి. ఎండీ ఆర్.పి. ఖజురియా తదితరులు పాల్గొన్నారు.

# స్లీపర్ సెల్స్‌పై విచారణ చేయండి

## డిజిపికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో రాష్ట్రంలో 'స్లీపర్ సెల్స్'గా వ్యవహరిస్తు్న వ్యక్తులను గుర్తించేందుకు విచారణ జరపాలని డిజిపిని హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్లు సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకొని స్లీపర్‌సెల్స్ పై విచారణ జరిపి,నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది.తదుపరి విచారణను వాయిదా వేసింది. లిటిగేషన్ పిటిషన్ లో ప్రతివాదిగా ఉన్న ఎన్ఐఎకు కూడ నోటీసులు జారీ చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ ఉత్తర్వులిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్ర నిఘా వర్గాల సమాచారం ప్రకారం... పాకిస్తాన్-ఐఎస్ఐకి చెందిన పలువురు స్లీపర్ సెల్స్‌గా భారత్‌లో ఉన్నారని, అందులో కొందరు నంద్యాల, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని పేర్కొంటూ న్యాయవాది ఎస్.గౌతమి ప్రొద్దుటూరుకు చెందిన ఎ.శివకుమార్ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు.

## తల్లికి వందనం రూ.15వేలు వచ్చేనెల జమ

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తల్లికి వందనం కింద కుటుంబం చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వాగ్దానంచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ విద్యా సంవత్సరం కూడ ముగిసింది. ఇంకా తల్లికి వందనం పథకం క్రింద డబ్బు జమ చేయక పోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. స్కూళ్లు తెరిచేలోగా తల్లుల అకౌంట్‌లోకి రూ.15వేలు జమ చేయను న్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ పథ కాల వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.అందులో ఏనెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియచేయాలని అన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15వేలు జమ చేస్తామని సిఎం చంద్రబాబు అన్నారు.

## సిఎం చంద్రబాబు

>> నిర్మలా సీతారామన్‌తో సిఎం భేటీ కానున్నారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై సమీక్షకు హాజరుకానున్నారు. రాత్రి 9గంటలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలవనున్నారు. 24న భారత్ మండపంలో జరిగే నీతిఆయోగ్ పాలక మండలి సమావేశానికి సీఎం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హాజరుకానున్నారు.



కల్నల్ మన్‌ప్రీత్‌సింగ్‌కు కీర్తిచక్ర పురస్కారం మరణానంతరం గురువారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులకు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అబద్ధపు హామీలతో పనిచేస్తున్న ప్రభుత్వం

## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**ఒంగోలు, మే 22, ప్రభాతవార్త:** మాయ మాటలు, అబద్దపు హామీలతో చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తుందని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఒంగోలులో వైసీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయం దండగా అని మాట్లాడిన చంద్రబాబునాయుడు మాటకి తగినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 28వ తేదీన వైసీపీ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పొదిలి పట్టణానికి రానున్నారని తెలియజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్న తరుణంలో పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని చేస్తుందని అందులో భాగంగా ఈనెల 28వ తేదీ పొదిలి పట్టణానికి జగన్‌మోహన్‌రెడ్డి రానున్నట్లు ఆయన తెలిపారు. పొదిలి నందు పొగాకు వేలం కేంద్రాన్ని ఆయన పొగాకు రైతులతో కలిసి పరిశీలిస్తారని జిల్లాలోని పొగాకు రైతులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు.

# కొత్త రేషన్ కార్డులకు వివాహ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కాదు..

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త రేషన్ కార్డు పొందాలంటే వివాహ ధృవీకరణ పత్రం తప్పనిసరి అంటూ జరుగుతున్న ప్రచారంపై ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రేషన్ కార్డుల జారీకి ఎట్టి పరిస్థితుల్లోనూ పెళ్లి సర్టిఫికెట్ గానీ, పెళ్లి పత్రిక గానీ, వివాహానికి సంబంధించిన ఫొటోలు గానీ అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని ఆదేశించారు. విజయవాడ సివిల్ సప్లై భవన్ నందు పౌర సరఫరా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా తప్పనిసరిగా స్వీకరించాలన్నారు, ఏవైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి నాదెండ్ల భరోసా ఇచ్చారు. దరఖాస్తు అందిన 21 రోజుల్లోగా సమస్యను పరిష్కరించి కార్డులు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పలు కీలక విషయాలను వెల్లడించారు.రాష్ట్రంలో అర్హులైన 4.24 కోట్ల మందికి జూన్ నెలలో ఉచితంగా రేషన్ కార్డులు (స్మార్ట్‌రైస్‌కార్డులు) జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద సిద్ధంగా ఉందని, పంపిణీ ప్రక్రియలో ఎలాంటిలోపాలు లేకుండా చర్యలుతీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం సామాన్యులకు మరింతచేరువగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. ఇందులో భాగంగానే క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్‌కార్డులను అందిస్తామని, దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.కుటుంబ సభ్యుల్లో ఎవరినైనా వయసుతో నిమిత్తం లేకుండా రేషన్ కార్డులో చేర్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. అయితే, కార్డు నుంచి పేర్ల తొలగింపునకు మాత్రం ప్రస్తుతం మరణించిన వారి వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రేషన్ కార్డులో కుటుంబ పెద్ద (హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ) పేరు మార్చుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్డులో నమోదైన తప్పుడు వివరాలను సరిచేసుకునేందుకు గతంలో ఉన్న జాయింట్ కలెక్టర్ స్థాయి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇకపై తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించుకునేలా సులభతరం చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రేషన్ కార్డులు దాఖలు చేసే ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించుటకు గాను కొంత వెసులుబాటును కల్గించబడును.ప్రభుత్వం వారు తీసుకున్న నిర్ణయం అత్యంత సున్నితమైనందున, లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యము కల్గకుండా నిత్యావసరసరుకుల పంపిణీ నిర్వహించాన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబందించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తూ, గతంలో మాదిరిగానే చౌక ధర దుకాణాల ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం 25 మంది నిత్యావసర సరుకులు అందకపోవడం, 26 మంది ఎండియు ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు చేశారు. అదనంగా, ప్రతి మూడు ఎండియు ప్రాంతాలను 15-17 రోజుల్లో మాత్రమే కవర్ చేయడం, వస్తువుల మళ్లింపు (288 కేసులు నమోదు), మరియు ఆపరేటర్ల కొరత వంటి సమస్యలు ఈ పథకం రద్దుకు కారణాలయ్యాయి. దీపం2 పథకం క్రింద మొదటి ఫేజ్‌లో దాదాపు 99,700 మంది లబ్ధిపొందారు. ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం జరిగింది. దీపం2 ఫేజ్ టూ అమల్లో బాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసమై బుక్ చేసుకోవడంజరిగింది.ఫేజ్3లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్ధిదారులఖాతాలో జమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం ఊసేలేదు..

>> సుమారు 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అన్ని హెచ్‌ఓడీ కార్యాలయాలు, సచివాలయంలోని సిబ్బంది మొత్తం కలిపినా 12 వేల మందికి మించి లేరని, వారంతా ఇప్పటికే ఉన్న 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటప్పుడు, కొత్తగా 53 లక్షల 57 వేల 389 చదరపు అడుగుల విస్తీర్ణంలో సచివాలయం, హెచ్‌ఓడీ కార్యాలయాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఏముందని ఆయన నిలదీశారు. సిబ్బంది సంఖ్య పెరగనప్పుడు, ఇంత భారీ విస్తీర్ణం ఎందుకు? ప్రస్తుతం ఉన్న భవనాలు సరిపోవా? అని జగన్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టించిన నూతన సచివాలయం కూడా అన్ని హెచ్‌ఓడీ కార్యాలయాలతో కలిపి 8 లక్షల 58 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఉందని జగన్ పోల్చి చెప్పారు. అంతకంటే చాలా రెట్లు అధిక విస్తీర్ణంలో ఎపిలో సచివాలయం నిర్మించాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ఆయన అన్నారు. కేవలం అమరావతిని ఇలాగే కొనసాగించాలని, తద్వారా నిరంతరాయంగా కాంట్రాక్టులు పొందుతూ, ఆర్థిక లబ్ధి పొందాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని వైఎస్ జగన్ విమర్శించారు. అలాగే మనం యుద్ధం చేస్తోంది చంద్రబాబుతోనే కాదు.. చెడిపోయిన కొన్ని సామాజిక మాధ్యమాలతో అంటూ వ్యాఖ్యానించారు.

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. విజయసాయిరెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు పూర్తిగా లొంగిపోయారన్నారు., ఆయన కూటమికి మేలు చేసేందుకే కీలక నిర్ణయాలు తీసుకున్నారని జగన్ ధ్వజమెత్తారు. "విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తులు చేసే ప్రకటనలకు ఏం విలువ ఉంటుంది? ఆయన చంద్రబాబుకు లొంగిపోయిన మరో వ్యక్తి" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజ్యసభ సభ్యుడిగా విజయసాయి రెడ్డికి ఇంకా మూడున్నర సంవత్సరాల పదవీకాలం మిగిలి ఉందని, అయినప్పటికీ కేవలం చంద్రబాబు నేతృత్వంలోని కూటమికి ప్రయోజనం చేకూర్చేందుకే ఆయన తన పదవికి రాజీనామా చేశారని జగన్ ఆరోపించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వైకాంగ్రెస్‌పార్టీకి తగినంత ఎమ్మెల్యేల బలం లేనందున, విజయసాయిరెడ్డిని మళ్లీ రాజ్యసభకు పంపించే అవకాశం లేదన్న విషయం ఆయనకు కూడా తెలుసని జగన్ అన్నారు. "తన రాజీనామా వల్ల చంద్రబాబు కూటమికి మేలు జరుగుతుందని తెలిసి, తన మూడున్నరేళ్ల పదవీకాలాన్ని ఆ కూటమికి, ప్రలోభాలకు లోనై అమ్ముకున్నారు. అలాంటి వ్యక్తి ఇచ్చే స్టేట్మెంట్లకు ఏం విలువ ఉంటుంది?" అని జగన్ ప్రశ్నించారు.

**స్కాములకు అడ్డాగా రాష్ట్రం**

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4గంటల పీక్‌అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ.4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ.2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది అని ఆయన వివరించారు. ఉర్సా అనేసంస్థకు బిడ్‌లేకుండా రూ.2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమయుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

తేది : 23-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా.10.26
ఉత్తరాభాద్ర మ.3.58
వర్జ్యం రా.2.51-4.19
దు.8.12-9.04, 2) మ.12.31-మ.1.23
శుభసమయం : ఉ.9.10-9.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తుసేకరణ.

**వృషభం:** ఆర్థిక అభివృద్ధి సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. దైవదర్శనాలు.

**మిథునం:** కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. ప్రయాణాలు.

**సింహం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని ఖర్చులు పెరుగుతాయి. వాహనయోగం.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మికచింతన.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్‌పై సిబిఐ ఛార్జ్‌షీట్!

**శ్రీనగర్, మే 22:** కిరు జలవిద్యుత్ ప్రాజెక్టులో రూ.2,200 కోట్ల సివిల్ పనుల కేటాయింపులో అవినీతి ఆరోపణలపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌తో పాటు మరో ఐదుగురిపై గురువారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) చార్జిషీట్ దాఖలు చేసింది. మూడేళ్ల దర్యాప్తు తర్వాత సీబీఐ తన నివేదికను ప్రత్యేక కోర్టుకు సమర్పించింది. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సీబీఐ ఏప్రిల్ 2022లో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. సత్యపాల్ మాలిక్ ఆగస్టు 2018 నుంచి అక్టోబర్ 2019 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా కొనసాగారు. ఈ వైపు సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. తాను ఎవరితోనూ మాట్లాడలేని స్థితిలో ఉన్నానని ఇన్‌స్టా పోస్ట్‌లో పేర్కొన్నారు. తనకు చాలామంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నాయని.. వాటికి తాను సమాధానం చెప్పలేకపోతున్నానన్నారు. మాలిక్ 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 వరకు జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా ఉన్నారు. కిరు జల విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు ఫైల్స్‌ను అప్రూవ్ చేసేందుకు తనకు రూ.300కోట్ల లంచం ఆఫర్ చేశారని ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. గతేడాది సిబిఐ సోదాల తర్వాత తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆయన ఖండించారు. తానే ఫిర్యాదు చేస్తే తన ఇంట్లో సోదాలు నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. అవినీతికి పాల్పడిన వారిపై దర్యాప్తు చేయడానికి బదులుగా సీబీఐ తన నివాసంపై దాడులు చేసిందని మాలిక్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలకు ఎన్ఎంసి నోటీసులు

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సుమారు 15 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో బోధకుల కొరత,ఇతర లోపాలపై జాతీయ వైద్య కమీషన్(ఎన్ఎంసీ) సంజాయిషీ నోటీసులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాల్లోని కళాశాలలకూ ఇదే విధంగా నోటీసులు పంపింది. రాష్ట్రంలోని కళాశాలలకు వచ్చిన నోటీసుల్లో డిపార్ట్‌మెంట్ల వారీగా ప్రొఫెసర్లు/ట్యూటర్ల కొరతను ప్రధానంగా ప్రశ్నించింది. క్లినికల్ అండ్ పారా క్లినికల్ విభాగాల్లో ఫాకల్టీ తక్కువగా ఉండటంపై ఆక్షేపణ తెలియచేసింది. నిర్ణీత సంఖ్యలో పడకలు లేవని, విద్యార్థులకు శరీర నిర్మాణాన్ని నేర్పించేందుకు మృతదేహాలు తగిన సంఖ్యలో లేవని, మైనర్,మేజర్ శస్త్రచికిత్సన గురించి వివరాలు సమర్పించలేదని, అనుభవంలేని భోధకులున్నారంటూ ఆయా ప్రిన్సిపాళ్లకు పంపిన నోటీసుల్లో ఎన్ఎంసి స్పష్టం చేసింది. ఈ నెల 5నుండి నోటీసులు వస్తున్నట్లు ఓ ప్రిన్సిపాల్ తెలిపారు.విజయవాడ లోని ప్రభుత్వ వైద్య కళాశాలలోని 19 డిపార్ట్‌మెంట్లలో ఫ్యాకల్టీ/రెసిడెంట్/ట్యూటర్లు తక్కువగా ఉండటంపై వివరణ కోరింది. భోధన సిబ్బంది ఆదాయ వివరాలు డిక్లరేషన్‌ద్వారా సమర్పించకపోవడంపై పలుకళాశాలలను తప్పుబట్టింది. ఎస్వీఎంసీ(తిరుపతి) వారు పంపిన కమ్యూనిటీ మెడిసిన్ వీడియో ఫైలు తక్కువ సైజులోపంపాలని పేర్కొనడం గమనార్హం. ప్రిన్సిపాళ్లు ఇచ్చే వివరణలకు అనుగుణంగా ఎన్ఎంసి తదుపరి చర్యలు తీసుకోనుంది. వివరణలు సంతృప్తికరంగా లేకుంటే, కిందటేడాది మాదిరిగానే జరిమానా విధించే అవకాశం ఉంది.

# 26కు 'సీమ'లోకి రుతు పవనాలు!

>> నికి 3.1 కి.మీ ఎత్తు వరకు ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరోరెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతో పాటు చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో కూడిన భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం రాష్ట్రంలో అక్కడక్కడ భారీవర్షాలు పడ్డాయి. విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం) అల్లూరి సీతారామరాజు జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,కోనసీమ,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,కృష్ణా,ఎన్టీఆర్,పల్నాడు,నంద్యాల,కర్నూలు,అనంతపురం, వైఎస్సార్,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. బుధవారం రాత్రి 7 గంటల నాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 52 మి.మీ.,అనంతపురం జిల్లా చిన్నమూష్టురులో 51.5మి.మీ,అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 50మి.మీ.,గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 48 మి.మీ., కృష్ణాజిల్లా గిలకలదిండిలో 47మి.మీ.,43 ప్రాంతాల్లో 30మి.మీ.,కు పైగా వర్షపాతం రికార్డయిందన్నారు. నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే సమయం దగ్గరపడుతున్న కొద్దీ వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నాయి. పరిస్థితి అనుకూలంగా ఉండటంతో ఇవి దక్షిణ అరేబియా సముద్రం ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించినట్లు వెల్లడించింది.

# డిజిటల్ విధానంలో స్త్రీనిధి రుణాల చెల్లింపు

## యాప్‌ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్


గురువారం స్త్రీనిధి యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 22,ప్రభాతవార్త :** పేదరిక నిర్మూలనలో భాగంగా పేదల జీవనోపాధి అభివృద్ధికి అవసరమైన రుణాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్, డిజిటల్ విధానం ద్వారా లబ్దిదారులు రుణాలను చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ, బ్యాంకుల,ఇతర ఆర్థిక సంస్థలతో సహకరించి పేద మహిళలకు అవసరమైన రుణాలను మొబైల్ టెక్నాలజీ మరియు బయోమెట్రిక్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా 48గంటల్లోపు అందించేందుకు స్త్రీనిధి చర్యలు చేపట్టింది.ఈ రుణాల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి,ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శత కొరకు మరియు చెల్లింపుల భద్రతా కోణంలో లబ్దిదారులు పురోగతిని సాధించడం కోసం స్త్రీనిధి మరియు యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా స్త్రీనిధి పేరుతో ఒక డిజిటల్ యాప్‌ను రూపొందించినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచే్చసిన రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్య తరహా పరిశ్రమలు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) మంత్రి,కొండపల్లి శ్రీనివాస్ మాటా్లడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వీర్యం అయిన సెర్ప్ విభాగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. నిరక్షరాస్యత వలన గ్రామాల్లో మహిళలు తాము పొందిన రుణాలను తిరిగి సాంప్రదాయ పద్ధతిలో చెల్లింపులు జరపడం వలన చాలా రోజుల సమయం వృధా కావడంతో పాటు,ఆర్థిక లావాదేవీలపై అవగాహన లోపం మరియు తాము ఎంత రుణాలను తిరిగి చెల్లించామో వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం కారణంగా వారు మోసానికి గురికావొచ్చు తద్వారా వారిపై మరింత ఆర్థికభారం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక స్వయం సహాయక సభ్యురాలు మంత్రి ఆధ్వర్యంలో యాప్ ద్వారా ప్రత్యక్షంగా యాప్ డౌన్‌లోడ్, లాగిన్ ప్రక్రియ, చెల్లింపు లావాదేవి చేసి చూపించారు.డిజిటల్ విధానంలో రీపేమెంట్ యాప్ తీసుకురావడాన్ని స్వాగతిస్తూ స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కరరావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ యాప్ లో యూనియన్ బ్యాంకును భాగస్వామిగా చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ ఐఏఎస్ మాట్లాడుతూ స్త్రీనిధి,సెర్ప్ సంస్థలో అంతర్భాగమని,గ్రామీణ, పట్టణాల్లో ఉన్న పేద మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి,సెర్ప్ విభాగాలకు చెందిన అధికారులు, బ్యాంకు అధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్జీయుకెటిలకు 49,200 మంది దరఖాస్తు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలలో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు 49,200 మంది దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు ట్రిపుల్‌ఐటీలలో ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపితే 4,400 సీట్లున్నాయి. ఒక్కో ట్రిపుల్‌ఐటీలో 1,100 సీట్లు ఉండగా, అన్ని సీట్లకు 49,200 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు చెందిన 3,100 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇక్కడ సీట్లు వచ్చినా ఎలాంటి రాయితీలు లేకుండా ఏటా రూ.1.50 లక్షల ఫీజుతో పాటు అదనంగా హాస్టల్ ఫీజు చెల్లించాల్సి ఉంది. ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 6న విడుదల చేయనున్నామని అధికారులు వెల్లడించారు.

# డి. సిఎం పవనన్నకు అభినందనలు : మంత్రి లోకేష్

**విజయవాడ,మే 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక నుండి ఏపీకి కుంకీ ఏనుగులు రప్పించిన నేపథ్యంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో రైతు సోదరుల కష్టాలకు చెక్ పెట్టేందుకు కర్ణాటక నుంచి కుకీ ఏనుగులను రప్పించిన డిప్యూటీ సిఎం పవనన్నకు నా శుభాభినందనలు.యువగళం పాదయాత్ర సందర్భంగా ఏనుగుల విధ్వంసంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలమనేరు ప్రాంత రైతన్నలు నా దృష్టికి తెచ్చారు. అన్నదాతల ఇక్కట్లను తొలగించేందుకు పవనన్న ప్రత్యేకంగా చొరవ చూపి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు.ఏపీ అవసరాలకు మరిన్ని కుంకీ ఏనుగులు ఇస్తామని హామీ ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని లోకేష్ పేర్కొన్నారు.

# జగన్ చెప్పేవన్నీ అసత్యాలే: మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** అసత్యాలకు అలవాటుపడ్డ జగన్ రెడ్డి నాలుక ఎటు తిప్పినా అబద్దాలనే మాట్లాడుతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. గత అయిదేళ్ళతో జనాన్ని నమ్మించి చివరికి శుష్క హస్తాలు చూపారన్నారు.గురువారం మీడియాతో అనగాని మాట్లాడుతూ జగన్ నిజం స్వరూపం తెలుసుకున్నాకే ఆయనను ప్రజలు అత్యంత ఘోరంగా ఓడించారన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఇంకా ఫేక్ బతుకు నుండి మాత్రం జగన్ బయటపడలేకపోతున్నారు. అప్పులు నుండి విద్యుత్ కొనుగోలు వరకు అన్నింటిపైనా అబద్దాలనే చెప్పారు. ఇష్టానుసారంగా అప్పులు చేసి స్కీమ్ ల పేరుతో స్కామ్ లు చేసిన చరిత్ర జగన్ రెడ్డిదిఅప్పు తెచ్చిన ప్రతి రూపాయిని సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నది చంద్రబాబు ప్రభుత్వం యాక్సిస్ ఎనర్జీతో యూనిట్ కు రూ. 5.12 చొప్పున ఒప్పందం చేసుకున్న జగన్ రెడ్డి రూ.2.10 కే ఒప్పందం చేసుకున్నట్లు నంగనాచిలా అబద్దాలు చెబుతున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పోలిస్తే చంద్రబాబు ప్రభుత్వంలో రెవెన్యూ రాబడి 4.74 శాతం అధికం. కానీ జగన్ రెడ్డి మాత్రం అంకెల గారెడీ చేస్తున్నారు. అమరావతి రాజధానిపై ఇచ్చిన మాట తప్పి ప్రజలతో ఛీ కొట్టించుకున్నా బుద్ధిరాని జగన్ రెడ్డి ఇంకా విష ప్రచారం చేస్తున్నారు. జగన్ ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్మరన్నారు.సీఎం చంద్రబాబు ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించిన తరువాత కార్యచరణ చేపడుతున్నారన్నారు. సీఎం ఏ పనిచేసినా అందులో పారదర్శకత ఉంటుందన్నారు.

# క్రీడాకారిణి మౌనికకు మంత్రి ఆర్థికసాయం


మోనికకు క్రీడా మంత్రి రాంప్రసాద్ ఇచ్చిన రూ.50వేల ఆర్థిక చేయూతను అందిస్తున్న మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ ,అధికారులు

**విజయవాడ, మే 22,ప్రభాతవార్తప్రతినిధి:** వీరమాచినేని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ (వీపీఎస్), విజయవాడలో చదువుతున్న నాలుగో తరగతి విద్యార్థిని వి.మోనిక 2025 మే 29 నుండి జూన్ 1 వరకు దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న 3వ ఆసియన్ ఏరోబిక్స్ హిప్‌హాప్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరఫున పాల్గొనబోతున్నది. ఆమెకు అంతర్జాతీయ క్రీడాపోటీ కోసం అవసరమైన వ్యయాన్ని తల్లిదండ్రులు భరించలేని పరిస్థితిని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూఖ్ షిబ్లీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. తన సొంత నిధుల నుండి రూ.50,000/ను మోనికకు సచివాలయంలోని మంత్రి చాంబర్లో ఓఎస్డీలు కె విశ్వనాథం, ఏ.కోటేశ్వరరావు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా ఆర్థిక సహాయంగా అందజేశారు.మంత్రి చేసిన ఈ సహాయం పట్ల మోనిక తల్లిదండ్రులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "దుబాయ్‌లో జరిగే ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి భారతదేశానికి గర్వకారణంగా నిలవాలనే సంకల్పంతో ఉన్నానని మోనిక తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసి, సియం చంద్రబాబు నాయుడు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, షిబ్లీకి ధన్యవాదాలు తెలిపారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు సిటీ సైడ్ డెవలప్‌మెంట్‌కు 500 ఎకరాలు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏవియేషన్ హబ్ నిర్మాణంలో భాగంగా సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవీఐఎఎల్ సంస్థకు 500 ఎకరాల భూ కేటాయింపునకు రాష్ట్ర కేబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ భూ కేటాయింపునకు ఆమోదం తెలిపింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం విమానాశ్రయ అభివృద్ధి కోసం 1,733 ఎకరాలు, జాతీయ రహదారి నుంచి విమానాశ్రయ అనుసంధానం కోసం 92 ఎకరాల మేర ప్రతిపాదన చేశారు. విమానాశ్రయంలో కార్గో ఏరియా కోసం 83.5 ఎకరాలు, నార్త్ టెర్మినల్ భవనం కోసం 98 ఎకరాలు, ఎయిర్ పోర్టు బౌండరీ కోసం 494 ఎకరాలు మేర ప్రతిపాదన చేశారు. నివాస ప్రాంతం, ఇతర అవసరాల కోసం 201 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏటా 36 మిలియన్ల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలుగా మూడు దశల్లో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం 2,703 ఎకరాల్ని కేటాయించాల్సి ఉన్నా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2,203 ఎకరాలను మాత్రమే విమానాశ్రయానికి కేటాయించింది. ప్రస్తుతం ప్రాజెక్టు వయబిలిటీతోపాటు భవిష్యత్ అవసరాలు, సిటీ సైడ్ డెవలప్‌మెంట్ కోసం 500 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ వెంకన్న ఆలయంలో జూన్ 2నుండి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 20వ వార్షికోత్సవాలు జూన్ 2నుండి 7వరకు జరగనున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ ఎఇఒ యు.రమేశ్‌తో కలసి ఆవిష్కరించారు. హిమాయత్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జూన్ 2వతేదీ సాయంత్రం అంకురార్పణ, 3వతేదీ నుండి 7వరకు వాహనసేవలు జరుగుతాయి. వేసవినేపధ్యంలో ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చలువపందిళ్ళు, తాగునీరు. ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు తదితర ఏర్పాట్లను అధికారులు సమిష్టిగా సమన్వయంతో చేపట్టాలని ఛైర్మన్ సూచించారు. జూన్ 3వతేదీ ఉదయం 6.30గంటల నుండి 8.45గంటల వరకు మిధునలగ్నంలో ధ్వజారోహణం, 3వతేదీ ఉదయం 10నుండి 11గంటలవరకు శేషవాహనం, రాత్రి 8గంటలకు హనుమంతవాహనం, 4న ఉదయం 8.30గంటలకు సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 5వతేదీ ఉదయం 8.30గంటలకు గజవాహనం, ఉదయం 10.30 గంటలకు శ్రీవారిశాంతి కల్యాణం, రాత్రి 8గంటలకు గరుడవాహనం, 6న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 7న ఉదయం 11.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6గంటలకు పుష్పయాగం, రాత్రి 9గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్ర సాద వితరణ జరుగుతుంది.

# పోలీసు కానిస్టేబుల్ నియామకానికి నోటిఫికేషన్

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) (పురుషులు, మహిళలు), పోలీస్ కానిస్టేబుల్ (పురుషులు) పోస్టుల భర్తీకి సంబంధించి పోలీస్ విభాగంలో నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ ప్రకారం విడుదల చేసారు.

ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్ట్,ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ డిసెంబరు 2024 నుండి ఫిబ్రవరి వరకు 13 జిల్లా ప్రధాన కార్యాలయాలలో నిర్వహించారు.


పై పోస్టులకు తుది లిఖిత పరీక్ష జూన్1 న నిర్వహించబడుతుంది. ఈ పరీక్ష ఒకే పేపర్ (ఆబ్జెక్టివ్ రకం) రూపంలో ఉంటుంది. అభ్యర్థులు అందరూ ఈ తుది పరీక్ష విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు మరియు తిరుపతి కేంద్రాలలో నిర్వహించబడుతుంది. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు 23-05-2025 సాయంత్రం గంటల నుండి 31 వరకు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేయడంలో ఏవైనా సమస్యలు వస్తే, అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్లు 9441450639/9100203323ను సంప్రదించవచ్చు, కార్యాలయ వేళల్లో ఇమెయిల్ పంపవచ్చు.

# ఆయాశాఖల పనితీరుపై పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై తీసుకున్న చర్యలపై గురువారం రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ప్రెసిడెంట్ పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఆడిట్ పేరాలు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులపై ఆయా శాఖలు తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్టులు(ఎటిఆర్)పై కమిటీ సమీక్షించింది.ఈసందర్భంగా పిఏసి కమిటీ ఛైర్మన్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లోని పెండింగ్ ఆడిట్ పేరాలపై సకాలంలో చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అంతేగాక పిఏసి కమిటీ సిపార్సులపై తీసుకున్న చర్యల నివేదికను కూడా సకాలంలో సమర్పించాలని సూచించారు. ఇంకా ఈసమావేశంలో వివిధ శాఖల వారీ పెండింగ్ ఆడిట్ పేరాలు, ఎటిఆర్‌లపై కమిటీ అధికారులతో సమీక్షించింది. ఈసమావేశంలో కమిటీ సభ్యులైన ఎంఎల్ఏలు, ఎమ్మెల్సీలు విష్ణుకుమార్ రాజు, ఆరిమిల్లి రాధాకృష్ణ, నక్కా ఆనంద బాబు, అశోక్ రెడ్డి, కోళ్ళ లలిత కుమారి,ఆర్ శ్రీరామ్,అరుణ కుమార్ మొండితోక పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శరత్ చతుర్వేది, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సుష్మ రవిరాజ్,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, అసెంబ్లీ ఉప కార్యదర్శి వణితా రాణి,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# 20సూత్రాల అమల్లో నిర్మాణాత్మక మార్పులు: చైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,మే 22,ప్రభాతవార్త :** లక్ష్యాలకు అనుగుణంగా 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ కేంద్రానికి తాను రాసిన లేఖకు ప్రధానమంత్రి కార్యాలయం సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యుత్తరం పంపడం జరిగిందన్నారు.గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ 20సూత్రాల కార్యక్రమం అమల్లో నిర్మాణాత్మక మార్పులు చేర్పులు చేయాలి్సన అవశ్యకతను ఆయన వివరించారు. 20సూత్రాల కార్యక్రమాల అమల్లో 2006లో నాటి అవసరాలకు తగినవిధంగా మార్పులు చేర్పులు చేయడం జరిగిందని,అప్పటినుండి ఇప్పటి వరకూ అంటే గత 19సంవత్సరాల నుంచి 2006 నాటి విధానంలోనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి మాస,త్రైమాసిక,అర్ధ సంవత్సర,సంవత్సర నివేదికలు పంపడం జరుగుతుందన్నారు.అయితే 2047 నాటికి అభివృద్ధి చెందిన దిశగా భారతదేశాన్ని తీర్చిదిద్దే సంకల్పంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని దేశప్రధాని నరేంద్రమోడీ అమలు చేయడం జరుగుతుంటే,2047నాటి 15శాత వృద్ధి రేటుతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. 20సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్‌గా ఇప్పటివరకు 24జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథాకలు మరియు ప్రాజెక్టుల అమలు తీరుపై సమీక్ష చేయడం జరిగిందని,మిగిలిన రెండు జిల్లాల్లో కూడా ఈ నెలాఖరులోపు సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# తిరుమల సమాచారం

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు తిరుమలలో 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం రేపు (శనివారం) జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శనివారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్ చేసి నేరుగా టిటిడి ఇఒ శ్యామలరావుతో మాట్లాడే అవకాశం కలుగుతుంది. పరిపాలనపరమైన కారణాలతో గత కొంతకాలంగా ఈ కార్యక్రమం రద్దు చేసిన విషయం తెలిసిందే.



## 'జైశ్రీరామ్,శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తిన తిరుమల

### హనుమజ్జయంతిన వేడుకగా అభిషేకాలు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** గురువారం దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నేత్రదర్శనం అద్భుతంగా కాంక్షించేరోజు ఏడుకొండలు 'జై శ్రీరామ్..శ్రీ ఆంజనేయం' నామంతో హోరెత్తింది. హనుమజ్జయంతి పర్వ దినాన ఆలయం పరిసరాలు గురువారం ఉదయం నుండి రాత్రివరకు "జైశ్రీరామ్"నినాదాలు ప్రతిధ్వనించాయి. ఉదయం తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రిలోని "బాలాం జనేయ స్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజ నాదేవికి అర్చకులు విశేషఅభిషేకాలు నిర్వహిం చారు. బాలాంజనే యస్వామికి ఉపచారాలు, పంచామృత్నపన తిరుమంజనం నిర్వహించారు. భక్తులు బాలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సింధూరం ధరించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు, కీర్తి గడిస్తారని తెలిపారు.

**జపాలి హనుమాన్‌కు పట్టువస్త్రాలు :** తిరుమలలో పాపవినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిటిడి అదనపు ఇఒ చిరుమామాళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ సురేంద్రతో కలసి టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ మహంతు సింధూర వస్త్రంతో ఛైర్మన్ నాయుడుని సత్కరించారు. జపాలి మహర్షి త్రేతాయుగంలో ఆకాశగంగలో స్నానం చేయడంతో హనుమంతుడు ప్రత్యక్షమై వరాలిచ్చారని,అనంతరం ఇక్కడ జాపాలి తీర్థంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రతిష్టిం చారని తెలిపారు. ఇక్కడి స్వామివారిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి ఆలయానికి ఎదురుగాఉన్న బేడి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి వేదమంత్రోచ్చ రణలతో ప్రత్యేక అభిషేకాలుచేశారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఇఒ సతీమణి పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



## భజన సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా కార్యక్రమాలు: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,మే 22 ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మమూలాలను పిల్లలకు తెలిపేలా, భజన సంప్రదాయాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఎస్వీబిసి కార్యక్రమాలు తెలుగు, తమిళం, కన్నడం, హిందీ నాలుగు భాషల్లో వినూత్నంగా, సృజనాత్మక కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేసేలా కార్యాచరణ సిద్ధంచేయాలన్నారు.టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్వీబిసి ఒఎస్‌డి కె.పద్మావతి, వివిధ విభాగాల అధికారులతో యువతను భక్తిమార్గం వైపు నడిపించేలా,సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం కల్పించేలా ఎస్వీబిసిలో కార్యక్రమాలు రూపొందించాలన్నారు. తిరుమల ప్రాముఖ్యత, వైష్ణవ సాంప్రదాయాలు, పచ్చ దనం, దాససాహిత్యం,టిటిడి భక్తులకు అంది స్తున్న సేవలు, సనాతన హిందూ ధర్మమూ లాలను పిల్లలకు తెలిసేలా చూడాలని ఇఒ ఆదేశించారు. టిటిడి ప్రచురించిన ప్రముఖ పుస్తకాల సారాంశాన్ని, స్ఫూర్తిదాయక కథలను నవతరానికి తెలియజేసేలా చూడాలన్నారు. యువతను, మధ్యవయస్కుల వారిని, వృద్ధులను ఆకట్టుకునేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందించాలన్నారు. కార్యక్రమాల కల్పనలో నిపుణుల సలహాలను తీసుకోవాలని ఇఒ శ్యామలరావు సూచించారు.



## జూన్ 12నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 12వతేదీ గురువారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవ మూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు.ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవ మూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 14వతేదీ శనివారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## భక్తులందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలి

### టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికితిరుమలకు వస్తున్న భక్తులకు అందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలని, తిరుమల ఘాట్‌రోడ్డులో,నడకదారిలో స్వామివారి అభయంతోనే భక్తులు సురక్షితంగా ఉన్నారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌లోని 7వ మైలువద్ద ప్రసన్నాంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి ఆలయ అర్చకులతో కలసి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ప్రతి ఏటా హనుమజ్జయంతి వేడుకల్లో ప్రసన్నాంజనేయస్వామికి అభిషేకాలు సాంప్రదాయంగా జరిపించడం పరిపాటి. ఈ కార్యక్రమంలో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ వింగ్ ఎస్వీవిరామ్‌కుమార్,అర్చకులు పాల్గొన్నారు.


అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.

-ఎడ్వర్డ్స్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు, సన్నగిల్లి ఆందోళనబాటపడుతున్నారు. తమకు ఎలాంటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుల్లి కుల్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసినవారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించలేకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌన రోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసమో, లేక వివిధ కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు తమ ప్రాంతాలకు వస్తున్న నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం ఎప్పుడో ఒకప్పుడు అక్కడక్కడ కన్పించినా ఇటీవల కాలంలో పెరిగిపోయిందనే చెప్పొచ్చు. కొన్ని సందర్భాల్లో నాయకులను నిలదీస్తున్నారు కూడా. అష్టకష్టాలు పడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశవ్యాప్తంగా చూసినా అధిక శాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు కొందరు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. మొన్నటి రబీ సీజన్‌లో పండించిన ధాన్యం అమ్ముకోవడంలో అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. తడిసినధాన్యం సైతం కొనమని ఆదేశాలు ఇస్తున్నారు. ఎలాంటి జాప్యం చేయొద్దని, రైతులను ఇబ్బందిపాలు చేయొద్దని పాలకులు ఆదేశాలు ఇస్తున్నారు. అయినా అవి అమలు కావడం లేదు. ఒకటి, రెండు రోజులు కాదు. వారాల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈసారి ఖరీఫ్ సీజన్ ముందుగానే ఆరంభం కావొచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనాలు వేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఈ మూడవ వారం అంటే రోహిణి కార్తె కంటే ముందే తెలుగు రాష్ట్రాలకు తాకే అవకాశాలు న్నాయని వారు చెప్తున్నారు. ఇప్పటికే గత రెండు నెలలు గా అకాల వర్షాలతో తెలుగు రాష్ట్రాలు తడిసిపోతు న్నాయి. ఏదిఏమైనా ఖరీఫ్ సీజన్ మే చివరివారంలో ఆరంభమవుతుంది. అందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. ముందుగా వారికి కావల్సింది నాణ్యమైన విత్త నాలు. పంటలకు విత్తనాలు మూలం. ప్రతియేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు అమ్మేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఉక్కుపాదం మోపి జైళ్లకు పంపుతామని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా ఈ వ్యాపా రం యేడాదియేడాదికి పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. గతవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వ్యవ సాయశాఖ మంత్రితో కలిసి వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. వానాకాలం సాగుకు పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని, విత్తనాలు, ఎరువులు సరిపడా అందుబాటులో ఉంచాలని ప్రధానంగా నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల్లో టాస్క్‌ఫోర్స్ నిఘా ముమ్మరం చేయాలని, ఎవరి ఉపేక్షించకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలతో మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. విత్తనాలప్యాకెట్లు కొనేటప్పుడు బిల్లులు తీసుకొని పంటకాలం ముగిసేవరకు భద్రపర్చుకోవాలని సూచించారు. కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా వారిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇప్పుడే కాదు ప్రతియేటా ఈ కార్యక్రమం జరుగుతూనే ఉన్నది. హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. యేడాదియేడాదికి రెట్టింపుస్థాయిలో నకిలీ విత్తనాల వ్యాపారం జరుగుతున్నది. నకిలీ విత్తన వ్యాపారులు కొందరు పట్టుబడుతూనే ఉన్నారు. కేసులు పెడుతూనే ఉన్నారు. కొన్ని సందర్భాల్లో జైలుకు కూడా వెళ్తున్నారు. అయినా తిరిగి వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. రైతుల అవసరాలను డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని నకిలీ విత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పలేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయశాఖ అధికారులన్నా ఆ వ్యాపారంలో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దాని స్థానంలో పటిష్టమైన చట్టాన్ని తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లోనకిలీ, నాసిరకం విత్తనాలతో మోసంచేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగానే చైనా వంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. అందుకే పటిష్టమైన చట్టమే ఇందుకు పరిష్కారం.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## చదువు ఖరీదైన వస్తువు

అన్ని ప్రయివేటు విద్యా సంస్థలు కేజి నుండి పేజి వరకు సంవత్సరంఫీజులను ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తున్నారు. అంతలా వేతన జీవులకు, రైతులకు, ఇతర వృత్తులవారికి రాబడి లేదు. చదువులు రానురాను అధిక ఖరీదైన వస్తువుగా మారిపోతున్నది. ఇంజినీరింగ్ ఫీజు సాలీనా రెండునుంచి రెండున్నరలక్షల వరకూఉంది. మేనేజిమెంటు సీటుకు సబ్జెక్టును బట్టి కాలేజి స్టేటస్‌ను బట్టి నిర్ణయిస్తారు. అప్పోసొప్పో చేసి నాలుగేళ్లు చదివిస్తే తరువాత తగినఉద్యోగం వస్తుందా రాదాఅనే బెంగ మొదలవుతుంది. ఏటా లక్షల ఇంజినీర్లు కాలేజీల నుండి ఉత్పత్తి అవుతున్నారు. కానీ ఉద్యోగాల్లో అంత డిమాండు లేదు. లక్షల ఖర్చు, నిరుద్యోగం, నిరాశ నిస్పృహలతో ఏదో ఉద్యోగంలో చేరి వచ్చినదాంతో తృప్తిపడి జీవించడం నేర్చుకోవలసి వస్తోంది. ప్రభుత్వంఫీజులు తగ్గించదు. తగ్గిస్తే ఫ్రొఫెసర్లకు ఇతర స్టాఫ్‌కు జీతాలివ్వలేమని యాజమాన్యాల ఆవేదన.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## జీవవైవిధ్య పరిరక్షణ

మానవునికి ప్రకృతి, జీవవైవిధ్యం రెండు కళ్లు వంటివి. ఆధునిక మానవుని జీవనశైలి మార్పు వలన పర్యావరణ లేమితో పుడమి వేడెక్కిపోవటంతో పాటు జీవవైవిధ్యం దెబ్బతింటుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వన, జల, జీవరాశులున్న దేశాల్లోఇండియ స్థానం8వది. ఈ సంవత్సరం జీవవైవిధ్య దినోత్సవం నినాదంప్రకృతితో సామరస్యం, స్థిరమైనఅభివృద్ధి. భారత్‌లో ఉన్న 18 జీవావరణ ప్రదేశాల పరిరక్షణ కోరకు ప్రజల్లో జీవ, పర్యావరణంపై అవగావనను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలి. పర్యావరణంపై అవగాహన కల్పించాలి.

-షేక్ మీరా, రాజమండ్రి

## పెరుగుతున్న కరోనా కేసులు

ముంబయిలో ఇద్దరు వ్యక్తులు కరోనాతో మరణించడంతో మళ్లీ కరోనా భూతం మొదటికి వచ్చింది అప్పుడు అంత భయం లేకున్నా ఇప్పటికి స్వీయ రక్షణ చర్యలు అవసరంఅని ఈ ఉదంతంచాటుతోంది. అయితే దీనికి ప్రధాన కారణం ప్రజలలో కరోనా పట్ల పెరిగిన అవగాహన కూడా ఒక కారణం కావొచ్చు. ఏది ఏమైనా కరోనా పట్ల తగు జాగ్రత్త అవసరం అని చాటుతున్న సందర్భం ఇది

-భారత అవినాష్, జనగామ

## స్టేషన్ పాయింట్లలో గరిష్ట పరిమితిని తొలగించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం టీచర్ల బదిలీ ప్రక్రియ చేపడుతున్నది. ఇందులోభాగంగానే సర్వీస్‌పాయింట్లు, స్టేషన్ పాయింట్లు, స్పెషల్ పాయింట్లు ఇస్తున్నారు. వాటి ఆధారంగా ప్లేసులకు ఆప్షన్స్ ఇవ్వవలసి ఉంటుంది. అయితే ఉపాధ్యాయులు ఒకే పాఠశాలలో ఎనిమిది సంవత్సరాల మించి పనిచేసిన వారు ఉన్నారు. వారు తప్పనిసరిగా బదలీ కావాల్సి ఉంది. అయితే టీచర్లకు స్టేషన్ పాయింట్లు కేటాయించేటప్పుడు ఎనిమిది సంవత్సరాల గరిష్టసీలింగ్ పెట్టినందున వాళ్లకువస్తున్న స్టేషన్ పాయింట్లలో కోత విధించబడుతున్నది. అందువల్ల వారు బదిలీలలో నష్టపోతారు. కాబట్టి వాళ్లు పని చేసిన గరిష్ట కాలానికి మొత్తం స్టేషన్ పాయింట్లు ఎటువంటి సీలింగ్ లేకుండా కేటాయించవలసిందిగా ఉపాధ్యాయులుకోరుతున్నారు. కావున టీచర్ల బదలీల్లో స్టేషన్ పాయింట్లు కేటాయించేటప్పుడు గరిష్టంగా ఎనిమిది సంవత్సరాల పరిమితి తొలగించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహార పదార్థాలు కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది. ముఖ్యంగాహోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్ల్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తువున్నారు. ఆహార పదార్థాలల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవితిన్నవారికి జీర్ణావస్థలో మార్పులువచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, ఆల్సర్ల్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ వున్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తు వున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

## ప్రభుత్వానికి లొంగిపోవాలి

మావోయిస్టులలో చాల మంది బాగా చదువుకున్నవారు కూడా ఉన్నారు. వీరినందరిని మార్చి 26 కల్లా రూపుమాపుతామని, ఒక్కరిని కూడా విడచి పెట్టేది లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. పహల్గామ్ దాడులలో చనిపోయిన వారి మీద అత్యంత సానుభూతి ఏర్పడింది. అలామావోయిస్టుల మరణాల మీద సమాజానికి సానుభూతి కలుగుతుందా?

-ఎన్. రామ్మలక్ష్మి, సికింద్రాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రోడ్డు ప్రమాదాలను ఆపేదెలా?

**నిలబడిన వాహనాలను ఢీకొడుతున్న వారు మద్యం మత్తులో గాని, నిద్ర మత్తులోగాని వాహనాలను నడుపుతుండవచ్చుననే నిపుణుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఈ నేపథ్యంలో నేషనల్ పర్మిట్ కలిగిన భారీ వాహనాలను, ట్రక్కులనూ, కంటైనర్లను నడిపే వాహనాల డ్రైవర్లకు ఒత్తిళ్లు లేని విధంగా పని గంటలను కేటాయించడంతో పాటువారు మానసిక, శారీరక అలసట నుండిసేద దీరడానికి అవసరమైన సెలవులను ఇచ్చేలా మార్గదర్శకాలను రూపొందించి వాటిని త్రికరణ శుద్ధిగా అమలు పరిచేలా యజమానులపై సంబంధిత ప్రభుత్వశాఖలు తగు చర్యలను తీసుకోవాలి. అదే క్రమంలో హెవీ మోటర్ డ్రైవర్లు సైతం ఒ వైపు రోడ్ల నిర్మాణంలో, మరో వైపు వాహనాల ఫీచర్ల లో వస్తున్న మార్పుల కనుగుణంగా ఎప్పటికప్పుడు తమ డ్రైవింగ్ నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సి ఉంది.**



డాక్టర్ నీలం సంపత్

గతేడాది డిసెంబర్ ముప్పైఒకటి నాటికి 66,17,100 కిలోమీటర్ల రోడ్ల విస్తీర్ణతతో ప్రపంచంలోనే అధిక విస్తీర్ణం కలిగిన రోడ్లతోఅలరారుతున్న మన దేశంలో ఎక్స్‌ప్రెస్ వేలు, నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, డిస్ట్రిక్ట్ రోడ్లు, పట్టణ రోడ్లు, గ్రామీణ రోడ్లు, ప్రాజెక్ట్ రోడ్లు కలగలిసి దేశ ప్రజల గరిష్ట రవాణా అవసరాలను తీరుస్తున్న వైనం బహిరంగ రహస్యమే. దేశంలో మొత్తం సరుకుల రవాణా 71శాతం రోడ్డు రవాణా పై ఆధార పడుతుంటే ప్యాసింజర్ల రవాణా 85శాతం రోడ్డు మార్గం ద్వారానే జరుగుతున్న వైనం గమనార్హం. దేశంలోని మొత్తం రోడ్‌నెట్ వర్క్‌లో ఎక్స్‌ప్రెస్ వేలు, నేషనల్ హైవేలు, స్టేట్ హైవేల వాటా ఐదు శాతానికి మించిలేదు. ఐతే దేశంలో జరుగుతున్నరోడ్డు ప్రమాదాలలో సదరు హైవేల వాటా మాత్రం అరవై శాతానికి మించి వుంటుండడం ఒకింత ఆందోళన కలిగిస్తోంది. హైవేల పై జరుగుతున్న ఘోర రోడ్డుప్రమాదాలలో25శాతం ప్రమాదాలు రోడ్లపై అత్యవసర స్థితిలో ఆగిన వాహనాలతోనే జరుగుతున్నాయని మోర్త్ లెక్కలే తేల్చి చెప్తున్నాయి. అందులో మితిమీరిన వేగంతో, అలసటతో, నిద్ర మత్తులో, మద్యం మత్తులో వాహనాలను నడపడంతో పాటు రోడ్ల నిర్మాణంలో లోపాలు, వాహనాల ఫిట్‌నెస్ లేకపోవడం లాంటి కారణాలకు తోడుగా జాతీయ రహదారుల పై పార్కింగ్ పూర్తిగా నిషేధించబడిన ఏరియాల్లో భారీ వాహనాలను, ట్రక్కులను పార్క్ చేస్తుండడం మూలాన వంద, వంద ఇరవై కిలోమీటర్ల వేగంతో వాహనాలను నడిపే వెసులుబాటు వున్న సదరు రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా నిలిపివేస్తున్న వాహనాల ఉనికిని కలలో కూడా ఊహించని వాహన చోదకులు వాటిని ఢీకొట్టి ఘోర రోడ్డు ప్రమాదాలకు తెరదీస్తుండడం మన దేశ రహదారులపై భద్రతతో కూడిన ప్రయాణాల పట్ల శరాఘాతంగా మారుతుందని భావించక తప్పదు. నేషనల్ పర్మిట్‌తో వేల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తున్న భారీ ట్రక్కులు, కంటైనర్లు, లారీలు, వ్యాన్‌ల డ్రైవర్లే తమ అత్యవసర అవసరాలను తీర్చుకోవడానికో లేదా అలసట నుండి కాసింత సేద దీరడానికో లేదా తమ వాహనాలకు ఏర్పడిన రిపేర్లకోసమో గాని హైవేలపై నిబంధనలకు వ్యతిరేకంగా జాతీయ రహదారులపై వాహనాలను నిలిపివేస్తున్న మూలాన మొన్నటికి మొన్న లక్నోలోని ప్రయాగ్‌రాజ్‌లో, కటక్ భువనేశ్వర్ హైవే పైన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై కోదాడ ,సూర్యాపేట దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదాలతో పాటు పంజాబ్, హర్యానా, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడులలోనూ నిరంతరంగా జరుగుతుండడం బహిరంగ రహస్యమే. వాటికి కొనసాగింపుగా నిన్నటికి నిన్న తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా పరిగి మండలం రత్నాపూర్ గ్రామ సమీపంలో బీజాపూర్‌హైదరాబాద్ 163వ జాతీయ రహదారిపై ఆగివున్న లారీని పెళ్లి బస్సు వెనుక నుండి ఢీ కొట్టిన ఘోర ప్రమాద దుర్ఘటనలో నలుగురు స్పాట్‌లో మరణించగా, ఆరుగురి పరిస్థితి విషమంగా వుంది. మరో ఇరవై మంది క్రిటికల్ కేర్ హాస్పిటల్లలో చావు బతుకులతో పోరాడుతున్నారు. రహదారులపై ఆగివున్న వాహనాలతో జరుగుతున్న ఈ మారణకాండ ప్రతి రోజూ దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక రహదారిపై అవిశ్రాంతంగా కొనసాగుతున్న వైనంతో సురక్షిత ప్రయాణానికి నెలవుగా కొనసాగాల్సిన అన్ని రహదారులు నరకానికి రాదారులుగా మారుతుండడం దురదృష్టకరమే. ఎక్స్‌ప్రెస్ వేలు, జాతీయ, రాష్ట్ర రహదారులన్నింటిపై ప్రతి ఏభై కిలోమీటర్లకు ఒకటి చొప్పున డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైనరెస్ట్ రూములను అన్ని వసతులతో నిర్మించాలి. సదరు విశ్రాంతి



గదులలో డ్రైవర్ల వస్తువులతో పాటు వారి వాహనాలకు పూర్తి భద్రతను కల్పించాలి. అదే విధంగా ఏవైనా వాహనాలు ఫిట్‌నెస్ లోపించి రహదారులపై బ్రేక్ డౌన్ అయి నడిరోడ్డు పై మొరాయించినప్పుడు సదరు వాహనం ఉనికిని తెలియ జేస్తూ అవసరమైన మలుపు కోసంఇండికేటర్లూ, రేడియం స్టిక్కర్లు, తాత్కాలిక బ్యారికేడ్లతో ఆ రోడ్డు పై నడిచే ఇతర వాహనాలకు దారి మళ్లిస్తూ హెచ్చరికలను జారీచేయాలి. ప్రమాద దుర్ఘటనలో గాయపడిన వారికి అవసరమైన తక్షణ వైద్య సహాయాన్ని అందించడానికి సకల వసతులతో కూడిన అంబులెన్స్ సదుపాయంతో పాటు గోల్డెన్ అవర్‌లో ప్రమాదాల్లో గాయపడిన వారిని చేర్చడానికి అవసరమైన క్రిటికల్ కేర్ హాస్పిటల్స్‌ని స్థాపించాల్సి ఉంది. నేషనల్ హైవే అథారిటీ నిబంధనల ప్రకారం హైవే నుండి 250 మీటర్లలోపు ఎలాంటి దాబాలు, హోటల్‌లూ, మద్యం షాప్‌లతో పాటు మరే ఇతర కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లను నెలకొల్పరాదు. నిజానికి ఈ దేశ ప్రజలకు పూర్తి భద్రతతో కూడిన రహదారి ప్రయాణం కలగా కాకుండా నిజంగా మారాలంటే మోర్తే గుర్తించబడిన రోడ్ సేఫ్టీ స్టేక్ హోల్డర్లయిన రవాణాశాఖ, రోడ్లు భవనాల శాఖ, వైద్యశాఖ, పోలీసుశాఖలు పరిపూర్ణ సమన్వయంతో తమ విధులను నెరవేర్చాల్సి ఉంది. నేషనల్ రోడ్ సేఫ్టీ అథారిటీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ జాతీయ రహదారులను ఆనుకొని ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాల దగ్గర, నీటి సదుపాయాలు గలిగిన చోట జాతీయ రహదారులపై వాహనాలను నిలిపివేస్తూ ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణాలుగా మారుతున్న డ్రైవర్లను ట్రాఫిక్ నియమాల ననుసరించి కఠినంగా శిక్షించాల్సి ఉంది. అదే విధంగా నిర్మాణ లోపాల తో రోడ్లపై బ్లాక్ స్పాట్లుగా మారిన ప్రదేశాలను గుర్తిస్తూ వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలి. లేదా హెచ్చరిక బోర్డులను ఏర్పరచాలి. జాతీయ రహదారులపై విద్యుచ్ఛక్తి సదుపాయం అందుబాటులో లేని చోట సోలార్ సహాయంతో ఎల్.ఇ.డి లైట్లను అమర్చాలి. కృత్రిమ మేధస్సును గరిష్ఠ స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ సి.సి కెమెరాలుఇతర సాంకేతిక వ్యవస్థల తోడ్పాటుతో హైవేల పై వాహనాల కదలికలను వాటి వేగాన్ని ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత నియంత్రణ శాఖలకు తెలియ జేసే ఓ శాశ్వత నిరంతర నిఘావ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జాతీయ రహదారులపై బస్ బేలు, ఇతర అనుమతించబడిన ప్రదేశాలలో తప్ప రోడ్లపై, రోడ్డు క్రాసింగ్‌లూ, మూల మలుపులూ, ఎత్తైన ప్రదేశాల్లో , వంతెనల లాంటి ప్రదేశాల్లో రోడ్లపై వాహనాలను నిలిపివేసినా విధించబోయే శిక్షలూ, జరిమానాల పట్ల వాహన చోదకులను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అదే విధంగా జాతీయ రహదారుల పై ప్రయాణించే వాహనాల ఫిట్‌నెస్‌ని సైతం రవాణాశాఖ ఆకస్మికంగా తనిఖీ చేయాల్సి ఉంది. వివిధ సందర్భాలలో ట్రాన్స్‌పోర్ట్ యజమానులు వివిధ ఉత్పత్తి సంస్థలు, డిస్ట్రిబ్యూటర్లతో చేసుకున్న ఒప్పందాల మేరకు కన్ సైన్‌మెంట్‌ను నిర్ణీత సమయం లోపు గమ్యస్థానాలకు చేర్చాల్సిన షరతులను తృప్తిపరిచే క్రమంలో డ్రైవర్లను వేగంగా వెళ్లమని ఒత్తిళ్లకు గురిచేయడం పరిపాటిగా మారుతోంది. ఈ నేపథ్యంలో డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులౌతున్నారు. ఓ వైపు విరామం లేకుండా వాహనాలను నడపాల్సి రావడం మూలాన తమ వాహనాలకు ఏర్పడిన ఏదో రిపేర్ కారణంగా అక్కడనుండి కదల లేక అనుమతి లేని ప్రదేశాల్లో వాహనాలను నిలిపేవారు. మరో వైపు నిర్దిష్ట కాలపరిమితి లోపు సరుకులను గమ్యానికి చేర్చాలనే తొందరలో అతివేగంతో వాహనాల ను నడిపేవారు. ఇద్దరూ కలిసి జాతీయ రహదారుల పై ఘోర రోడ్డు ప్రమాదాలను సృష్టిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. నిలబడిన వాహనాలను ఢీకొడుతున్న వారు మద్యం మత్తులో గాని, నిద్ర మత్తులోగాని వాహనాలను నడుపుతుండవచ్చుననే నిపుణుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఈ నేపథ్యంలో నేషనల్ పర్మిట్ కలిగిన భారీవాహనాలను, ట్రక్కులనూ, కంటైనర్లను నడిపే వాహనాల డ్రైవర్లకు ఒత్తిళ్లు లేని విధంగా పని గంటలను కేటాయించడంతో పాటువారు మానసిక, శారీరక అలసట నుండిసేద దీరడానికి అవసరమైన సెలవులను ఇచ్చేలా మార్గదర్శకాలను రూపొందించి వాటిని త్రికరణ శుద్ధిగా అమలు పరిచేలా యజమానులపై సంబంధిత ప్రభుత్వశాఖలు తగు చర్యలను తీసుకోవాలి. అదే క్రమం లో హెవీ మోటర్ డ్రైవర్లు సైతం ఓ వైపు రోడ్ల నిర్మాణం లో, మరో వైపు వాహనాల ఫీచర్ల లో వస్తున్న మార్పుల కనుగుణం గా ఎప్పటికప్పుడు తమ డ్రైవింగ్ నైపుణ్యాల ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సి ఉంది. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న యువత

తంగళ్ళ పల్లి కుమార స్వామి

నేడు యువత సామాజిక మాధ్యమాల బారినపడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ వున్నారు. కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపీఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూ వున్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేలనగదు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ వున్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగ్‌లు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగావాడతారు. తల్లిదండ్రులు కొని ఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ప్లాట్‌ఫాం, యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడం, నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పే పాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువతఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్ షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండటంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అక్రమ రవాణాచేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అలవాటు పడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటి చూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తుపదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడంచాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపీఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలో యువత భారీ ఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణఇప్పిస్తే రాణిస్తారు. యోగ, ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలా వుండాలి. విద్యార్థులు, యువత బలహీనతలను ఆసరాగా తీసుకొని బెట్టింగ్ తరహా వ్యాపారాలు కొంతమంది చేస్తున్నారని సామాజికవేత్తలు అభిప్రాయం వెలిబుచ్చుతూ వున్నారు. తొమ్మిది గంటల కల్లా పిల్లలని నిద్రపుచ్చి తెల్లవారుజామున ఐదు గంటలకే నిద్ర లేపి ధ్యానం, యోగా సాధన చేయించాలి. ●

# సాయుధ సంపదలో భారత్ ముందంజ

బి.మధుపాళి

అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన పదునైన ఆయుధాలు, మన త్రివిధ దళాల అత్యాధునిక శిక్షణ/అంకితభావం అన్నీ కలిసి నేడు భరతమాతను నాలుగవ అత్యంత శక్తివంతమైన దేశంగా మనల్ని సగర్వంగా నిలిపాయి. భూతలం, సముద్ర ఉపరితలం, గాలిలోనూ అత్యంత శక్తివంతమైన త్రివిధ సాయుధాల దళాలు మనసొంతం. భారత మిలటరీలో 1.45 మిలియన్ల ఆక్టివ్ సైనికులు, 1.15మిలియన్ల రిజర్వ్ రక్షణ బలగాలు, 2,229 ఏయిర్‌క్రాఫ్టులు, 4,201 యుద్ధ ట్యాంకులు, స్వదేశీ తేజాస్/అర్జున్ లాంటి 'మేక్ ఇన్ ఇండియా' ట్యాంకులతో కూడిన ఆయుధ సంపత్తి, నిరంతరం దేశ రక్షణలో సిద్ధంగా ఉన్నాయి. భారతాన్ని అభేద్యమైన దేశంగా నిలుపుతున్నాయి. గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ 2025" ప్రకారం, 145 దేశాల మిలటరీ పవర్ ఆధార జాబితాలో భారత్‌ది 4వ స్థానంగా నిర్ణయించబడింది. రక్షణశాఖలో సుశిక్షితులైన త్రివిధ బలగాల సంఖ్య, అణ్వాయుధ సామర్థ్యం, స్వదేశీ ఆయుధ పరిజ్ఞానం, అత్యంత ఆధునిక ఆయుధ సంపత్తి, దేశ ఆర్థిక పరిస్థితి, సహజ భౌగోళిక స్థానం, రక్షణశాఖ బడ్జెట్, లాజిస్టిక్స్ అండ్ ఇండస్ట్రియల్ సామర్థ్యం, అందుబాటులో ఉన్న విలువైన సహజ వనరులు లాంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ 2025ను రూపొందించారు. నేడు అమెరికా, రష్యా, చైనా తర్వాత తనదైన 4వ అత్యంత బలమైన శక్తిగల భద్రతావ్యవస్థ మన భారత్ నిలువగా ఇతర స్థానాల్లో సౌత్ కొరియా, యూకె, ఫ్రాన్స్, జపాన్, టర్కీ, ఇటలీ దేశాలు తొలి 10 స్థానాలను ఆక్రమించాయి. మన రక్షణ శాఖలో ఆధునిక టెక్నలాజికల్ ఇన్నొవేషన్లు, సైబర్ వార్‌ఫేర్ సామర్థ్యం, గ్లోబల్ అలియాన్స్, ఆర్థిక ప్రతిష్టత లాంటివని నేడు ఆయాదేశాల రక్షణదళాల బలానికి కారణమవుతున్నాయి. అతి తక్కువ మిలటరీ సగటు వయస్సు కలిగిన దేశంగా భారత్ ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. అత్యంత బలమైన ఆర్మీ, దేశ అధిక జనాభా, సాయుధ వాహనాలు, రహదారులు, బొగ్గు ఉత్పత్తి, లేబర్ ఫోర్స్ లాంటివనరులు అత్యధికంగా కలిగిన 2వ దేశంగా భారత్



నిలబడింది. అత్యంత శక్తివంతమైన రక్షణ వ్యవస్థ కలిగిన 4వ దేశంగా భారత్ ధైర్యంగా నిలబడింది. మొబైల్ ఆర్టిలరీ ఫీల్డ్ గన్స్, నావల్ ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్స్ ఫ్లీట్ బలం, పర్చేజ్ పవర్ పారిటీల్లో 3వ స్థానంలో భారత్‌నిలుస్తున్నది. మొత్తం మిలటరీ ఏయిర్ క్రాఫ్టులు, ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, ట్రాన్స్‌పోర్ట్ ఏయిర్ క్రాఫ్టులు, హెలీకాప్టర్లు, నావల్ వార్‌షిప్ డిస్ట్రాయర్లు, టోటల్ రైల్వే కవరేజ్, డిఫెన్స్ బడ్జెట్ రంగాల్లో ప్రపంచ దేశాల్లో 4వ స్థానంలో ఉన్నది మన భారతం. భారత ఆర్మీలో 21 లక్షల సైనికులు/సిబ్బంది, ఏయిర్ ఫోర్స్‌లో 2 లక్షలు, నావికా దళంలో 1.42 లక్షల వీర సైనికులు ఉన్నారు. ఈ త్రివిధ దళాలకు తోడుగా బలమైన పారామిలటరీ బలగాలు కూడా ఎల్లవేళల సిద్ధంగా ఉన్నాయి. భారత అమ్ముల పొదలో 5000 కిమీ రేంజ్ కలిగిన ఇంటర్‌కాంటినెంటల్ బాలిస్టిక్ మెయిల్స్, సబ్ మెరైన్ బాలిస్టిక్ మెసైల్స్, ఏయిర్‌లాంచ్ క్రూజ్ మెసైల్స్, అత్యంత బలమైన అగ్ని5 మెసైల్స్ లాంటివి మన దేశ రక్షణ బలాన్ని ఇనుమడింప జేస్తున్నాయి. మన మెసైల్స్ వ్యవస్థలో బ్రహ్మోస్ సూపర్ సోనిక్ మెసైల్స్, 5వ తరం అస్త్రా ఏయిర్‌టుఏయిర్ మెసైల్స్, మీడియం రేంజ్ సర్ఫేస్ టుఏయిర్ ఆకాష్ మెయిల్స్ లాంటివి భారత రక్షణ శక్తిని మరింత పెంచుతున్నాయి. మన వైమానిక దళంలో ఏయిర్ టుఏయిర్/ఏయిర్‌టుసర్ఫేస్ సుఖోయ్ ఫైటర్ ఏయిర్ క్రాఫ్టులు, 300 కిమీ రేంజ్ కలిగిన రఫేల్ ఫైటర్ జెట్లు మన వైమానిక భద్రతకు రక్షణ కల్పిస్తున్నాయి. భారత నావికా దళంలో ఐఎన్ఎస్ విక్రమాదిత్య ఏయిర్ క్రాఫ్ట్ క్యారియర్, ఐఎన్ఎస్ కోల్‌కతా డిస్ట్రాయర్, అత్యాధునిక హెవీవెయిట్ వరుణాస్త్ర టార్పెడో లాంటివి సముద్రదళం చేతుల్లో ఉన్నాయి. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఏయిర్ ఫోర్స్, ఇండియన్ నావల్ సర్వీసులు అత్యంత శక్తివంతమైన ఆయుధాలను, డిఫెన్స్ వ్యవస్థలను కలిగి సైనిక సంఖ్యలో అత్యధిక శక్తివంతమైన దేశంగా నేడు భారత్ ప్రపంచ దేశాల ముందు సగర్వంగా, ఆయుధాలు చేతపట్టుకొని, తలెత్తుకొని, విజయ దరహాసంతో ధైర్యంగా నిలబడుతున్నది. నేడుకొనసాగుతున్న ఆపరేషన్ సింధూర్ 2.0 తర్వాత పూర్తి స్థాయి యుద్ధమే జరిగితే కొన్ని గంటలు లేదా ఒకటి రెండురోజుల్లో పాకిస్థాన్ నేలమట్టం కావడం, పిఒకెను తిరిగి మనంస్వాధీనం చేసుకోవడం ఖాయమని మన బలగాలు రుజువు చేస్తున్నాయి. ●

# ఇడి అన్ని హద్దులు దాటేసింది!

## టాస్‌మాక్‌పై దాడి కేసులో 'సుప్రీం' చీవాట్లు



**న్యూఢిల్లీ, మే 22:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటుతోందని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా తమిళ నాడు టాస్మాక్ లిక్కర్ కేసు దర్యాప్తునకు సంబంధించి మొత్తం దర్యాప్తుపై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చింది. చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్‌లోకూడిన బెంచ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థపై భారీ ఎత్తున దాడులకు దిగడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తంచేసింది.

తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్లపై ఇడికి సుప్రీం నోటీసులు జారీచేసింది. తమిళ నాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఇడి దాడులను సవాల్‌చేస్తూ పిటిషన్లు దాఖలు చేసింది. దీనితో సుప్రీం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేసవి సెలవుల అనంతరం ఈ పిటిషన్లు విచారిస్తామని, ఈలోపు ఇడి తన వివరణ ఇవ్వాలంటూ సీరియస్ అయింది.

లౌకిక నిర్మాణక్రమాన్ని ఇడి చర్యలు అధిగమించి ఉల్లంఘించాయని టాస్‌మాక్‌పై దర్యాప్తు ఇక్కడితో నిలిపివేయాలని ఆదేశించింది. మీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అన్ని హద్దులు దాటింది. ఒక కార్పొరేషన్‌పై ఈ దర్యాప్తు ఎలా చేస్తారు. దేశ లౌకిక క్రమాన్ని మీరు ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని బెంచ్‌పై న్యాయమూర్తులు అదనపు సొలిసిటర్‌జనరల్ ఎస్‌విరాజునుద్దేశించి వ్యాఖ్యలుచేసారు. ఎఎస్‌జి బెంచ్ ఆదేశాలను వ్యతిరేకించారు. సుమారు 1000 కోట్లరూపాయలమేర అవినీతి జరిగిందని, ఇడి తన హద్దులను ఎక్కడా అతిక్రమించలేదని, ఈకేసులో కూడా అతిక్రమించలేదన్నారు. సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబాల్, అమిత్ ఆనంద్ తివారిల వాదనలను కూడా బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. ఇడి సుమారు 40ఎఫ్ఐఆర్‌లు ఈకేసుల్లో దాఖలుచేసిందని, 2014నుంచి జారీ అయిన లిక్కర్‌షాప్ లైసెన్సులకు సంబంధించి ఇడి రంగప్రవేశంచేసిందన్నారు. టాస్‌మాక్ కేంద్ర కార్యాలయంపై దాడిచేయడం ఎండిని కస్టడీలోకి తీసుకోవడం వంటివి రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని సీనియర్ న్యాయవాదులు చెప్పారు. రాష్ట్ర అధీనంలోని టాస్‌మాక్‌పై మీరెలా దాడిచేస్తారని ప్రశ్నించారు.

మాజీ అటార్నిజనరల్ ముకుల్ రోహత్గి రాష్ట్రం తరపున వాదనలు వినిపించారు. టాస్‌మాక్ అధికారుల ఫోన్లకు సంబంధించి క్లోనింగ్‌చేసిన కాపీలను కూడా తీసుకున్నదని, వారి గోప్యతను ఉల్లంఘించి కోర్టు మార్గదర్శకాలు సైతం బేఖాతరుచేసిందని స్పష్టంచేసారు. అయితే మద్రాసు హైకోర్టు గత ఏప్రిల్‌నెలలో ఇచ్చిన ఉత్తర్వులప్రకారం ఇడి దాడులుచేసిందని వాదించారు.

హైకోర్టు బెంచ్ టాస్‌మాక్‌పై వచ్చిన ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ఈ కేసు దర్యాప్తు చేయాల్సి ఉందని వాదించారు. అంతకుముందు ఇడి భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, రూ.1000 కోట్లు అక్రమ లావాదేవీలు జరిగాయని, బ్రూవరీలు, బాట్లింగ్ యూనిట్లు సాయంతో లెక్కలు తేలని నగదును దారి మళ్లించారని, అలాగే కాంట్రాక్టులు దక్కించుకోడంకోసం కిక్‌బ్యాక్స్ పెద్దమొత్తంలో అందాయని టాస్‌మాక్‌నుంచి మరింతగా ఆర్డర్లు పొందేందుకు వీలుగా ముడుపులు ముట్టచెప్పారన్నారు.




## సల్మాన్‌నివాసంలోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరి అరెస్టు

**ముంబయి, మే 22:** బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌నివాసంలోప్రవేశించేందుకు ప్రయత్నించిన ఒకమహిళ మరో వ్యక్తిని ముంబయి పోలీసులు అరెస్టుచేసారు. బాంద్రా వెస్ట్‌లోని గెలాక్సీ అపార్టుమెంట్లలో ఉన్న సల్మాన్‌ఖాన్ నివాసంలోని వీరిద్దరు విడివిడిగా ప్రయత్నాలు చేసినట్లు తేలింది. నిందితులు 23 ఏళ్ల జితేంద్ర కుమార్, 32 ఏళ్ల ఇషాఛాబ్రాగా గుర్తించారు. సింగ్ ఛత్తీస్‌ఘర్‌కు చెందినవాడని ఖాన్ ఇంటిముందు ఉదయం 9.45 గంటలకు తచ్చాడుతూ కనిపించాడని పోలీసులు తెలిపారు. సల్మాన్ సెక్యూరిటీగా ఏర్పాటుచేసిన పోలీస్ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోవాలని హెచ్చరించాడు. అసహనంతో ఈ నిందితుడు తన మొబైల్‌ఫోన్‌ను నేలకేసి కొట్టినట్లు తెలుస్తోంది. తిరిగిసాయంత్రం గెలాక్సీ అపార్టుమెంట్‌లోకి అదే అపార్టుమెంట్‌లో నివసిస్తున్న ఒక వ్యక్తి కారులో వచ్చాడు. అయితే పోలీసులు మళ్లీ ఆతడిని నిలువరించారు. ఈసారి బాంద్రా పోలీసులకు ఆతడిని అప్పగించారు. ఇంటరాగేషన్‌లో సింగ్ తాను సల్మాన్‌ను కలవాలని భావించానని, పోలీసులు అడ్డుకున్నారని, ఎలాగైనా కలిసేనెపంతోనే తాను భవనంలోకి ప్రవేశించానని అన్నారు. ఆ తర్వాతరోజు ఇషా చాబ్రా అనే మహిళా ఇదేవిధంగా తెల్లవారుఝామున 3.30 గంటలకు ప్రయత్నించింది. అపార్టుమెంట్ లిఫ్ట్‌వరకూ రాగలిగిందని అక్కడ నిలిపివేసామన్నారు. అక్రమంగా ఇతరుల ఇళ్ల లోకి ప్రవేశించే ప్రయత్నం కింద వారిద్దరిని అరెస్టుచేసి కేసునమోదుచేసినట్లు తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 14వ తేదీనుంచి కూడాసల్మాన్ ఖాన్ హైసెక్యూరిటీలో కొనసాగుతున్నారు. బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు సల్మాన్‌ఖాన్ గెలాక్సీ అపార్టుమెంట్లవద్ద కాల్పులుజరపడంతో సెక్యూరిటీ పెంచారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారే ఈ పనిచేసారని అప్పట్లో పోలీసులు భావించారు. 2023లో ఎన్ఐఎ బిష్ణోయ్‌గ్యాంగ్ టార్గెట్‌చేసిన టాప్ పదిమందిలో

## కేరళలో విజృంభిస్తున్న కరోనా!

### ఒక్కనెలలోనే 182 కేసులునమోదు

**తిరువనంతపురం, మే 22:** కరోనా మళ్లీ విజృంభిస్తోంది. కరోనా మహమ్మారి కేరళకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. రోజురోజుకు కొవిడ్ కేసులు పెరుగుతుండడంతో ఆ రాష్ట్ర అధికార యంత్రాంగం ఆందోళనకు గురవుతుంది. ఒక్క మే నెలలోనే కేరళలో 182 కొవిడ్ కేసులు నమోదయ్యాయని ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. అత్యధికంగా కొట్టాయం జిల్లాలో 57 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు ఉన్నట్లు చెప్పారు. కేరళలో కొవిడ్ కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత లక్షణాలతో బాధపడేవారు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని వీణా జార్జ్ అన్నారు. మరోవైపు మహారాష్ట్రలో జనవరి నుంచి ఇప్పటివరకు నమోదైన కొవిడ్ కేసుల్లో ఇద్దరు మరణించినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. మరణించిన వారిలో ఒకరికి క్యాన్సర్ ఉన్నట్లు పేర్కొంది. జనవరి నుంచి మొత్తం 6,066 స్వాబ్ టెస్టులు చేయగా, 106 కేసులు పాజిటివ్ నిర్ధారణ అయ్యాయన్నారు.

వీరిలో 101 మంది ముంబయికి చెందిన వారు కాగా, మిగిలిన వారు పుణె, థానే, కొల్హాపూర్ చెందినవారుగా పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రంలో 52 కేసులు పాజిటివ్ కేసులు ఉన్నట్లు, వారిలో 16మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా ఆరోగ్యశాఖ చెప్పింది. మే 19నాటికి దేశ వ్యాప్తంగా 257 కొవిడ్ కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## జెవిష్ మ్యూజియంలో ఇద్దరు ఇజ్రాయెల్ ఎంబసీ సిబ్బందిపై కాల్పులు

**వాషింగ్టన్,మే 22:** వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయభార కార్యాలయంలో ఇద్దరు సిబ్బందిపై ఆగంతకులు కాల్పులు జరపడంతో వారు చనిపోయారు. జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్న సందర్భంగా ఈ కాల్పులు జరపడంతోపాటు ఆగంతకుడు పాలస్తీనాకు స్వేచ్ఛ నివ్వాలంటూ గట్టిగా అరిచినట్లు తేలింది. వెంటనే అప్రమత్తం అయిన సిబ్బంది ఆగంతకుడిని అరెస్టుచేసింది. ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి గిడియాన్ సార్ మృతులు యారోన్ లిసిన్‌స్కీ, సారా మిల్‌గ్రిమ్‌లుగా గుర్తించి టనట్లు తెలిపారు. లిషిన్‌స్కీ ఒక రీసెర్చి అసిస్టెంట్ అని మిలిగ్రిమ్ బృందాలను ఇజ్రాయల్‌కు పంపించడం, పర్యటనలకు ప్రణాళికలు వేస్తారని తెలిపారు. వాషింగ్టన్‌లోని జెవిష్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంనుంచి వెళ్లిపోతుండగా నలుగురు ఉన్న గ్రూప్‌వైపునకు దూసుకువచ్చి కాల్పులుజరిపాడని మెట్రోపాలిటన్ చీఫ్ పమేలా స్మిత్ చెప్పారు. చికాగోకు చెందిన ఎలియాస్



రోడ్రిగ్‌గా ఆగంతకుడిని గుర్తించారు. కాల్పులకు ముందు మ్యూజియం బయట తచ్చాడినట్లు పరిశీలనలో తేలింది. కాల్పులుజరిపిన వెంటనే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్యూరిటీ ఆతడిని వెంటనే పట్టుకున్నదని పమేలాస్మిత్ చెప్పారు. పాలస్తీనాకు స్వేచ్ఛ ఇవ్వండి, స్వేచ్ఛను ఇవ్వండి అంటూ గట్టిగా అరిచాడన్నారు.

ప్రస్తుతం ఎలాంటి ముప్పు లేదని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం లేదన్నారు. ఈ దాడితో ఇజ్రాయెల్ దౌత్యకేంద్రానికి భద్రతను పెంచారు. విద్వేషం, విప్లవభావాలకు అమెరికాలో తావులేని ఈ దాడి సమాచారం తెలిసిన అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియాలోపేర్కొన్నారు. హోంల్యాండ్ సెక్యూరిటీకార్యదర్శి క్రిస్టి నియోమ్ వీరి మరణాలను ధృవీకరించారు. ఎఫ్‌బిఐ క్షేత్ర కార్యాలయానికి సమీపంలోనేజెవిష్ మ్యూజియం ఉందని, అక్కడ జరిగిన కార్యక్రమంలోనే ఈ కాల్పులు జరిపినట్లు తెలిపారు. అటార్నిజనరల్ పామ్ బోండి మాట్లాడుతూ తాను మాజీ జడ్జి జీయనైన్ పిర్రోతో కలిసి ఆకార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి డ్యానీ డానన్ మాట్లాడుతూ ఈ చర్యలు దుర్మార్గానికి పరాకాష్ట అని తెలిపారు. ఈ కాల్పులకు ప్రత్యేక కారణం అంటూ ఏదీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. అయితే చనిపోయిన ఇద్దరిలో మహిళా ఇజ్రాయెల్ ఎంబసీలో పనిచేస్తున్న అమెరికా దేశస్తురాలని, పురుషుడు మాత్రం ఇజ్రాయెల్ దేశస్తుడని మాజీ రాయబారి మైక్ హెర్జోగ్ తెలిపారు.


## బ్రిక్స్‌బ్యాంకులో ఆఫ్రికాదేశం అల్జీరియాకు సభ్యత్వం!

**న్యూఢిల్లీ, మే 22:** ఆఫ్రికా ఖండంలో పెద్దదేశంగా ఉన్నఅల్జీరియా బ్రిక్స్‌బ్యాంకు న్యూడెవలెప్‌మెంట్ బ్యాంకులో సభ్యదేశంగాచేరింది. బ్రెజిల్, రష్యా, ఇండియా,చైనా, దక్షిణాఫ్రికాల కూటమితో ఏర్పాటయిన బ్రిక్స్‌బ్యాంకు చైనాలోని బీజింగ్ ప్రధాన కార్యాలయంగాపనిచేస్తోంది. 2015లో ఏర్పాటయిన ఈ బ్యాంకులో మరికొన్ని దేశాలకు సభ్యత్వం కల్పించాలని బ్రిక్స్ భావించింది. అంతర్జాతీయ ఆర్థిక వేదికగా మారుతున్న బ్రిక్స్ బ్యాంకు అంటే ఎన్డీబీకి అధ్యక్షురాలిగా దిల్మా రౌసెఫ్ కొనసాగుతున్నారు. అల్జీరియా సభ్యదేశంగా చేరేందుకు అవసరమైన డిపాజిట్లుచేసిందని ఆమెవివరించారు. ఉత్తర ఆఫ్రికా ఖండంలో ప్రధాన ఆర్థిక వ్యవస్థ కలిగిన అల్జీరియా ఇపుడు ఎన్డీబీలో భాగస్వామ్యదేశంగా మారిందన్నారు. అల్జీరియా ఆర్థిక మంత్రి అబ్దెల్‌కరీమ్ బౌజ్‌రెడ్ మాట్లాడుతూ ఎన్డీబీలో సభ్యత్వం పొందడం మంచి పరిణామం అన్నారు. అంతర్జాతీయ అభివృద్ధిలో ఇపుడుతామసైతం కీలకంగా మారుతున్నట్లు ఆయన అన్నారు. వర్ధమాన మార్కెట్ ఆర్థికవ్యవస్థలు, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో మౌలికవనరులు, ఆర్థికపరిష్కారాలను అందించేందుకు ఏర్పాటుచేసిన బ్యాంకులో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు.

## యూట్యూబర్ జ్యోతికి మరో 4రోజులు రిమాండ్

### భారత్‌లోని బ్లాకౌట్ వివరాలు పాక్‌కు చేరవేత

### ఒడిశాలోని పూరి, కోణార్క్ ఆలయాలు చిత్రించిన జ్యోతి




**న్యూఢిల్లీ,మే 22:** పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో సంబంధాలున్నట్లు ఎన్ఐఎ విచారణలో ఒప్పుకున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు హిసార్ జిల్లా కోర్టు మరో నాలుగు రోజుల రిమాండ్‌పొడిగించింది. ఆపరేషన్ సింధూర్ సమయంలోకూడా ఆమె ఐఎస్ఐతో టచ్‌లో ఉంటూ బ్లాకౌట్ వివరాలు అందించింది. ఐదు రోజులపాటు జ్యోతిని విచారించిన ఎన్ఐఎ అధికారులు ఆమెను నుంచి కీలక సమాచారం రాబట్టారు. అలాగే ఆమె సింగపూర్, బ్యాంకాక్ ట్రిప్‌లకు సౌదీకిచెందిన వెగో అనే ట్రావెల్ సంస్థ స్పాన్సర్‌చేసిందని దర్యాప్తులో తేలింది. మరోవైపు ఆమె పోలీసు కస్టడి ముగియగా జ్యోతిని హిసార్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. జ్యోతిని మరికొన్నిరోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలన్న పోలీసుల వాదనలను పరిగణనలోకి తీసుకున్న హిస్సార్ జిల్లా కోర్టు మరో 4 రోజుల పాటు ఆమెకు పోలీస్ రిమాండ్ విధించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో టచ్‌లో ఉన్న జ్యోతి భారత్‌లో బ్లాకౌట్ సమాచారాన్ని సైతం పాక్‌కు చేరవేసింది. భారత్‌పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నాలుగు రోజుల పాటు ఢిల్లీలోని పాక్ హైకమిషన్ సిబ్బంది ఎషాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ మల్హోత్రాను ఒక మంచి అసెట్‌గా వాడుకున్నట్లు తేలింది. మరోవైపు, జ్యోతి మల్హోత్రా కేసులో లాగినకొద్దీ డొంకకదులుతోంది. జ్యోతి ఒడిశాలోని పూరి ఆలయంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత కోణార్క్ ఆలయాన్నికూడా సందర్శించినట్లు పూరి క్రైమ్ బ్రాంచ్ ఐజీ సార్థక్ సడంగీ తెలిపారు. ఈమేరకు ఒడిశాకుచెందిన యూట్యూబర్ ప్రియాంకను విచారించగా వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రియాంక జ్యోతిని పూరి, చిలికా, కోణార్క్‌కు తీసుకెళ్లానని ఒప్పుకుందని ఐజీ వెల్లడించారు. కాగా, వారి ఇద్దరు తీసిన వీడియో ఫుటేజీపై దర్యాప్తు కొనసాగుతోంది. దీంతో జ్యోతి ప్రియాంక మధ్య ఉన్న సంబంధం, జ్యోతి నుంచి ప్రియాంకకు ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు లభించాయా, వారు ట్రావెల్ టికెట్లు ఎలా కొనుగోలు చేశారు, వారికి మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలి

### ముఖ్యమంత్రిని కలిసిన టిఎంసి ప్రతినిధిబృందం



**శ్రీనగర్, మే 22:** జమ్ముకాశ్మీర్‌కు తక్షణమే రాష్ట్రహోదా కల్పించాలని తద్వారా స్థానిక ప్రభుత్వాలకు సాధికారత ఏర్పరిచినట్లవుతుందని తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ప్రతినిధి బృందం స్పష్టంచేసింది. టిఎంసికి చెందిన ఐదుగురు సభ్యులబృందం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కలిసి చర్చలు జరిపింది. జమ్ముకాశ్మీర్‌ప్రజల చిరకాల కాంక్ష రాష్ట్రహోదా సాధించుకోవడమేనని, తక్షణమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలనివారంతా అన్నారు. టిఎంసి రాజ్యసభ ఎంపి సాగరికాఘోష్ ముఖ్యమంత్రిని కలిసిన వివరాలను వెల్లడించారు. ఎన్నికైన ప్రజాప్రభుత్వానికి రాజ్యాంగ అధికారణల ప్రకారం స్వయంపాలిత అదికారాలు కల్పించాలని, అందుకు రాష్ట్రహోదా ఒక్కటే మార్గమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలన్న డిమాండ్‌కు టిఎంసి సంపూర్ణ మద్దతునిస్తుందని, కాశ్మీర్‌ప్రజల సంక్షేమం అభ్యున్నతి, అభివృద్ధిని కోరుకునే ప్రజలకు తక్షణమే రాష్ట్రహోదా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాతో 90 నిమిషాలపాటు చర్చలు జరిపినట్లు ఎంపి సాగరికా ఘోష్ తెలిపారు. ముఖ్యమంత్రితో అత్యంత సామరస్య వాతావరణంలో చర్చలుజరిగాయని, సరిహద్దుగ్రామాల్లోని ప్రజల సమస్యలపైనా చర్చించినట్లు తెలిపారు. పూంఛ్, రాజౌరి, యూరి జిల్లాలోని సరిహద్దుగ్రామాల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారన్నారు. పాకిస్థాన్‌చేస్తున్న కాల్పులు, ప్రయోగిస్తున్న మోర్టార్లతో ఎన్నో ఇళ్లు ధ్వంసం అయ్యాయని పహల్గాం ఉగ్రదాడికంటే వీరి సమస్యలు మరింత ఎక్కువ ఉన్నట్లుగా కనిపిస్తోందని సాగరికా ఘోష్ తెలిపారు. సరిహద్దు గ్రామాలప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేయాలని వారుసూచించారు. వైద్యసాయం, పాఠశాలలు, కళాశాలలు పునర్నిర్మాణం, మృతులకుటుంబాలకు పరిహారంవంటివి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో శాయశక్తులా సాయంచేస్తున్నట్లు తెలిపారు. ఓమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఇందుకోసం తక్షణమే స్వయంసాధికారత సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిఎంసి ప్రతినిధిబృందం ముఖ్యమంత్రితో చర్చల అనంతరం సరిహద్దుల్లోని పూంఛ్ జిల్లాకు వెళ్లింది.



## ఉత్తరాదిలో వడగండ్ల వాన

### ఢిల్లీలో భారీ వర్షాలకు ఇద్దరు మృతి, 11 మందికి గాయాలు

### విమానంలో కుదుపులతో ఇండిగో అత్యవసర ల్యాండింగ్

**న్యూఢిల్లీ, మే 22:** ఉత్తరాదిరాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారడంవల్ల ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో బలమైన గాలులతోకూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఈ క్రమంలోనే ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఓ ఇండిగో విమానం గాల్లో ఉండగా తీవ్ర కుదుపులకు లోనైంది. ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురై కేకలు వేశారు. వెంటనే పైలట్ ఎమర్జెన్సీ ప్రకటించి, సురక్షితంగా ల్యాండ్ చేశారు. కానీ, వడగండ్ల ధాటికి విమానం ముందు భాగం దెబ్బతింది. ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానంలో 220మందికిపైగా ప్రయాణికులు ఉన్నారు. మధ్యలో ప్రతికూల వాతావరణం కావడం వల్ల ఒక్కసారిగా విమానం తీవ్ర కుదుపులకు లోనయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళలతో అరుపులు, కేకలు వేస్తూ గట్టిగా సీట్లను పట్టుకున్నారు. వెంటనే ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్, శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చారు. దీంతో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేందుకు చర్యలు చేపట్టారు. చివరకు విమానం సజావుగా దిగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ, విమానం ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు శ్రీనగర్‌లో విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారి తెలిపారు. దీనిపై ఇండిగో ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. పైలట్, క్యాబిన్ సిబ్బంది ప్రోటోకాల్‌ను అనుసరించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు పేర్కొంది. మరోవైపు వర్ష బీభత్సానికి ఢిల్లీలో అనేక ప్రాంతాల్లో చెట్లు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగింది.

చెట్లు, విద్యుత్ స్తంభం మీద పడటంతో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతిచెందగా 11 మందికి గాయపడ్డారు. లోధిరోడ్ ఫైవంతెన సమీపంలో ట్రైసైకిల్‌పై వెళుతున్న దివ్యాంగుడిపై విద్యుత్ స్తంభం పడటంవల్ల అక్కడికక్కడే మృతిచెందాడు. గోకుల్‌పురి ప్రాంతంలో చెట్టు పడటం వల్ల ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ముఖర్జీనగర్ సమీపంలో పాదాచారుల వంతెనకు సంబంధించిన ఓ భాగం ఊడిపడటంతో ఆరుగురు గాయపడ్డారు.

మంగోళ్‌పురి ప్రాంతంలో ఓభవంతిలోని బాల్కనీ పడటంతో నలుగురు గాయపడ్డారు. ఢిల్లీ–నోయిడా, ఢిల్లీ–గజియా బాద్, ఢిల్లీ–గురుగ్రామ్ రహదారులపై చెట్లు పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బలమైన గాలులధాటికి ట్రాక్‌లపై పలు వస్తువులు పడటంతో మెట్రో రైళ్ల సేవలకు ఆటంకం కలిగింది. దిల్లీతో పాటు శివారు ప్రాంతాల్లో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని వాతావరణ శాఖ తెలిపింది.

## మోడీ 3.0 యేడాదిపూర్తి సందర్భంగా పాదయాత్రలు, మెగార్యాలీలు



**న్యూఢిల్లీ, మే 22:** ప్రధాని నరేంద్రమోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా బిజెపి పెద్దఎత్తున ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను రూపొందించింది. జూన్9వ తేదీతో ప్రధానిమోడీ బాధ్యతలుస్వీకరించి సంవత్సరం అవుతున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో మెగా ర్యాలీలు, పాదయాత్రలు చేపట్టాలనినిర్ణయించింది. ఇందుకోసం అధికారపార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులతో కమిటీలను ఏర్పాటు చేసి నిర్దిష్టమైన ప్రణాళికలు వేసింది. కేంద్ర మంత్రులు సుమారు 20నుంచి 25 కిలోమీటర్ల మేర ప్రతినిత్యం పాదయాత్రలుచేస్తారు. ప్రతి వారంలో రెండు రోజులు ఈ పాదయాత్రలుంటాయి. మంత్రులు తమతమపార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలు నిర్వహిస్తారు. కొందరు సీనియర్ బిజెపి నాయకులు కూడా ఈ పాదయాత్రల్లో పాల్గొంటారు. అలాగేనరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి జూన్9వ తేదీనాటికి 11 ఏళ్లు పూర్తి చేసుకుంటారు.

దేశవ్యాప్తంగా ఈసందర్భాన్ని పురస్కరించుకుని ర్యాలీలు నిర్వహించాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వ సంక్షేమపథకాలు, ఆపరేషన్ సింధూర్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసంచేయడం ప్రధానిమోడీ తాజాగా ప్రకటించిన దేశవ్యాప్త కులగణన వంటివిప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. అలాగే జూన్9వ తేదీ ప్రధానిమోడీ జ్ఞాన భారతమ్ మిషన్‌ను ప్రారంభించనున్నారు. కోటికిపైగా ఉన్న పురాతన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్ చేయాలని నిర్ణయించారు.

## వక్ఫ్‌సవరణ చట్టంపై సుప్రీం తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ, మే 22:** వక్ఫ్ సవరణ చట్టం2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంపై తీర్పును రిజర్వ్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం కేంద్ర తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, పిటిషనర్ల తరపున న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి వాదనలను మూడురోజుల పాటు విన్నది. అనంతరం తీర్పును సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం రిజర్వ్ చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది. వాదనల సమయంలో కేంద్రప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని గట్టిగా సమర్థించింది ఆ చట్టాన్ని నిలిపివేయలేమని కోర్టుకు తెలిపింది. వక్ఫ్అనేది లౌకికభావన అని, ఇస్లాంలో భాగం కాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు ఉండదని అన్నారు. ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదని గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చెబుతోందని గుర్తుచేశారు. చట్టపరమైన, రాజ్యాంగ సూత్రాల నుంచి పూర్తిగా నిష్క్రమించిన చట్టంగా వక్ఫ్ చట్టాన్ని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వర్ణించారు. న్యాయరహిత ప్రక్రియ ద్వారా వక్ఫ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక మార్గమని అన్నారు. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనతోనే సవరణ చట్టంలో పలు నిబంధనలను రూపొందించారని ఆరోపించారు. ప్రస్తుతదశలో మూడుకీలక అంశాలపై మధ్యంతర ఉత్తర్వులు కోరారు. న్యాయస్థానాలు వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించిన వాటిని డీనోటిఫై చేసే అధికారం ,కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్ మండళ్ల కూర్పు, ప్రభుత్వ భూమిని వక్ఫ్ ఆస్తిగా పేర్కొనడంపై తలెత్తిన వివాదంలో కలెక్టర్ విచారణ జరిపితే దానిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించకపోవడం. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం, ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సమ్మతితో వక్ఫ్ సవరణ చట్టం2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో 14 గంటలకుపైగా చర్చ జరిగింది. అనంతరం సవరణలవారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలో అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు.

## అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణిని పరీక్షించిన యుఎస్

**వాషింగ్టన్, మే 22:** అమెరికా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర అణు క్షిపణి మినిట్‌మ్యాన్‌-3ను పరీక్షించింది. ఓ పక్క అధ్యక్షుడు ట్రంప్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ గోల్డెన్‌డోమ్ నిర్మిస్తున్నట్లు ప్రకటించిన వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం విశేషం. కాలిఫోర్నియాలోని వాన్డెన్‌బెర్గ్ స్పేస్ బేస్‌లో ఈ పరీక్ష జరిగింది. ఈ క్షిపణి గంటలకు 15,000 వేగంతో.. 4,200 కిలోమీటర్లు ప్రయాణించింది. చివరికి మార్షల్ ఐల్యాండ్స్‌లోని అమెరికా స్పేస్ అండ్ మిసైల్ డిఫెన్స్ కమాండ్‌కు చెందిన బాలిస్టిక్ డిఫెన్స్ టెస్ట్ ప్రదేశానిరి చేరింది. ఈ పరీక్షపై అమెరికా గ్లోబల్ స్ట్రయిక్‌కమాండ్ జనరల్ థామస్ బుస్సెరీ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఈ ఐసిబిఎం పరీక్ష అమెరికా సన్నద్ధతకు, శక్తికి చిహ్నం' అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలకు.. ఈపరీక్షి ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. రొటీన్‌లో భాగంగానే ఇది జరిందనిచెప్పారు. మినిట్‌మ్యాన్‌-3లో అత్యంత శక్తిమంతమైన మార్క్‌-21 రీఎంట్రీ వెహికల్ ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ పేలోడ్‌ను అమర్చవచ్చు. గతంలో పలుమార్లు దీని శక్తి సామర్థ్యాలను అమెరికా పరీక్షించింది. గతేడాది నవంబరులో ట్రంప్ విజయానికి ముందు కూడా ఒకసారి పరీక్షించారు. వాస్తవానికి మినిట్‌మ్యాన్ క్షిపణి 1970ల నాటిది. దీనిని సెంటెనిల్ సిస్టమ్‌తో భర్తీ చేయాలని అమెరికా భావిస్తోంది. కానీ, మినిట్‌మ్యాన్‌-3మాత్రం అమెరికా వాయుసేన అత్యంత నమ్మకమైన క్షిపణిగా భావిస్తోంది. భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్' అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అగ్రరాజ్యం శ్రీకారం చుట్టింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# తాత్కాలిక పోలీస్ స్టేషన్ ప్రారంభం



**పెనుమంట్ర, మే-22, (ప్రభాతవార్త):** మండల కేంద్రం పెనుమంట్రలో తాత్కాలిక పోలీస్ స్టేషన్ ను ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నస్మీ ప్రారంభోత్సవం చేశారు. ప్రస్తుత పోలీస్ స్టేషన్ భవనం శిథిల వ్యవస్థకు చేరుకుంది. దీంతో పాత ఎంపీడీవో కార్యాలయం ఖాళీగా ఉండడంతో దానిని ఆధునికరణ చేసి ఈ పోలీస్ స్టేషన్ ను తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని, ఎస్పీ అదాని నస్మీ మాట్లాడుతూ తాత్కాలిక పోలీస్ స్టేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ భవనాన్ని పోలీస్ సిబ్బంది చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వేద, పెనుగొండ సీఐ రాయుడు విజయకుమార్, పెనుమంట్ర ఎస్సై స్వామి, ఆచంట ఎస్సై కట్టా వెంకటరమణ, పెనుగొండ ఎస్సై గంగాధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హై రిస్క్ గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..

## - మాతా, శిశు మరణాలు అరికట్టాలి..
## - మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



**ఏలూరు, మే 22(ప్రభాతవార్త):** జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా కృషిచేయాలని, గత మరణాలను సమగ్రంగా విశ్లేషించి పూర్తిస్థాయిలో మరణాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా అధికారులతో కలిసి జిల్లాలో చోటుచేసుకున్న మాతా, శిశు మరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏతల్లీ జన్మనిస్తూ మరణించకూడదు, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదనే లక్ష్యంతో పనిచేయాలన్నారు. అక్టోబరు 2024 నుంచి మార్చి 2025 వరకు చోటుచేసుకున్న 8 మాతృమరణాలు, 7 శిశు మరణాలకు సంబంధించి నివేదికలను పరిశీలించారు. వీటిపై ప్రత్యేకంగా చర్చించి కారణాలను వెలికితీయాలని ఆదేశించారు. తిరిగి అటువంటి మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలన్నారు. మహిళ గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేవరకు ప్రతి ఆశా, ఆరోగ్యకార్యకర్త, హెల్త్ సూపర్ వైజర్ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలు సేకరించాలన్నారు. అలాగే ఐసిడిఎస్ సిబ్బంది పౌష్టికాహారం అందిస్తూ రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదైన గర్భిణులకు ముఖ్యంగా హై రిస్క్ గర్భిణీలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, రక్తహీనతతో బాధపడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హై రిస్క్ కేసులను సమీపంలోని మంచి పిహెచ్ సి లేదా ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. బరువు ఎక్కువవున్న(ఓబేసిటీ) గర్భిణీలు విషయంలో బరువు తగ్గేలా అవగాహన పరచాలన్నారు.



ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రివెంటబుల్ మరణాలు సంభవించిన సందర్భాల్లో సీనియర్ వైద్యాధికారులతో విచారణచేసి కేస్ స్టడీ చేయాలన్నారు. గర్భిణీలు ఇంటివద్ద మరణించిన సమయంలో ఆవిషయంపై సమగ్ర విచారణ చేయాలన్నారు. బాల్యవివాహాలు మూలంగా మాతృ మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున ఇటువంటి విషయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జిల్లాలో నూరు శాతం ఇమ్యూనైజేషన్ కార్యక్రమం జరగాలన్నారు. సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డా. ఆర్. మాలిని, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, ఐసిడిఎస్ పిడి పి.శారద డిఐవో డా. నాగేశ్వరరావు, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, పలువురు మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమత్ జయంతి వేడుకలు.



**ఆగిరిపల్లి మే 22 (ప్రభాతవార్త):** స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో యోగాంజనేయ స్వామికి, మెట్ల కోనేరు వద్ద గల శ్రీ సంజీవరాయ హనుమాన్కు, చిన్న బజారులో గల కోదండ రామాలయంలో, శ్రీ శోభనాచల రామకృష్ణ భజన మందిరంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని స్వామివారికి అష్టోత్తర మన్యుసూక్త పారాయణ పంచామృతాభిషేకం సహస్ర నాగవల్లి దళార్చన హనుమాన్ చాలీసా పారాయణలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్టేరులో హనుమద్ జయంతి వేడుకలు



పెనుమంట్ర, మే-22, ప్రభాతవార్త:: మండలంలోని మార్టేరు జెడ్ వంతెన దగ్గర వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నందు 350 మంది భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. కర్రీ అచ్యుత రామారెడ్డి వెంకటలక్ష్మి కాంతం దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సామూహిక పూజలకు పూజా సామాగ్రి తమనంపూడి హరికృష్ణ రెడ్డి శిరీష దంపతులు సమకూర్చారు. ఈ పూజలు జరుపుకున్న భక్తులకు ఆంజనేయ స్వామి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది.వానర సైన్యముకు 30 మందికి బహుమతులు అందజేశారు. సాయంత్రం స్వామి వారిని కాలువ రోడ్డు మీదుగా మార్టేరు సెంటర్ కి, భారీ బాణ సంచాతో పెద్దవీధి గుండా గుడి దగ్గరికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ ఊరేగింపులో భక్తులు ఏక వస్త్రధారణ ఎరుపు రంగు ధరించి ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసుల విజయ గోపాలచార్యులు ఆధర్యంలో జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకుని స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారని హనుమాన్ యువజన సేవా సంఘం కమిటీ తెలిపింది.

## ఈనెల 23వ తేదీన ఏలూరు రానున్న రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు..

**ఏలూరు, మే, 22 : ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 11.00 గంటలకు ఏలూరు కలెక్టరేట్ కు చేరుకుంటారు. ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉద్యానవన ప్రత్యేక కార్యదర్శి, జిల్లా కలెక్టర్, కోకో రైతులు, ప్రజా ప్రతినిధులు, కోకో కంపెనీ ప్రతినిధులతో సమావేశ మవుతారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు ఏలూరు నుండి బయలుదేరి విజయవాడ వెళతారు.

# యోగాంధ్రాను విజయవంతం చేయాలి: జె. సి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం మే 22 ప్రభాతవార్త :** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెలరోజుల ముందు నుంచే యోగపై పలు కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగాంధ్ర 2025కు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి ఆయుష్, మెడికల్, ఎడ్యుకేషన్, రెవిన్యూ సంబంధిత శాఖలతో సమీక్ష సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జూన్ 19వ తేదీన నిర్వహించవలసిన యోగాంధ్ర ఏర్పాట్లుపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా క్యాంపులు నిర్వహించాలని తద్వారా ప్రజల జీవన శైలిపై యోగా యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలిసేలా చేయాలని అన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయిలో యోగా నిర్వాహకులను గుర్తించి వారి చేత పెద్ద ఎత్తున క్యాంపులు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. స్కూలు పునః ప్రారంభించిన అనంతరం పాఠశాలలు కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. యోగా అంశంపై వివిధ రకాల వక్తృత్వ పోటీలు పెయింటింగ్, కాంపిటేషన్,



స్లోగన్లు, సూర్య నమస్కారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్పోర్ట్స్ పర్సన్స్ తప్పనిసరిగా పాల్గొనాలని వారందరికీ కామన్ డ్రెస్ ఉండేలా ఆయుష్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. జూన్19వ తేదీన సుమారు 5 వేల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. యోగా చేయటంపై ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి ఒక్కరు యోగాలో పాల్గొనేలా చేయాలని అన్నారు. శాఖల వారీగా నిర్వహించే విధులు గురించి ఆయా శాఖల అధికారులుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పలు సూచనలను ఇచ్చారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ భీమారావు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై .దోసిరెడ్డి, డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డి ఎం మం హెచ్ ఓ జి.గీత బాయి, ఆయుష్ స్పోర్ట్స్ మరియు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా శోభాయాత్ర



**కైకలూరు మే 22(ప్రభాతవార్త):** సనాతన ధర్మంలో భాగమైన హిందూ సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. హిందూ శోభాయాత్ర సంఘం గురువారం ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. కైకలూరు మండలం వింజరం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర ర్యాలీ నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంజనీ సుతుడు పరమ రామ భక్తుడు శ్రీ ఆంజనేయుడి శోభయాత్రలో పాల్గొనటం చాలా సంతో షంగా మనస్సుకు ఆహ్లాదకరంగా ఉందని అన్నారు. రామ భక్తుడిగా, సీతారాముల దాసుడిగా, విజయ ప్రదాతగా, రక్షకునిగా కొలిచే దేవుడిగా ఆంజనేయుడు తన శక్తి, భక్తి ద్వారా ఎల్లప్పుడూ విజయాన్ని ఘటిస్తాడు. అలాంటి దైవం అనుగ్రహంతో సమస్త మానవాళి సుభిక్షంతో ఉండాలని అన్నారు. ఈ యాత్రలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త ద్వారా వర్మీతయారు చేయండి.

**ఆగిరిపల్లి మే 22 ప్రభాతవార్త** ఆగిరిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్ట్ వనరుల కేంద్రం ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రసంగరాజు ఎంపీడీవో బి.ఆనంద బాబు ల సమక్షంలో ఎస్ డబ్ల్యూ పిసి నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ప్రసంగరాజు ఎస్ డబ్ల్యూ పిసి నిర్వహణలో ప్రతిరోజు ప్రతి గ్రామంలో క్లాప్ మిత్రాల ద్వారా తడి చెత్త మరియు పొడి చెత్త కలెక్షన్ చేసి సదరు చెత్తను ఎస్ డబ్ల్యూ పిసికి తరలించి తద్వారా వర్మీ తయారుచేయు విధానమును వివరించారు. అనంతరంఆగిరిపల్లి గ్రామ



పంచాయతీ ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ , పోతవరప్పాడు షెడ్ లను సందర్శించి పలు రికార్డ్స్ పరిశీలించినారు.

# వీర సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది,
# తిరంగా యాత్రలో ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, మే-22, ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలర్పించిన వీర సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని నత్తా రామేశ్వరం నుండి కోడేరు వరకు తిరంగా యాత్రను ఎమ్మెల్యే పితాని ప్రారంభించారు. అనంతరం పితాని మాట్లాడుతూ తెహల్గాం పర్యాటకులను హతమార్చిన పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేసిన దాడి అభినందనీయమని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యటకులపై మారణహెూమం కు ప్రతి దాడులకు దేశం గర్వించే విధంగా భారత సైన్యం పనిచేయడం అభినందనీయం అన్నారు. దేశ సమగ్రతను కాపాడడంలో నరేంద్ర మోడీ కృషి అభినందనీయం అన్నారు. తొలిత దేశ రక్షణలో పనిచేసిన మాజీ సైనికులైన చిట్టూరి సత్యనారాయణ, మన్నే రమేష్, బాలం రమేష్, కుసుమే జగదీష్ కుమార్, దారపు రెడ్డి నాగచంద్రం లను ఎమ్మెల్యే పితానిసత్యనారాయణ సత్కరించారు. దేశ రక్షణలో ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు అర్పించిన వీర జావాన్లకు నివాళి అర్పించారు దేశభద్రతలు ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఏకకాలంలో 30 నిమిషాలలో 9 స్థావరాలను మట్టు పెట్టిన భారత సైన్యాన్ని అభినందించారు. భారతదేశంపై పాకిస్తాన్ కవ్వింపు చర్యలు చేపట్టిన శాంతికాముఖంగా ఉంటే పర్యాటకులపై మరణ హెూమం చేయడంపై త్రివిద దళాలు చేసిన ప్రతి దాడిలో పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టి భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన సైనికులకు హ్యాండ్సప్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్య కుమారి తమ్మినేడి ప్రసాద్,



వెలగల బుల్లి రామిరెడ్డి, తమనంపూడి శ్రీరామ దుర్గారెడ్డి, గంటా వాసు, చింతపల్లి రామకృష్ణ, కోయ వెంకట్ కార్తీక్, కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి, గణపతినీడి రాంబాబు, తేతలి రాజారెడ్డి, రాజేంద్రప్రసాద్, పితాని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదు....

## - రూ 64 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు.





**ప్రభాతవార్త పాలకొల్లు :** వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులకు సంబంధించి రూపాయి పని కూడా చేయలేని వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో 9.99 లక్షలతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రాంతంలో ఓల్డ్ నెం.3 చానెల్ త్రవ్వకం, లక్షలు నాలుగు లక్షలతో నాగరాజుపేట పూలపల్లి చానెల్ త్రవ్వ,16 లక్షలతో తిల్లపూడి రాపాక చానెల్ గ్రావెల్ రోడ్డు నిర్మాణం, 38 లక్షలతో తిల్లపూడి రాపాక చానెల్ సి.సి.వాల్ నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్లలో పాలకొల్లు నియోజకవర్గం లో మొద్దు నిద్రపోయిన వైసీపీ నాయకులు నేడు తెల్ల చొక్కాలు వేసుకొని మైకులు ముందు మాట్లాడుతున్నారని.... అభివృద్ధి ప్రజల గురించి పట్టించుకోలేని వీరికి మాట్లాడే అర్హత ఉందా అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇరిగేషన్ శాఖ సంబంధించి 70 కోట్లతో అభివృద్ధి పనులు సర వేగంగా జరుగుతున్నాయి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు అవసరమైన ఏ ఒక్క పని నోచుకోలేదన్నారు. ప్రధానంగా గత టిడిపి ప్రభుత్వంలో 15 శాతం పనులు జరిగిన దమైపర్తి డ్రైన్ పనులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని నేడు మళ్ళీ 14 కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాలువల వెంబడి పెద్ద ఎత్తున గ్రావెల్ రహదారులు, కాలవ త్రవ్వకం పనులు, కాలవ గట్ల వెంబడి కాంక్రీట్ గోడ నిర్మాణాలు, లాకులు షట్టర్స్ మరమ్మతులు వంటివి చేస్తున్నామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి రామానాయుడుకు ప్రజలు రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, దిండు లక్ష్మణ్, అంబటి శేషగిరి, ముద్దాడ ఆంజనేయులు, కామి శెట్టి అయ్యప్ప నాయుడు, నీలం నారాయణమూర్తి, బోడపాటి కాశీ విశ్వనాథం, నడపన జగపతిరావు బొబ్బనపల్లి రంగారావు, జేవీస్పీ ఎంపీటీసీ దిడ్ల రామాంజనేయులు, అంగర చిన్న, పాములు రజని కుమార్, అందుకోటి వీరభద్రం, వడ్డేగని, కోటిపల్లి చిన్నబాబు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.





**నరసాపురం శాఖా గ్రంథాలయంలో గురువారం జరిగిన వేసవి విజ్ఞాన తరగతులు. లైబ్రేరియన్ కే జి ఎస్ ఎల్. కుమారి సంస్కృత అధ్యాపకురాలు వరలక్ష్మి తదిత నిర్వాహకులు పాల్గొన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.**
**ప్రభాతవార్త నరసాపురం**



# ఆంజనేయ స్వామికి హైకోర్టు న్యాయవాది చిదంబరం
## వెండి తొడుగు బహుకరణ





**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం ప్రాంతంలో పలు దేవాలయాలకు ఇతోదికంగా సాయం అందించిన హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు హైకోర్టు సీనియర్ న్యాయవాది కలిగినీడి చిదంబరం నరసాపురం చిన్నమామిడిపల్లిలో వేంచేశి వున్న ఆంజనేయ స్వామి వారికి హనుమద్ జయంతి సందర్భంగా గురువారం మూడు కిలోల వెండి తొడుగును బహుకరించారు. ఈ సందర్భంగా పెద్దింటి శేషు పూజాది కాలు నిర్వహించారు. చిదంబరం కుటుంబ సభ్యులు అభిషేకాలు జరిపారు. గ్రామస్తులు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కలిగినేడి వీరభద్రం కలిగినిడి కుమార్ నిప్పులేటి శ్రీనివాస్ నల్లం సూర్యచంద్రరావు పాలూరి ప్రసాద్ గునిశెట్టి సత్యనారాయణ పాలూరు బాబ్జి బల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీక్లేంపషియా దినోత్సవ ర్యాలీ

**కాళ్ళ మే 22 (ప్రభాతవార్త) :** స్త్రీలకు గర్భిణీ ముందు లేక గర్భిణీ సమయంలో గాని బీపి ఉన్నట్లయితే ప్రసవ సమయంలో ఇబ్బందులు పడే అవకాశం ఉందని దీనిపై ప్రతి స్త్రీ అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి సరాబు సునీల్ అన్నారు. మండల కేంద్రమైన కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ప్రీక్లేంపషియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీ ముందు లేక గర్భిణీ సమయంలో గాని బీపి ఉన్నట్లయితే ప్రసవ సమయంలో ప్రమాదానికి గురై ఒక్కోసారి తల్లి, పుట్టబోయే బిడ్డ కూడా చనిపోవచ్చునని, ప్రసవం కష్టమై తల్లి బిడ్డలకు ప్రమాదకరమని అందువలన ప్రతి గర్భిణీ తమ గర్భకాలంలో బీపి లేకుండా జాగ్రత్తపడాలన్నారు. బిపిఉన్నట్లయితే తరచుగా హాస్పిటల్ చెకప్ చేయించుకుని బిపి కంట్రోల్ ఉండునట్లుగా మందులు వాడాలన్నారు. అందుచేత స్త్రీ గర్భవతి అని తెలిసిన వెంటనే గ్రామాలలో పనిచేసే వా సిబ్బందికి తెలియపరిచినట్లయితే వారికి బీపి పరీక్ష చేస్తారని మరియు ప్రతి నెల 9వ తారీఖున పీహెచ్ సి లో జరిగే పి.ఎం.ఎస్.ఎం.ఏ. కార్యక్రమంలో వైద్యాధికారితో చేయించుకొని తగిన చికిత్స చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ డి. సునీత, సి. హెచ్.ఓ. డి. విజయవతి, సిబ్బంది పాల్గొన్నారు.



## మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారు సన్నిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా లక్ష తమలపాకులతో పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ రోజు ఉదయం 5 గంటల నుండే ప్రభాత సేవ, నిత్యార్చన, కైంకర్యములు, హనుమద్ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణం ప్రత్యేక పూలతో అలంకరించి, లక్ష తమలపాకుల పూజ నిర్మహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులకు చాలా సమయం పట్టింది. పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. తదుపరి నిత్య హోమం,బలిహరణలు, నీరాజనం మంత్రపుష్పములు, చతుర్వేద పారాయణం తీర్థప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం 6 గంటలకు సాయంకాల హోమములు బలిహారణలు, నీరాజన మంత్ర పుష్పములు,తదితర కార్యక్రమాలు జరిగాయి. నేడు గ్రామోత్సవం : ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 5:30 గంటల నుండి స్వామివారి ప్రభాత సేవ,నిత్య హోమం, బలిహరణలు, అనంతరం శ్రీ సువర్చల హనుమాన్ కళ్యాణం, నీరాజన మంత్ర పుష్పములు, ప్రసాద వితరణ. సాయంత్రం 6 గంటలకు వివిధ మేళతాళాలతో అంగరంగ వైభవంగా గుర్వాయి గూడెం చక్రదేవరపల్లి గ్రామాలలో శ్రీ స్వామి వారి గ్రామోత్సవంతో పాటు పలు పూజా కార్యక్రమాలు జరుగుతాయని దేవస్థానం కార్య నిర్వహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు.

## ఘనంగా హనుమన్ జయంతి వేడుకలు



జీలుగుమిల్లి, మే-22, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమద్ జయంతి వేడుకలు విహెచ్ పి రాష్ట్ర నేత టీఎస్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు చిరంజీవి శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని స్వర్ణ (బంగారు) నామం అందజేసారు. అనంతరం స్వామి వారి భక్తులు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జై-హనుమాన్, జై-శ్రీరామ్ నినాదాలతో గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎస్సై నవీన కుమార్ స్వామివారి దర్శనం అనంతరం జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ కోలా ధర్మరాజు, వైస్ చైర్మన్ కొప్పుల అన్నవరం, చిట్లూరి చంద్రరావు, కక్కిరాల మురళి, మాతంశెట్టి కిషోర్, విహెచ్ పి నాయకులు వేదుల జనార్ధన రావు, దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులు పాముల వి ప్రసాద్, సంఘం కార్యదర్శి జెట్టి రామకృష్ణ, నేలటూరి సత్యం మాస్టర్, గడ్డం జనార్ధన్, పోలుకొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమత్ జయంతి



అత్తిలి - మే 22 ( ప్రభాత వార్త ): హనుమత్ జయంతి సందర్భంగా అత్తిలి లో గల ఆంజనేయ స్వామి వారి దేవాలయాలు భక్తులతో కిటకిటలా డాయి. అత్తిలి లో గల భక్తాన్జనేయ స్వామి వారి దేవాలయంలో తెల్లవారుఝామునుడి స్వామి వారికీ అభిషేకం అర్చనలు ఆలయ అర్చకుడు చేబోలు భీమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. . అత్తిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దగల పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద ప్రత్యేక అర్చనలు వాడపల్లి రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. రామన్నపేట అభయ ఆంజనేయస్వామి వారి దేవాలయం , బస్టాండ్ వద్ద గల హృదయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో విశేషం అర్చనలు జరిపారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, మద్యం సీసాల స్వాధీనం.



పెనుమంట్ర, మే-22, ప్రభాతవార్త: ఆచంట మండలం పెనుమంచిలి గ్రామంలో ఎం వెంకటరావు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 05 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా మద్యం గొలుసు దుకాణాల నిర్వహిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, మే 22 (ప్రభాతవార్త): ఇరగవరం మండలం నారాయణపురం గ్రామంలో వేంచేసిన అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ శుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాధాకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తణుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్, జనసేన పార్టీ ఇరగవరం మండల అధ్యక్షులు ఆకేటి కాశీ, మాజీ సర్పంచ్ ఆకేటి నరసింహారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు పాడైన అగ్నిమాపక పరికరాలకు వేలం



తణుకు, మే 22(ప్రభాత వార్త): అత్తిలి అగ్నిమాపక కేంద్రంలో పాడైన అగ్నిమాపక పరికరాలు, రబ్బర్ లైనెడ్ డెలివరీ హెూజెస్, ఫైర్ ఫైటింగ్ సామగ్రి బహిరంగ వేలం వేస్తున్నట్లు అగ్నిమాపక కేంద్ర అధికారి కె.గంగరాజు తెలిపారు. శుక్రవారం ఉదయం 10. 30 గంటలకు అత్తిలి అగ్నిమాపక కేంద్రం ఆవరణలో నిర్వహించనున్న ఈ బహిరంగ వేలంలో పాల్గొనే వారు పాట దక్కించుకున్న అనంతరం పూర్తి పైకాన్ని చెల్లించి వస్తు సామగ్రిని తీసుకు వెళ్లాలని కోరారు. పూర్తి వివరాలకు అత్తిలి అగ్నిమాపక కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

## 108 కలశాలతో గ్రామంలో మహిళలు ప్రదర్శన



తణుకు, మే 22 (ప్రభాత వార్త) : తణుకు మండలం దువ్వ గ్రామంలో వేంచేసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 108 కలశాలతో మహిళలు గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అనంతరం స్వామివారి ఆలయం వద్ద భారీ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వర్ధినీడి వెంకటేశ్వరరావు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రీ-ఎక్లామ్ సియా దినోత్సవం



పోడూరు, మే-22, ప్రభాతవార్త: పోడూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రపంచ ప్రీ-ఎక్లామ్ సియా దినోత్సవం ర్యాలీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.మణిత్యాగి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆహారములో ఉప్పు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్లాంప్సియా అనేది గర్భధారణ సమయంలో, సాధారణంగా 20వ వారాల తర్వాత, లేదా ప్రసవం తరువాత కొన్ని వారాల వరకు వచ్చే ఒక ప్రమాదకరమైన పరిస్థితి అన్నారు. దీనిలో రక్తపోటు పెరగడం, మూత్రంలో ప్రోటీన్ ఉండటం వంటివి లక్షణాలుగా ఉంటాయి. ఇది తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ ప్రమాదకరం కావచ్చు అని తెలిపారు. ఇది తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ తీవ్రమైన సమస్యలకు దారి తీయవచ్చు, కాబట్టి దీనిని వెంటనే గుర్తించి, చికిత్స చేయడం చాలా అవసరం అని తెలిపారు. అధిక వయస్సులో గర్భం దాల్చడం అధిక బరువు లేదా ఊబవేత, అధిక రక్తపోటు లేదా మూత్రపిండాల వ్యాధి ఉండటం రావచ్చున ని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా చికిత్స పొందాలని కోరారు.

## పది విద్యార్థులకు ఘన సన్మానం

పెనుమంట్ర, మే-22, ప్రభాతవార్త: పదో తరగతి విద్యార్థులు ను జెడ్ వంతెన దగ్గర మండలంలోని మార్టేరు శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర పది పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వివేకానంద పాఠశాల విజేతలకు గురువారం ఘన సన్మానం జరిగింది. అలాగే అధ్యాపకులకు సాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రామారెడ్డి, తులసి టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గిరిజన సలహా మండలి పునర్నియామకం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి ని పునర్నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సభ్యులుగా పాలకొండ, కురుపాం, అరకు,పాడేరు, రంప చోడవరం,పోలవరం,ఎమ్మెల్యే తోపాటు మరో 10 మందిని నియమించింది. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చైర్ పర్సన్ గా ఉండే ఈ సలహా మండలికి అఫీషియల్ సభ్యులుగా గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి,ప్రభుత్వ ఎస్సీ,ఎస్టి డైరెక్టర్ ఉంటారు. ఈ సలహా మండలిలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సభ్యులుగా ఉన్నందుకు పలువురు హర్షం ప్రకటించారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పర్యటన



జంగారెడ్డి గూడెం,ప్రభాతవార్త: చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఈనెల 23వ తేదీ శుక్రవారం జంగారెడ్డిగూడెం లోను, మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారు ఉదయం గం.9-30 లకు శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 10 గంటలకు స్థానిక 6,7,8,9,10 వార్డులకు సంబంధించిన ప్రజా సమస్యలపై ప్రజా వేదిక కార్యక్రమాన్ని పాత బస్టాండ్ దగ్గరలో గల ఎంబి సోషల్ క్లబ్ ఆవరణలో నిర్వహించనున్నారు. 11 గంటలకు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మొదటి సమావేశంలో పాల్గొంటున్నారు. సాయంత్రం మూడు గంటలకు మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు కమిషనర్ మరియు సిబ్బందితో జరిగే సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాల్గొంటున్నారని చింతలపూడి శాసనసభ్యుల వారి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

## నేడు రామన్నపాలెంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పల్లెనిద్ర

జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె వెలుగు కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుక్రవారం రాత్రి కామవరపుకోట మండలంలోని రామన్నపాలెంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని మండల టిడిపి ప్రెసిడెంట్ కిలారు సత్యనారాయణ తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి రామన్నపాలెం పంచాయతీలు ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని గ్రామ పరిస్థితులను తెలుసుకొని అధికారులతో మాట్లాడతారని,అనంతరం పల్లెనిద్ర చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

## ఇందిరానగర్ కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలు



జంగారెడ్డిగూడెం ప్రభత వార్త: హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక నాలుగో వార్డు ఇందిరానగర్ కాలనీలో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి వారి గుడి వద్ద కౌన్సిలర్ వలవల తాతాజీ, మేరీ సుశీల దంపతులు, గుల్లపూడి చిరంజీవి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారి కమిటీ వారిచే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శోభాయాత్ర బైక్ ర్యాలీ ముగింపునకు వచ్చిన భక్తులకు మమతా హాస్పిటల్ యాజమాన్యం వారు ప్రసాద వితరణ అందించారు. ఈ సందర్భంగా మమత హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ శ్రావణ్ ను శ్రీ అభయాంజనేయ స్వామి కమిటీ తరపున మద్దాల ప్రసాద్ సన్మానించారు. జయంతి వేడుకల్లో టీడీపీ పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ ,నంబూరి రామచంద్ర రాజు, పిసుపాటి రామలక్ష్మి, గురుజు ఉమామహేశ్వరి,మద్దాల ప్రసాద్, గుమ్మడి ప్రసాద్,ఉక్కుర్తి సీతారాం, మానవత త్రిపుర,తదితరులు పాల్గొన్నారు.

## కృషి ట్రాక్టర్ల పంపిణి



అత్తిలి - మే 22 ( ప్రభాత వార్త ): వ్యవసాయంలో యాంత్రీకరణ ప్రవేశ పెట్టటం వల్ల అధిక దిగుబడులు సాధ్యమయ్యాయని అత్తిలి ఏఎంసీ గా నియమితులైన దాసం ప్రసాద్ అన్నారు. అత్తిలి లో వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా 4 గురు రైతులకు పవర్ టిల్లర్లను పంపిణి చేసారు. ఒక్కో ట్రాక్టర్ విలువ 2 లక్షల 30 వేలు కాగా లక్ష రుపాయలు సబ్సిడీ గా అందచేస్తారని మండల వ్యవసాయాధికారి టి. కె. రాజేష్ తెలిపారు. మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ , ఇరగవరం ఏ ఓ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతి వైపు ఎవరైనా కన్నెత్తి చూస్తే వారికి గుణపాఠం చెబుతాం

భీమవరం మే 22 ప్రభాతవార్త :భారత జాతి వైపు ఎవరైనా కన్నెత్తి చూస్తే వారికి గుణపాఠం చెప్పేందుకు సైనికుల నుంచి మొదలుకొని జాతి యావత్తూ సిద్ధంగా ఉన్నారని ఎస్టీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా ఏ వీరయ్య అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో వీరమ్మ పార్క్ సమీపంలోని అంబేద్కర్ భవన్ నుంచి వీరమ్మ పార్క్ వరకు భారత్ సైనికులకు మద్దతుగా జయహో ర్యాలీ నిర్వహించారు. డా పి అమూల్య రావు, పి రాజబాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, న్యాయవాది అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ నిత్యాన్న దాన పథకాన్ని పరిశీలించిన జె.సి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం మే 22 ప్రభాతవార్త :భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగుతున్న శాశ్వత నిత్యాన్నదాన కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం సందర్శించారు. వంటకాలను, రోజుకు ఎంతమందికి పెడుతున్నారు పరిశుభ్రత వంటి విషయాలపై ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ తో మాట్లాడారు. అదే విధంగా దేవస్థానం ఎదురు రోడ్డులో ఎటువంటి భారీ వాహనాలకు అనుమతి లేకుండా చూడాలని, కేవలం ద్వి చక్ర వాహనాలకే అనుమతి ఇచ్చి ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డిని ఆదేశించారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఒ రావి రాంబాబు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అంజిబాబు ను కలిసిన డీలర్లు



భీమవరం మే 22 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు అంజి బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన భీమవరం నియోజకవర్గ పలు రేషన్ డీలర్లు

## జైన్ దేవాలయాన్ని సందర్శించిన పర్యాటక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్

**భీమవరం మే 22 ప్రభాతవార్త** :పెదమిరం ఆదినాథ్ జైన్ దేవాలయాన్ని రాష్ట్ర పర్యాటక, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ సందర్శించారు.గురువారం కాళ్ళ మండలం పెదమిరం గ్రామం ఆదినాథ్ జైన్ ఆలయాన్ని సందర్శించి, ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ నిర్వాహకులు, గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, టూరిజం సహాయ సంచాలకులు ఏ.లాజ్ వంతినాయుడు, మేనేజరు ఏ.రాజ్యలక్ష్మి, కన్సల్టెంటు డి.సాహితి, ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హెూం స్టే పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కాళ్ళ మే22 (ప్రభాతవార్త): రాష్ట్రంలో హెూం స్టే పర్యాటక కేంద్రాలు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. మండలంలోని కోపల్లెలో మంతెన హెరిటేజ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురాతన కట్టడాలు అయినను అందంగా తీర్చిదిద్ది హెూమ్ స్టే పర్యాటక కేంద్రానికి ఆకర్షణీయంగా ఉందన్నారు. రూమ్ లను, సౌకర్యాలను మీడియా ప్రతినిధులకు ఆయన స్వయంగా చూపించారు. గ్రామీణ ప్రాంతంలో మండువాలు, పెద్ద భవంతులు, భవనాలు గల యజమానులు దేశ,విదేశాల్లో ఉ ంటున్నారని వారికి అవగాహన కల్పించి వారి సమ్మతితోనే హెూం స్టే శ్రీకారం చుట్టామన్నారు. హెూమ్ స్టే పర్యటక రంగాన్ని అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి ఆదాయంతో పాటు, యువతీ,యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని మీడియా మిత్రులు మనస్సు పెట్టి విస్తృత ప్రచారం చేయాలని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీ అజయ్ జైన్ కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, టూరిజం సహాయ సంచాలకులు ఏ.లాజ్ వంతినాయుడు, మేనేజరు ఏ.రాజ్యలక్ష్మి, కన్సల్టెంటు డి.సాహితి,జిల్లా టూరిజం అధికారి ఏ.వి.అప్పారావు, డ్వామా పిడి డా.కె.సి. హెచ్. అప్పారావు,ఇంచార్జ్ హౌసింగు పిడి జి.పిచ్చయ్య, హెూమ్ స్టే నిర్వాహకులు మంతెన రామ కుమార్ రాజు, వెంకటపతి రాజు, ఎంపీపీ పి. శిరీష విశ్వనాథరాజు, ఉప సర్పంచ్ బూడి పరాలు తహసిల్దార్ సుందర్ సింగ్, ఎంపీడీవో స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదినాథ్ జైన్ దేవాలయ సందర్శన

కాళ్ళ మే 22 (ప్రభాతవార్త) : రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పెదమిరం ఆదినాథ్ జైన్ దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, టూరిజం సహాయ సంచాలకులు ఏ.లాజ్ వంతినాయుడు, మేనేజరు ఏ.రాజ్యలక్ష్మి, కన్సల్టెంటు డి.సాహితి, భక్తులు పాల్గొన్నారు.

## వాడవాడలో హనుమాన్ జయంతి ఉత్సవాలు - భారీగా అన్నదానాలు



చాట్రాయి, మే 22, ప్రభాతవార్త : హనుమత్ జయంతిని పురస్కరించుకుని చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో హనుమంతుడికి ప్రత్యేక పూజలు గావించారు. ఉదయం నుండే ఆంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. మండలం మొత్తం దాదాపుగా అన్ని గ్రామాలలో జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మారుమోగింది.మండల కేంద్రమైన చాట్రాయి లో పోలవరం రోడ్డులో వేంచేసియున్న అభయ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. చనుబండ శివారు సూరంపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించగా వేలాది మంది భక్తులు పాల్గొని భక్తి పారవశ్యంతో మునిగితేలారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. పర్వతాపురం గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనార్ధన వరం, కోటపాడు, చీపురుగూడెం, తుమ్మగూడెం, సోమవరం, పోలవరం తదితర గ్రామాల్లో కూడా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గుమ్మంపాడులో తమలపాకులతో అర్చన



అత్తిలి - మే 22 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శివారు శ్రీహరి ప్రహ్లాదపురంలో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో గల ఆంజనేయ స్వామి వారికీ హనుమత్ జయంతి సందర్భంగా లక్ష నూట పదహారు తమలపాకులతో విశేష అర్చన జరిపారు. ఆలయ అర్చకుడు పూలవర్తి శ్రీహరి గోపాల్ అర్చకత్వంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన భక్తులకు ప్రసాదాలతో పాటు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ గురువు రవీంద్ర ఫణి గోపాల్, చైర్మన్ గిరిజ , పూర్ణిమ , ములకపాటి విశ్వభారతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించండి.



అత్తిలి - మే 22 ( ప్రభాత వార్త ): విద్యార్థులు మొక్కలను సంరక్షించటం ద్వారా పర్యావరణాన్ని పరి రక్షించాలని రిసోర్స్ పర్సన్ కె. కోమలి అన్నారు. అత్తిలి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షణ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తక పఠనం , నీతి కధలు చెప్పటంపై శిక్షణ ఇచ్చారు. గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు , పి వెంకటేశ్వరరావు, కె . సౌజన్య, జి. యామిని ,వి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకు కు శంకుస్థాపన



కొయ్యలగూడెం ప్రభాతవార్త మే 22: ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ఉండడం కోసం మంచినీటి ట్యాంకులను నిర్మించి ప్రజలకు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని పోలవరం నియోజవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. మండలంలో పరింపూడి గ్రామపంచాయతీ లో జల జీవన్ మిషన్ ద్వారా 55 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న మంచినీటి ట్యాంకుకు శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం భూమి పూజ నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను కూటమి ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతుందని , వేసవికాలంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా ఉండడం కోసం నూతనంగా మంచినీటి ట్యాంకులు నిర్మించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాల దేవి, పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, చోడి పిండి సుబ్రహ్మణ్యం, ముప్పిడి చినబాబు, గంటా రమేష్, ఎంపీడీవో కిరణ్ కుమార్, తాసిల్దార్ చెల్లన్న దొర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మురళి, యువ పి ఆర్ డి సతీష్, సచివాలయాల సిబ్బంది కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# 'వృషభ' ఫస్ట్ లుక్

కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు మంచి ట్రీట్ ఇచ్చారు. మాలీవుడ్‌లోనే కాకుండా ప్యాన్ ఇండియా వైడ్‌గా వస్తున్న క్రేజీ ప్రాజెక్టుల్లో వృషభ చిత్రం ఒకటి. అత్యంత భారీ బడ్జెట్‌తో రాబోతోన్న ఈ చిత్రం నుంచి మోహన్‌లాల్ బర్త్ డే సందర్భంగా అదిరిపోయే పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వృషభ నుంచి రిలీజ్ చేసిన ఈ మోషన్ పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో మోహన్‌లాల్ కనిపించిన తీరుకు అంతా ఫిదా అవుతున్నారు. మోహన్‌లాల్ ఆహార్యం, కనిపించిన విధానం, ఆ కత్తి పట్టుకున్న తీరు, జుట్టు ఎగురుతున్న స్టైల్ ఇవన్నీచూస్తుంటే ఇందులో ఉత్తమ యోధుడిలా కనిపించబోతోన్నారని పిస్తోంది. నాఅభిమానులకు బర్త్ డే సందర్భంగా ఈ అప్డేట్‌ను అంకితం చేస్తున్నాను. ఇకపై వారి ఎదురు చూపులకు తెరదించినట్టే.. అందరినీ కట్టి పడేసేలా, అందరినీ ఆకట్టుకునే లా వృషభ చిత్రం ఉంటుంది అని మోహన్‌లాల్ పోస్ట్ వేశారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిలిమ్స్ సమర్పణలో నంద కిషోర్ రచన, దర్శకత్వంలో వృషభ రాబోతోంది. యాక్షన్, ఎమోషన్, పౌరాణిక గాథలను అద్భుతంగా మిళితం చేసి ఓ దృశ్య కావ్యంలా సినిమాను రూపొందిస్తున్నారు. మలయాళం, తెలుగులో ఏకకాలంలో చిత్రీకరిస్తున్న ఈ మూవీనీ అక్టోబర్ 16, 2025న తెలుగు, మలయాళం, హిందీ, తమిళం, కన్నడ అనే ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.



# 'ఏస్' ప్రిరిలీజ్ ఈవెంట్

వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా ఏస్ అనే చిత్రం మే 23న ఆడియెన్స్ ముందుకు రానుంది. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7సిఎస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడిగా రుక్మిణి వసంత్ నటించారు. ఈ చిత్రాన్ని మే 23న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాను శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి. శివ ప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రిరిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈఈవెంట్‌లో శ్రీ పద్మిణి సినిమాస్ అధినేత దర్శక, నిర్మాత బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ, ఏస్ సినిమా ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అయినట్టు కనిపిస్తోంది. అందరి మొహాల్లో సంతోషం ఉంది. ఈ కథ, కారెక్టర్స్ అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయి. విజయ్ సేతుపతి గారు మళ్లీ అందరినీ ఆకట్టుకోబోతున్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి. అన్నీ సెట్ అయితే రొమాంటిక్ డాన్ అనే సినిమాను ఆయనతో త్వరలోనే ప్రకటిస్తాను. ఏస్ సినిమాగానూ అందరికీ ముందుగానే కంగ్రాట్స్. మే 23న ఈ చిత్రం పెద్ద విజయం సాధించబోతోంది అని అన్నారు. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అరుముగ కుమార్ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. నాకు సినిమాలో మొదటి చాన్స్ ఇచ్చింది కూడా ఆయనే. మళ్లీ ఇప్పుడు ఆయనతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. ఇందులో యాక్షన్, రొమాన్స్ అన్నీ అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. తెలుగు డబ్బింగ్ చాలా బాగా ఉంది. బి.శివ ప్రసాద్ మల్టీ టాలెంటెడ్. ఆయనకు ఆల్ ది బెస్ట్. మే 23న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ మాట్లాడుతూ, ఏస్ సినిమాలో అన్ని రకాల అంశాలుంటాయి. యాక్షన్, రొమాన్స్, ఫన్ ఇలా అన్నీ రకాల ఎలిమెంట్స్ ఉంటాయి. ఫుల్ మీల్స్‌లా ఈ చిత్రం ఉంటుంది. అన్ని కమర్షియల్ అంశాలుంటాయి. విజయ్ సేతుపతి ఆల్ రౌండర్. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మే 23న మా సినిమాను అందరూ చూడండి అని అన్నారు. దివ్యా పిళ్లై మాట్లాడుతూ, ఏస్ చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్.




# 'థగ్ లైఫ్' నుంచి సెకండ్ సింగిల్ రిలీజ్



యూనివర్సల్ హీరో కమల్ హాసన్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్‌లైఫ్‌లోని మ్యూజికల్ యూనివర్స్ మరింత స్వీట్ గా మారింది. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా మూవీ సింగిల్ "షుగర్ బేబీ" రిలీజ్ అయ్యింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాట ఆడియన్స్ మనసుల్ని కొల్లగొట్టింది. స్లిజీ చార్మ్‌తో పాటు, అదిరిపోయే వైబ్‌తో ఈ పాట, రిథమ్, అటిట్యూడ్ బ్లెండ్‌తో ఓ బోల్డ్ కాక్‌టెయిల్‌లా ఆకట్టుకుంటోంది. రెహమాన్ సంగీతంమ్యాజికల్‌గా వుంది. సాఫ్ట్, మెలోడిక్ బీట్స్ కట్టిపడేసింది. అలెగ్జాండ్రా జాయ్, శుభ, నకుల్ అభ్యంకర్ వోకల్స్‌తోసాంగ్‌ని మరింత లైవ్లీగా మార్చారు. ఒక్కో సింగర్ వారి స్వంత వాయిస్‌టెక్స్చర్‌తో పాటకు ప్రత్యేకఫ్లేవర్‌ను ఇచ్చారు. ఆనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం అదిరిపోయింది. లిరిక్స్ మనసులో నిలిచిపోయేలా వున్నాయి. త్రిషా కృష్ణన్ మెస్మరైజింగ్ బ్యూటీతో కనువిందు చేసింది. ఆమె లుక్స్, గ్రేస్, అన్నీ కలసి తెరపై మ్యాజిక్‌ని సృష్టించాయి. రవికే చంద్రన్ అందించిన విజువల్ ఎస్టెటిక్ టచ్‌తో ప్రతి ఫ్రేమ్ విజువల్ ట్రీట్‌గా కనిపిస్తోంది. రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, ఈ చిత్రం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# 'కలాం' టైటిల్ పోస్టర్ ఆవిష్కరణ

జాతీయ అవార్డు గ్రహీత, మల్టీ టాలెంటెడ్ ధనుష్ మరోసారి తన నటనా ప్రతిభతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. ఈసారి ధనుష్ భారతదేశ ప్రియతమ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం ఆధారంగా రూపొందుతున్న ఒక భారీ బయోపిక్‌లో నటించనున్నాడు. ఈ సినిమా టైటిల్ పోస్టర్ ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆవిష్కరించబడింది. ఈ చిత్రానికి కలాం అనే టైటిల్‌తో పాటు "ది మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అనే ట్యాగ్‌లైన్ ఫిక్స్ చేశారు. ఈ చిత్రాన్ని తానాజీ: ది అన్‌సంగ్ వారియర్, ఆదిపురుష్ లాంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు ఓం రౌత్ రూపొందిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, మరియు టీసిరీస్ ఫిల్మ్స్ బ్యానర్ల కింద అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, కృషన్ కుమార్, గుల్షన్ కుమార్, తేజ్ నారాయణ్ అగర్వాల్, నిర్మిస్తున్నారు. డాక్టర్ కలాం జీవితం, భారత అంతరిక్ష, రక్షణ కార్యక్రమాలకు ఆయన చేసిన అమూల్యమైన సేవను ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆవిష్కరించిన కలాం సినిమా టైటిల్ పోస్టర్ అందరినీ ఆకర్షించింది. డాక్టర్ కలాం యొక్క సిల్హౌట్‌తో పాటు, ఒక మిస్సైల్ చిత్రం ఆవిష్కరణాత్మకంగా రూపొందించబడింది, ఇది ఆయన భారత మిస్సైల్ టెక్నాలజీకి చేసిన కృషిని సూచిస్తుంది. భారతీయ సినిమాలో మోస్ట్ టాలెంటెడ్ నటులలో ఒకరిగా గుర్తింపు పొందిన ధనుష్, డాక్టర్ కలాం పాత్రను పోషించేందుకు చాలా ఫిజికల్ బాడీ ట్రాన్స్ ఫర్ మిషన్ అయ్యాడు. ప్రస్తుతం ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించినా ఇతర తారాగణం, సాంకేతిక బృందం వివరాలు త్వరలో ప్రకటించబడనున్నాయి. ఈ చిత్రం డాక్టర్ కలాం జీవితాన్ని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవన ప్రయాణాన్ని ప్రపంచానికి చాటి చెప్పే ఒక గొప్ప సినిమాగా రూపొందనుంది.

సాంకేతిక వివరాలు
దర్శకుడు: ఓం రౌత్
నిర్మాతలు: అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, కృషన్ కుమార్, బ్యానర్లు: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్
ప్రెజెంటర్లు: గుల్షన్ కుమార్, తేజ్ నారాయణ్ అగర్వాల్, టీసిరీస్ ఫిల్మ్స్,
పీఆర్ఓ: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్‌షో.






# 'వైభవం' ప్రిరిలీజ్ వేడుక

తమకు జన్మనిచ్చి, పెంచి పెద్ద చేసి ప్రయోజకుల్ని చేయడమే కాకుండా, కార్పొరేట్ ఉద్యోగాలను వదిలిపెట్టి, సినిమా రంగంలో తమ ఉనికిని చాటుకోవాలన్న తమ తపనను కూడా ప్రోత్సహించిన తమమాతృమూర్తిని సాదరంగా సత్కరించుకున్నారు దర్శకహీరో ద్వయం సాత్విక్ రుత్విక్ విద్యాధికులైన ఈ సోదరుల్లో.. తమ్ముడు సాత్విక్ దర్శకుడిగా అన్నయ్య రుత్విక్ హీరోగా పరిచయమవుతూ, తల్లి రమాదేవి నిర్మాతగా రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ వైభవం ఈ శుక్రవారం (మే 23) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన వైభవం ప్రిరిలీజ్ వేడుకలో తమ మాతృమూర్తి రమాదేవిని సాదరంగా సత్కరించుకున్నారు హీరో రుత్విక్ డైరెక్టర్ సాత్విక్. అంతేకాదు తమ మాతృమూర్తే ముఖ్య అతిథిగా వేడుకను నిర్వహించుకు న్నారు. చిన్నప్పటి నుంచి చదువులో, ఆట పాటల్లో అన్నిటా ముందుండి, మంచి ఉద్యోగాలు సంపాదించుకుని, తనకు ఎనలేని పుత్రోత్సాహం పంచి.. తమ ప్యాషన్ కోసం ఉద్యోగాలు విడిచి పెట్టి వైభవం చిత్రంతో సినిమా రంగ ప్రవేశం చేస్తున్న తన బిడ్డలు ఈ రంగంలోనూవిజయబావుటా ఎగురవేస్తారనే నమ్మకం తనకుందనిఅన్నారు. స్వతహా లాయర్ అయిన రమాదేవి తమ మాతృమూర్తి తమ మీద పెట్టుకున్న నమ్మకంవమ్ముకాదని, వైభవం చిత్రం తమకు సినిమా రంగంలోనూ మంచి ఆరంభం ఇస్తుందని హీరోరుత్విక్, దర్శకుడు సాత్విక్ పేర్కొన్నారు.



# ఆకట్టుకుంటోన్న 'కొత్తలవాడి' టీజర్

రాకింగ్ స్టార్ యష్ గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆయన అమ్మ శ్రీమతి పుష్ప అరుణ్‌కుమార్ ఇప్పుడు నిర్మాతగా మారారు. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఆమె పిఎ ప్రొడక్షన్స్ పేరుతో ఆమె చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. కన్నడ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడు డా.రాజ్‌కుమార్, ఆయన సతీమణి పార్వతమ్మ రాజ్‌కుమార్‌ల స్ఫూర్తితో కొత్త బ్యానర్‌ను స్థాపించి కొత్తవారికి అవకాశం ఇవ్వటానికి పుష్ప అరుణ్‌కుమార్ నిర్మాతగా మారారు. పుష్ప అరుణ్ కుమార్ నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం కొత్తలవాడి . టాలెంటెడ్ యాక్టర్ పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా ప్రామిసింగ్ ఫిల్మ్ మేకర్ సిరాజ్ రచన, దర్శకత్వంలో రూపొందుతోంది. గత నెలలో ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చి సినిమాపై అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. కొత్తలవాడి సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచుతూ మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమా పాత్రల్లోని ఇన్‌టెన్సిటీనీ తెలియజేసేలా ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేశారు. మాస్ అండ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకుంటోంది. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ అందించిన సూపర్బ్ విజువల్స్, అభినందన్ కశ్యప్ కంపోజ్ చేసిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నాయి. కథానాయకుడు పృథ్వీ అంబర్ రగ్డ్, ఎనర్జిటిక్ లుక్ ప్రేక్షకులను ఎంతో ప్రభావవంతంగా మెప్పిస్తోంది. 90 సెకన్ల పాటు ఉన్న ఈ టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచింది. రూటెడ్, పవర్‌ఫుల్ కథతో'కొత్తలవాడ్డి సినిమాను మన ముందుకు డైరెక్టర్ సిరాజ్ తీసుకురాబోతున్నారనే విషయం అర్థమవుతుంది. కొత్తలవాడి అనేది కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేట్ తాలూకులో ఉన్న ఒక గ్రామం పేరు,. అందుకనే ఇక్కడ చిత్రం ఎక్కువ భాగాన్ని చిత్రీకరించారు. సినిమా కథకు సంబంధించిన స్థానికత, దాని మూలాలకు నిజమైన రీతిలో ఉండేలా బృందం స్థానిక యాసను కూడా సంభాషణల్లో ఉపయోగించారు. పృథ్వీ అంబార్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో గోపాల్ దేశ్‌పాండే, రాజేష్ నటరంగ, అవినాష్, కావ్య శైవ, మన్ని సుధీర్, రఘు రమణ కొప్ప, చేతన్ గంధర్వ ఇతర పాత్రల్లో నటించారు. పా ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న కొత్తలవాడి చిత్రం ద్వారా ఇద్దరు కొత్త సంగీత దర్శకులను మేకర్స్ పరిచయం చేస్తున్నారు. వికాష్ వశిష్ట సినిమాలోని పాటలకు సంగీతాన్ని అందిస్తుంటే, అభినందన్ కశ్యప్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు. రఘు నీనందల్లి సినిమాకు మాటలు రాశారు. రామిశెట్టి పవన్ ఎడిటర్‌గా, దినేష్ అశోక్ పోస్టర్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు. రా కంటెంట్‌తో తెరకెక్కుతోన్న 'కొత్తలవాడ్డి చిత్రంలో భావోద్వేగాలు ప్రధానంగా ఉంటాయి. అలాగే ప్రేక్షకులకు కావాల్సిన కమర్షియల్ ఎలిమెంట్స్ సినిమా రూపొందుతోంది.



# నేడే 'నిశ్శబ్ద ప్రేమ' విడుదల

పలు సూపర్ హిట్ సినిమాలు, వెబ్ సిరీస్‌లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరో శ్రీరామ్. ఆయన నటించిన కొత్త సినిమా నిశ్శబ్ద ప్రేమ. ఈ చిత్రంలో ప్రియాంక తిమ్మేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను సెలబ్రైట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత కార్తికేయన్.ఎస్ నిర్మించారు. లవ్ అండ్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు రాజ్ దేవ్ రూపొందించారు. నిశ్శబ్ద ప్రేమ సినిమా ఈ నెల 23న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్, సాంగ్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్, నిర్మాత చింతపల్లి రామారావు నిర్మాత రాజేశ్ పుత్ర, డిస్ట్రిబ్యూటర్ సుబ్బారెడ్డి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ట్రైలర్ లాంచ్ చేయగా, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ సాంగ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, నిశ్శబ్ద ప్రేమ చిత్రంతో మా పరిటాల రాంబాబు డిస్ట్రిబ్యూటర్‌గా మారడం సంతోషంగా ఉంది. తమిళంలో ఈ సినిమా పెద్ద సక్సెస్ సాధించింది. 50 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు చేసింది. లవ్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెలుగు ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంటుందని నమ్ముతున్నా. హీరో శ్రీరామ్ మరో మంచి మూవీతో మన ముందుకు రాబోతున్నారు. నిశ్శబ్ద ప్రేమ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, నిశ్శబ్దప్రేమ చాలా మంచి టైటిల్. శ్రీరామ్ మన తెలుగు హీరో. ఆయన రోజాపూలు సినిమా అప్పట్లో సెన్సేషనల్ హిట్ అయ్యింది. వయలెన్స్ కంటే సైలెన్స్‌శక్తి ఉన్నది. నిశ్శబ్ద ప్రేమ సినిమాలో ఒక మంచి మూవీకి కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. అలాగే నిర్మాత కార్తికేయన్ ఫారెన్‌లో జాబ్ చేస్తూ సినిమా మీద ప్యాషన్‌తో వచ్చి ఈ సినిమా రూపొందించారు. ఆయన మంచి అభిరుచి గల నిర్మాత అని అర్థమవుతుంది. అటువంటి ఆయన త్వరలో తెలుగులో కూడా సినిమా తీయాలని కోరుకుంటున్నాను.



# 'రానా నాయుడు సీజన్2' పోస్టర్ లాంచ్

హైదరాబాద్‌లో ప్రముఖమైన ప్రసాద్ సినిమాస్ దగ్గర అభిమానులు, ప్రేక్షకులు భారీగా హాజరయ్యారు. అందరిలో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఈ ప్రత్యేకమైన వేడుకలకు విలక్షణ నటుడు రానా దగ్గుబాటి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వెర్సటైల్, డైనమిక్ యాక్టర్ అర్జున్ రాంపాల్ కూడా ఈ వేడుకల్లో భాగమయ్యారు. నెట్‌ఫిక్స్‌లో సూపర్ హిట్ అయిన సిరీస్ రానా నాయుడు సీజన్2 కోసం ఈ ఇద్దరు స్టార్స్ తమదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చేసి రానా నాయుడు సీజన్2 భారీ పోస్టర్‌ను విడుదల చేశారు. రానా నాయుడు సీజన్2 కోసం ఫ్యాన్స్ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ సరికొత్త ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయటం విశేషం. జూన్13 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న రానానాయుడు సీజన్2పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సీజన్ వన్ కంటే సీజన్2 మరింత వైల్డ్‌గా ఉంటుంది అని పేర్కొన్నారు రానా. ఈ సీజన్ మరింత పెద్దదిగా, వ్యక్తిగతంగా ఉంటుంది. రానానాయుడు సీజన్2 కోసం మరోసారి టీమ్‌ను కలవటం చాలా ఆనందంగా ఉంది. పాత్రలు మరింత లోతుగా ఉంటాయి. అవన్నీ గందరగోళంగా అనిపిస్తాయి. అన్నీ విషయాల్లో హద్దులను మరింతగా పెంచాం. మీరు ఇష్టపడిన విషయాలను మరో లెవల్‌కు తీసుకెళ్లాం. మొదటి సీజన్‌కు అభిమానుల నుంచి గొప్ప స్పందన వచ్చింది. ఇప్పుడు సీజన్2కి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అభిమానుల సమక్షంలో ఎక్స్‌క్లూజివ్‌గా విడుదల చేయటం ఆనందంగా ఉంది. నేను నేను రానా నాయుడుగా నటిస్తే, రవుఫ్ పాత్రలో అర్జున్ రాంపాల్ నటించారు. ఇద్దరం ఢీ అంటే ఢీ అనేలా నటించాం. కానీ హైదరాబాద్‌లో నేను హోస్ట్‌గా వ్యవహరిస్తున్నాన్న అని రానా తెలిపారు. అర్జున్ రాంపాల్ మాట్లాడుతూ, రవుఫ్ పాత్రకు జీవం పోయటం చాలా కష్టమైంది. అయితే కరణ్ అన్షుమన్ పట్టుదల, అంకితభావంతో అది సాధ్యమైంది. ఆయన పాత్రల్లో అనేక వేరియేషన్స్ చూపిస్తూ చక్కగా రాశారు. దీని వల్ల నా పాత్రను నేను చేయటం చాలా సులభమైంది. చాలా ఎంజాయ్ చేశాను. ఎలాంటి భయం లేని రానా నాయుడుకి ఈ సీజన్‌లో చాలా కష్టాలుంటాయి. పాత్ర పరంగా నేను చాలా కఠినంగా నటించినప్పటికీ షూటింగ్ సమయంలో నేను రానాతో చక్కగా కలిసిపోయాను. తను చాలా మంచి కోస్టార్. తనతో వర్క్ చేయటం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక వెంకటేష్ కూడా అలాంటి సరదా వ్యక్తే. సూపర్ టాలెంటెడ్ టీమ్‌తో కలిసి పనిచేశాను. నెట్‌ఫ్లిక్స్‌లో నేను చేసిన మొదటి సిరీస్ కావటంతో చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఈ సీజన్ గొప్పగా రావటానికి మేకర్స్ ఎంతగానో ఇన్‌వాల్వ్ అయ్యారు. మంచి ఔట్‌పుట్ రావటం కోసం దోహదపడ్డారు. కరణ్, సుపర్ణ్, అభయ్.. ఇలా ముగ్గురు దర్శకులతో ఒకేసారి పని చేయటం నాకు కూడా మొదటిసారే. ముగ్గురు వేర్వేరు వ్యక్తులైనప్పటికీ వారి ఆలోచనలు, మేకింగ్ సరిగ్గా ఒకటే అన్నట్లున్నాయి. ఇప్పుడు రానా నాయుడు సీజన్2 ఫస్ట్ లుక్‌తో అభిమానులు సంతోషపడుంటారు. జూన్13కి ఎంతో సమయం లేదు. నెట్‌ఫ్లిక్స్‌ను ట్యూన్ చేసుకోండి అన్నారు. రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి, అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి తారాగణంతో, రానా నాయుడు సీజన్ 2 ప్రేక్షకులు కోరుకునేడ్రామా, సంఘర్షణ, భావోద్వేగాలతో తుఫాను సందడిని సృష్టించటానికి సిద్ధంగా ఉంది. సుందర్ ఆరోన్ మరియు లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించిన ఈ సిరీస్‌ను కరణ్ అన్షుమాన్ క్రియేట్ చేయగా, కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ, మరియు అభయ్ చోప్రా దర్శకత్వం వహించారు.



# పుచ్చకాయ గింజలూ మంచివే !



**వేసవిలో మండుటెండల నుంచి ఉపశమనం పొందాలంటే పుచ్చకాయకు మించిన పండు మరొకటి లేదు దాదాపు 95 శాతం నీటిని నింపుకొన్న ఈ సీజనల్ ఫ్రూట్‌లో శరీరానికి చలువనిచ్చే గుణాలు పుష్కలంగా ఉంటాయి. అయితే చాలామంది ఈ పండును తినేటప్పుడు గింజలను పక్కన పడేస్తుంటారు.**

అయితే ఇలా పుచ్చకాయ గింజలు పడేయడమంటే చేతికందిన పోషకాలను దూరం చేసుకున్నట్లేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రొటీన్లు, విటమిన్లు లాంటి పోషకాలు వీటిలో పుష్కలంగా ఉంటాయని వాపోతున్నారు. పండ్లలోనే కాదు.. గింజల్లోనూ! పుచ్చకాయ పండులో ఉన్న పోషక విలువల్లో ఎక్కువ భాగం వాటి గింజల నుంచే లభిస్తుంది. వీటిలో ప్రొటీన్లు, విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, కాపర్, జింక్, మాంగా ఒమేగా 3, ఒమేగా6 ఫ్యాటీ ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించడమే కాకుండా చర్మం, జుట్టు సంరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తాయి.

**చర్మ సంరక్షణకు..** ముఖంపై ముడతలు తొలగిపోయి మిలమిలలాడాలంటే పుచ్చకాయ గింజలను డైట్‌లో చేర్చుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు. ఇందులోని మెగ్నీషియం, జింక్, ఇతర ఖనిజ చర్మంలోని విష తుల్యాలను తొలగిస్తాయి. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుపడతాయి డైరెక్టుగా తీసుకోవడం ఇష్టం లేకపోతే వేయించుకుని తినచ్చు. ఈ గింజల్లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.

**కుదుళ్లు బలంగా..!** చర్మమే కాదు కురుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో పోషకాలు పుచ్చకాయ గింజల్లో ఉన్నాయి. జుట్టు పొడవుగా పెరిగేందుకు సహకరిస్తాయి. ఈ గింజల్లోని మాంగనీస్ జుట్టు రాలిపోవడాన్ని బాగా నిరోధిస్తుంది. కురులకు మృదువుగా సిల్కీగా మార్చడంలో ఇందులో కాపర్ కీలక పాత్ర పోషిస్తుంది.

**ఎముకల ఆరోగ్యానికి..** సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ఎముకలు కూడా బలహీనంగా మారిపోతాయి. చిన్న చిన్న వృత్తి దెబ్బలు తగిలినా చాలా రోజుల పాటు వెంటాడుతుంటాయి. మీరు పుచ్చకాయ గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను అధిగమించవచ్చు. ఈ గింజల్లోని మెగ్నీషియం, కాపర్, పొటాషియం వంటి పోషకాలు కుదరలను దృఢంగా మార్చుతాయి.

ఇలా తివచ్చు! సాధారణంగా చాలామంది పుచ్చకాయ గింజలను ఎండబెట్టి తింటారు. ఇలా డైరెక్టుగా తినడు ఇష్టం లేకపోతే వేయించుకుని తినచ్చు. అదేవిధంగా వీటిని పొడిగా చేసుకుని వివిధ రకాల ఫ్రూట్ సలాడ్స్, సూప్స్, స్మూతీలలో కలుపుకొని కూడా తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు

**గుండె పనితీరును..** పుచ్చకాయ గింజల్లో పాలీ అన్ శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి.



ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు గుండె పనితీరును మెరుగుపరు స్తాయి. ఇక మాంగనీస్ రక్తపోటులో హెచ్చు తగ్గులను నివారిస్తే.. శరీరంలోని వివిధ భాగాలకు రక్తాన్ని చేరవేయడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తున్న నిపుణులు. ❒

# మహిళల కథలతో 'బుకర్' ప్రైజ్



**సమాజంలో మహిళలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇంత, బయట తమకెదురయ్యే అసమానతలు, అవమానాలను జయించేందుకు నిత్యం పోరాటం చేస్తున్నారు. అలాంటి కొందరు మహిళల కథల్ని 'హార్ట్ ల్యాంప్' పేరుతో ఓ పుస్తకంగా తీసుకొచ్చారు కన్నడ రచయిత్రి బానూ ముష్తఖ్. ప్రపంచ పుస్తక ప్రేమికుల మనసుల్ని కదిలించిన ఈ కథ సంపుటికి తాజాగా 'అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ 2025' దక్కింది. 12 లక్షల కథలతో కూడిన ఈ పుస్తకం.. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం గెలుచుకున్న తొలి 'షార్ట్ స్టోరీ కలెక్షన్'గా నిలిచింది. దీనితో బాను పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది.**

మన చుట్టూ రోజూ ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి. వాటిలో కొన్ని మహిళా సమస్యలూ మన దృష్టికి వస్తాయి. అయినా వాటిని చూసి చూడనట్లుగా వదిలేస్తుంటారు చాలామంది. ఇక కొంతమంది వారికి తోచిన విధంగా వారికి సహాయపడే ప్రయత్నం చేస్తారు. కానీ బానూ ఓ కవి హృదయంతో ఆలోచించారు. ఆ మహిళల సమస్యల్నే కథలుగా కూర్చి ఈ ప్రపంచానికి తెలియజేయాలనుకున్నారు. ఇలా తన ఆలోచననే 'హార్ట్ ల్యాంప్' పుస్తకంగా తీసుకొచ్చారామె.

12 చిన్న చిన్న కథలతో కూడిన పుస్తకమిది. దక్షిణ భారతంలోని పితృస్వామ్య వ్యవస్థలో మహిళలు, బాలికల దైనందిన జీవితాలను ఇది ప్రతిబింబిస్తుంది. ఇందులోని ఓ కథలో భాగంగా.. ఓ మహిళ తన సమస్యలతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకుంటుంది. కానీ తన కూతురిని ప్రేమగా హత్తుకున్న మరుక్షణం ఆమె తన మనసు మార్చుకుం టుంది. ఇకపై తన కోసం, తన కూతురి కోసం బతకాలని నిర్ణయించుకుంటుంది. ఇక మరో కథలో భాగంగా.. ఓ భర్త తన భార్యకు ప్రేమతో హీల్స్ తీసుకొస్తాడు. వాటిని ధరించి నడవాలని భార్యను కోరతాడు. అయితే ఆమెకు ఇవి ఇష్టమా? కాదా?, తనకు అనుకూలంగా ఉంటాయా? లేదా? అన్న విషయాలేవీ ఆలోచించు. దీనితో పాదాల్లో నొప్పి పుడుతున్నా వాటిని ధరించే నడుస్తుందామె. ఇలా తన భర్త సంతృప్తి కోసం తన సంతోషాన్ని త్యాగం చేస్తుంది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. మొత్తంగా 12 కథలతో కూడిన సంపుటి ఇది. వంటగది, పూజగది మొదలు పడకగది దాకా... మహిళలు ఇంట్లో ఎదుర్కొం టున్న హింస/ఇతర సమస్యలను కళ్లకు కడుతుందీ పుస్తకం. బాను దీన్ని కన్నడ భాషలో రాయగా.. కర్ణాటకలోని కొడగుకు చెందిన రచయిత్రి, సాహిత్య అనువాదకురాలు దీపా భస్తి ఇంగ్లీషులోకి అనువదించారు.

**అవే నాకు స్ఫూర్తి!** ప్రపంచ సాహిత్య ప్రియులను ఆకట్టుకున్న 'హార్ట్ ల్యాంప్' తాజాగా ప్రతిష్టాత్మక 'అంతర్జాతీయ ప్రైజ్' గెలుచుకుంది. ఇలా లఘు కథలతో కూడిన పుస్తకానికి బుకర్ ప్రైజ్ దక్కడం ఇదే తొలిసారి. కాగా, బాను రచనల్లో ఆంగ్లంలోకి అనువదించిన తొలి పుస్తకం కూడా ఇదే కావాల్సిన విశేషం! ఇలా ఈ ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారం అందుకున్న రెండో భారతీయ రచయిత్రిగా చరిత్ర సృష్టించారు బాను. 'నా ఈ లఘు కథలన్నీ మహిళల చుట్టూనే అల్లుకున్నాయి. కులమతాలు, రాజకీయాలు, సమాజం.. వాళ్ల నోళ్లు నొక్కేసి వారిపై ఎలా ఆధిపత్యం చెలాయిస్తున్నాయో ఈ కథల గురించి ప్రపంచానికి తెలియజేయాల న్నారు. మీడియాలో వచ్చిన ఘటనలు, నా చుట్టూ జరిగే సంఘటనలే నాకు స్ఫూర్తి! ఈ మహిళల బాధ, నిస్సహాయత నన్ను తీవ్ర భావోద్వేగాలకు గురిచేశాయి. ఈ ఎమోషన్స్‌లో పుట్టిందే హార్ట్ ల్యాంప్.. అంటూ తనకు బుకర్ తెచ్చిపెట్టిన పుస్తకం గురించి చెప్పారు బాను.

**నాన్న ప్రోత్సహంతో...** కర్ణాటకలోని హస్సన్ పట్టణంలో 1948లో ఓ ముస్లిం కుటుంబంలో పుట్టారు బాను. మొదట ఉర్దూ మీడియంలో విద్యనభ్యసించినా.. తన ఎనిమిదేళ్ల వయసులో కన్నడ భాష బోధించే పాఠశాలలోకి మారారు. ఏ విషయాన్నైనా సరే.. ఇట్టే గ్రహించే నైపుణ్యాలున్న ఆమె.. కేవలం నెల రోజుల్లోనే కన్నడ భాషపై పూర్తి పట్టు పెంచుకున్నారు. కథలు చదవడం, రాయడంలో చిన్నతనం నుంచే మక్కువ చూపిన బాను ఆమె తండ్రి ఇదే దిశగా ప్రోత్సహించారు. స్కూలింగ్ దశలోనే రచనలపై పట్టు పెంచుకున్న ఆమె.. పెళ్లయ్యాక తన మొదటి లఘు కథను రాశారు. అది అక్కడి ఓ ప్రముఖ పత్రికలో ప్రచురితమైంది. తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. అయినా బాను ఇలా రచనలు చేయడం ఆమె అత్తింటి వారికి నచ్చలేదు. దాంతో ఓ రోజు గొడవ జరిగింది, దాంతో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఓ సందర్భంలో పంచుకున్నారామె. 'నా ఇష్టానికి వ్యతిరేకంగా, సామాజిక కట్టుబాట్లలో మగ్గిపోవడం నాకు ఇష్టం లేదు. అందుకే ఇంట్లో తరచూ గొడవలు జరిగేవి. అలా ఓ రోజు మా అత్తింటి వారితో పెద్ద గొడవైంది. దాంతో ఆత్మహత్య చేసుకుదామని ఒంటిపై పెట్రోల్ పోసుకున్నా. తృటిలో మా వారొచ్చి ఆపారు. చేతిలో ఉన్న అగ్గిపెట్టె లాక్కొని 'ఎందుకిలా చేస్తున్నావ్?' అనడిగారు. ఆపై నా మనసు తెలుసుకున్న నా భర్త నన్ను



రచనల దిశగా ప్రోత్సహిం చారు.. అంటూ అప్పటి సంఘటనను గుర్తు చేసుకున్నారు బాను.

**కత్తిపోటుకు వెరవక..!** విప్లవ భావాలున్న బాను.. తన ఆలోచనల్ని కథలుగా, పుస్తకాలుగా రాయడం. ఈ నేపథ్యంలో ఎక్కువగా మహిళా అంశాలను స్పృశించిన ఆమె.. తన కథలతో మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారు. అంతేకాదు.. పలు ఉద్యమాలు, ర్యాలీల్లో పాల్గొని నిరసన తెలిపారు. 1980లో కర్ణాటకలో కుల, వర్గ వ్యవస్థల్ని విమర్శిస్తూ సాగిన 'బండయ సాహిత్యం' ఉద్యమంలోనూ పాల్గొని తన నిరసన తెలిపారామె. ఈ విధంగా ఓసారి కత్తి పోటుకు గురై.. దాన్నుంచి క్రమంగా కోలుకున్నారు. ఇప్పటివరకు ఆరు లఘుకథలు పుస్తకాలు, ఓ నవల, పలు వ్యాసాలు, కొన్ని కవితలు రాసిన బాను.. తన రచనలతో ఎంతోమంది స్ఫూర్తి రగిలించారు. ఇందుకు గతంలో 'కర్ణాటక సాహిత్య అకాడమీ', 'దాన 'చింతామణి అత్తిమాబే' వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు. ఇక ఇప్పుడు బుకర్ ప్రైజ్‌తో అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక వృత్తిరీత్యా లాయర్ అయిన ఆమెకు మహిళల హక్కుల ఉద్యమకారిణిగానూ పేరుంది.

**రైటర్ ట్రాన్స్‌లేటర్ !** బాను కన్నడలో రాసిన 'హార్ట్ ల్యాంప్' పుస్తకాన్ని ఆంగ్లంలోకి అనువదించి అంతర్జాతీయ సాహిత్య ప్రియులకు దీన్ని చేరువ చేశారు. దీనితో అనువాదం ఆమెకు బుకర్ ప్రైజ్ దక్కింది. ఇలా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న తొలి భారతీయ అనువాదకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు దీప కర్ణాటకలోని కొడగులో పుట్టి పెరిగిన ఆమె.. రచయిత్రిగా, ట్రాన్స్‌లేటర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఆమె రాసిన వ్యాసాలు, కథనాలు, పలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ప్రముఖ కన్నడ రైటర్స్ కోట శివరామ కారంత్, కొడగిన గౌరమ్మ రాసిన నవలలెన్నో ఆంగ్లంలోకి అనువదించారు దీప అవి ఆమెకు అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చాయి. బాను రాసిన 'టహార్ట్ ల్యాంప్' పుస్తకాన్ని అనువదించినందుకు గాను బుకర్ ప్రైజ్ కంటే ముందు "PEN Translates" అవార్డు అందుకున్నారు. ❒

# చర్మం, జుట్టు మృదువుగా..



**కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.**

**స్క్రబ్‌గా...** కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీఫొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా....** చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయంలో...** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితిని తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...**
జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడ పోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. ❒

## పెరి మెనోపాజ్ ట్రాకర్

మెనోపాజ్.. స్త్రీ పునరుత్పత్తి వయసు అయిపోయిన తర్వాతి దశ. సాధారణంగా మహిళల్లో 47 నుంచి 55 వయసు మధ్య ఈ దశ ప్రారంభమవుతుంది. కానీ ఈ మెనోపాజ్‌కి 5 నుంచి 7 సంవత్సరాల ముందు నుంచే కొన్ని మార్పులు ప్రారంభమవుతాయి. వీటిని గుర్తించడం చాలా కష్టం. ఈ విషయం తెలియక చాలామంది ఆందోళన చెందుతుంటారు. ఇప్పుడు ఈ సమస్యను 'పెరి మెనోపాజ్' ట్రాకింగ్ డివైజ్‌తో సులభంగా గుర్తించవచ్చు. ఈ చిన్న డివైజ్‌ను నడుము భాగంలో అతికించుకుంటే, వెంటనే పెరిమెనోపాజ్ లక్షణాలను తెలుసుకోవచ్చు. దీనిని మొబైల్ యాప్‌తో అనుసంధానం చేసుకొని వాడుకోవచ్చు. ఎపనపటికప్పుడు మెనోపాజ్ లక్షణాలను ట్రాక్ చేస్తూ సమచారం అందిస్తుంది. ❒

# ఎండ నుంచి రక్షగా !

**ఎండలు ఎంతలా మండిపోతున్నా మనం బయటకు వెళ్లి తీరాల్సిందే! అలా వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్‌ని తీసుకెళ్తున్నారా? అందులో ఉత్తనీరుని కాకుండా ఇవి కూడా జోడించండి. ఎండ నుంచి ఉపశమనంతో పాటు పోషకాలు కూడా అందుతాయి.**



★ నీటిని కొద్దిగ తేనె, నిమ్మరసం, దంచిన అల్లం కలిపితే.. శరీరం నుంచి వ్యర్థాలు బయటకు పోవడంతోపాటు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలుంటే తొలగిపోతాయి.

★ తరిగిన కీరాదోస ముక్కలు, కచ్చాపచ్చాగా దంచిన పుదీనా ఆకులు కలిపిన నీళ్ల తాగితే ఎండ నుంచి ఉపశమనంతోపాటు, శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. బరువు తగ్గడంతోపాటు హైబిపి నుంచి ఉపశమనం ఉంటుంది.

★ సన్నగా తరిగిన ఫైనాపిల్ ముక్కలు, కొబ్బరి ముక్కలు వీటిని నీటికి జోడించి రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి తెల్లారి తాగి చూడండి. శరీరానికి మేలు చేసే కొవ్వులు అందడంతోపాటు.. ఎండ నుంచి తక్షణ ఉపశమనం కలిగించే ఎలక్ట్రోలైట్లు అందుతాయి.

★ దానిమ్మ గింజలు, దాల్చిన చెక్క వీటిని కలిపి తాగితే బిపి తగ్గి.. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.

★ సన్నగా చక్రాల్లా తరిగిన ఆరెంజ్ స్లైసులని నీళ్లలో కలిపి తాగితే బరువు తగ్గడంతోపాటు శరీరం ఎక్కువ సేపు తేమగా ఉంటుంది. ☐

# ఊబకాయాన్ని నివారించే యోగర్ట్

అనేక వంటల్లో యోగర్ట్ ఉపయోగిస్తుంటాం. ఇంతకీ యోగర్ట్ రుచికి మాత్రమేనా అంటే కాదు. ఇది మంచి పోషకాహారం. ఇందులో క్యాల్షియం, విటమిన్లు, రైబోఫ్లావిన్, భాస్వరం, మెగ్నీసియం, పొటాషియం విస్తారంగా ఉన్నాయి. ఆరోగ్యనిపుణులు దీన్ని ఇమ్యూనిటీ బూస్టర్ అంటారు. యోగర్ట్‌లో ఎన్ని ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో చూడండి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా, మృదువుగా ఉంచుతుంది. అరుచి, ఆకలి



మందగించడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరం, డయేరియా, మలబద్ధకం లాంటి సమస్యలను నివారి స్తుంది. ఊబకాయం రానివ్వదు. ☐

# విశ్వమే ఒక మాయ

ఈ సువిశాల విశ్వమే ఒక మాయ. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతూ వుంటుంది. అందుకే ఒక్కోచోట ఒక రకంగా వాతావరణం మారుతూ ఉంటుంది. మనకు పగలు అయినప్పుడు, కొన్ని చోట్ల రాత్రి అవుతుంది. మనకు వర్షం పడితే కొన్నిచోట్ల చల్లని గాలులు విస్తూ ఉంటాయి. ప్రకృతి అంతా ఒకే తీరుగా ఉండదు. ఇలా ఒక వాతావరణం అంటూ ఉండదు. ఈ విశ్వ మాయకు మానవుడు అలవాటు పడుతున్నాడు. జీవన శైలి కూడ ఒక్కో చోట ఒక్కొక్క తీరుగా ఉంటుంది. మన ఆచారాలు, సంప్రదాయాలు ఒక రకంగా ఉంటాయి. పరాయి దేశస్తులవి వేరే విధంగా ఉంటాయి. అయితే చాలా దేశాలలో భారత్ నే ఇష్టపడుతున్నారు. ఆస్తికులు కావొచ్చు నాస్తికులు కావొచ్చు మారుతున్న కాలానికి అబ్బుర పడవలసిందే. ఆస్తికులు అయితే ఇదంతా దైవలీల అంటారు. నాస్తికులు మాత్రం దీనితో ఏకీభవించరు . ఇది దైవలీల ఎలా అవుతుంది, అంటూ పలు రకాలుగా మాట్లాడుతూ, భూగోళంలో మార్పులు జరుగుతూ ఉంటాయి. సైన్స్ అభివృద్ధి చెందింది అంటూ ఘర్షణకు దిగుతారు. విశ్వం ఒక మాయ అంటే, కాదు అంటారు. ఆకాశంలో మార్పులు, నక్షత్రాలు, చంద్రుడు, సూర్యుడు వగైరా అంతా దైవ కృప అంటూ తమ వాదన సాగిస్తారు ఆస్తికులు. దీనికి ఎంత మాత్రం ఒప్పుపోరు నాస్తికులు. వాదనలు, తర్జన భర్జనలు ఎలా ఉన్నా వాస్తవానికి విశ్వంలో మార్పులు సహజం. ఆ మార్పులు వ్యక్తి జీవన విధానానికి తగ్గట్లుగా మానవుడు నడచుకుంటున్నాడు. నిజానికి ఒక్కో దేశంలో ఒక్కో వాతావరణం ఉన్నప్పుడుమనమే ఇదంతా భగవంతుని లీల అంటూ ఉంటాం. ఆ మాటలు విన్న నాస్తికులు మాత్రం ఇది ప్రకృతి మార్పు అంటారే కాని దైవ లీల అని మాత్రం అనరు. వాళ్ళు ఎంత మాత్రం దైవం అనే మాట ఎత్తరు. మానవుని మేధస్సుతోనే ఇలా జరుగుతోంది. దైవనికి ఇక్కడ స్థానమే లేదు అని ఖరాఖండిగా చెబుతారు. మానవ శక్తి ముందు దైవ శక్తి ఎందుకు కొరగాదు అంటూ మానవునికే ప్రధమ స్థానం ఇస్తారు. ఆ ప్రధమ స్థానం దైవం ఇచ్చిందే అని ఆస్తికుల భావన. మార్క్స్ చెప్పినట్లు చారిత్రక గతి తార్కిక బౌతిక వాదం ఉంది అనేది వీరి ఆలోచన. ఏది ఏమైనా విశ్వం అనేది ఒక మాయ లోకం అది అందరూ భావించవలసిందే. ఆ మాయ లోకంలో మానవులందరూ పావులు. మాయ లోకానికి అనుగుణంగానే మానవులు నడచుకుంటారు.

- కనుమ ఎల్లారెడ్డి



ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి పండ్ల రసాలు

**ఆరోగ్యకరమైన జీవితానికి పునాది పసితనంలోనే** పడుతుందంటారు. అయితే ఆ పునాదులను నిర్మించే బాధ్యత మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. బయట ఎండలు మండుతున్నాయి కొంచెం తాగిస్తే ఏమవుతుందిలే అన్న భావనతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, చక్కెరలు అధికంగా ఉండే పానీయాలు వంటివి ఇస్తుంటారు. కానీ వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. బాల్యంలో చక్కెర పానీయాలు తాగిన పిల్లలు, భవిష్యత్తులో ఊబకాయం బారిన పడే ప్రమాదం ఉందని స్వాన్సీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడైంది. అందుకోసైం పరిశోధకులు 14 వేల



మంది బ్రిటిసన పిల్లల ఆహారశైలిని పుట్టిన నాటి నుంచి పెద్దయ్యేవరకూ పరిశీలించారు. అందులో సోడా, కూల్‌డ్రింక్‌లు లాంటి పానీయాలు తాగే అలవాటు ఉన్న రెండేళ్లలోపు పిల్లలు 24 ఏళ్లు వచ్చేసనరికి ఊబకాయం బారిన పడానడరట. కెలోరీలు, కొవ్వు, ప్రొటీన్, పంచదారలు ఎక్కువగ ఉండడమే అందుకు కారణం. అయితే, తాజా పండ్ల రసాలను తాగిన పిల్లల్లో ఈ సమస్య లేదట. అంతేకాదు, ఇవి తాగిన పిల్లలు పెద్దయ్యాక కూడా చేపలు, పండ్లు, ఆకుకూరలు తినడం లాంటి మంచి ఆహార నియామాలు అలవరచుకుంటే, ఈ డ్రింగ్స్ తాగిన పిల్లలు బర్గర్లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, మాంసం, చాక్లెట్లు, స్వీట్లు వంటివి అధికంగా తినడానికి అలవాటు పడ్డారట. అదే క్రమంలో వారిలో అనేక అనారోగ్యాలకు హేతువైన ఊబకాయానికి దారితీసిందట. అందుకే తొలినాళ్లలోనే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు నేర్పించాలి. అవే వారి ఆరోగ్యానికి శ్రీరామరక్ష! ☐

# అందమైన పంచలోహ పట్టీలు




అందెలు,.. ఆడపిల్లలకు రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.. మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లుమన్నాదిరో గుండె జల్లుమన్నాదో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా





వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము అనే ఐదు లోహాల కలయిక. ఇవి





అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపై ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. ☐



# చరిత్ర సృష్టించిన యుఎఇ

## బంగ్లాపై టి20 సిరీస్ విజయం

**న్యూఢిల్లీ:** చారిత్రక ఘట్టానికి షార్జా క్రికెట్ స్టేడియం వేదికైంది. పటిష్టమైన బంగ్లాదేశ్ జట్టును మట్టికరిపించి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) క్రికెట్ జట్టు తమ మొట్టమొదటి టీ20 అంతర్జాతీయ సిరీస్‌ను కైవసం చేసుకుంది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుని, యూఏఈ క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రక విజయం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆబ్బురపరిచింది. షార్జాలో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మూడో టీ20 మ్యాచ్‌లో యూఏఈ అద్భుతమైన ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఈ విజయంతో టెస్టు హోదా కలిగిన జట్టుపై ద్వైపాక్షి క టీ20 సిరీస్ గెలిచిన తొలి అసోసియేట్ జట్టుగా యూఏఈ రికార్డు సృష్టించింది. షార్జాలో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూఏఈ, బంగ్లాదేశ్‌ను కట్టడి చేసింది. యువ ఎడమచేతి వాటం స్పిన్నర్ హైదర్ అలీ (3/7) అద్భుత బౌలింగ్‌తో బంగ్లా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. తంజిద్ హసన్ (40), జాకర్ అలీ (41) రాణించినప్పటికీ, బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక లక్ష్య ఛేదనలో యూఏఈ ఆత్మవిశ్వాసంతో ఆడింది. కెప్టెన్ ముహమ్మద్ వసీమ్ (ప్లేయర్ ఆఫ్ ది సిరీస్–145 పరుగులు) త్వరగానే ఔటైనా, యువ ఆటగాడు అలీషన్ షరాఫు (68 పరుగులు, 47 బంతుల్లో; 5 ఫోర్లు, 3 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి ఆసిఫ్ ఖాన్ (41 పరుగులు) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి అజేయంగా 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో యూఏఈ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. అలీషన్ షరాఫుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా ఈ సిరీస్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలుపొంది సిరీస్‌లో బోణీ కొట్టింది. అయితే, రెండో టీ20లో యూఏఈ సంచలన ప్రదర్శన చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఇది టీ20ల్లో యూఏఈకి అత్యధిక పరుగుల ఛేదన కావడం విశేషం. దీంతో సిరీస్ 1-1తో సమం అయింది.




# జోకోవిచ్ తొలి విజయం

**న్యూఢిల్లీ:** ఎటిపి 250 జెనీవా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో సెర్బియా ప్లేయర్ నోవాక్ జోకోవిచ్ తొలి విజయాన్ని సాధించాడు. ఎటిపి ర్యాంకిగ్స్‌లో 6వ స్థానంలో ఉన్న జోకోవిచ్ ప్రపంచ 134 ర్యాంకర్ పుక్సోవిక్స్‌పై ఆధిపత్య విజయంలో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా ఎదుర్కోలేదు. గురువారంతో 38 ఏళ్లు నిండిన జనోకోవిచ్ 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ నిలిచాడు. జెనీవాలోని క్లే కోర్ట్ సీజన్‌లో గురువారం జరిగిన టోర్నమెంట్‌లో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో జోకోవిచ్ హంగేరీ ఆటగాడు మార్టన్ పుక్సోవిక్స్‌ను ఖంగుతినిపించాడు. పుక్సోవిక్స్‌పై 6-2, 6-3 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు.
ఇక గత నెలలో జరిగిన మాడ్రిడ్ మాస్టర్స్‌లో తన తొలి మ్యాచ్‌లో ఇటాలియన్ అర్నాల్డి జోకోవిచ్‌ను బయటకు పంపాడు. మోంటెకార్లోలో జరిగిన తన తొలి మ్యాచ్‌లో అలెజాండ్రో టాబిలో చేతిలో సెర్బియన్ ఓటమి చెందాడు. కాగా అమెరికన్ టాప్ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ కూడా చివరి ఎనిమిది స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. ఫ్రెంచ్ ఆటగాడు క్వెంటిన్ హాలీస్‌ను 6-4, 7-6 (7/5) తేడాతో ఓడించాడు.

## మలేసియా మాస్టర్స్‌లో..

# క్వార్టర్ ఫైనల్స్‌కు శ్రీకాంత్

### ఆయుష్, కరుణాకరన్ నిష్క్రమణ

### మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా-ధ్రువ్ విజయం



**న్యూఢిల్లీ:** మలేషియా మాస్టర్స్- 2025 టోర్నీలో భారత్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ దూసుకుపోతున్నాడు. ఈ టోర్నమెంట్‌లో శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. అయితే ఇదే సమయంలో మరో భారత్ ప్లేయర్లు ఆయుష్ శెట్టి, సతీష్ కరుణాకరన్ టోర్నీ నుండి నిష్క్రమించారు. కౌలాలంపూర్‌లో గురువారం జరిగిన తన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు చెందిన నాట్‌న్గున్‌ను భారత్ సీజన్డ్ షట్లర్ ఓడించాడు. ప్రపంచ 33వ ర్యాంక్‌తో 59 నిముషాల పోరాటంలో శ్రీకాంత్ 23-21, 21-17 తేడాతో విజయం సాధించాడు. చాలా కాలంగా ఫామ్‌లో వెనుకబడి ఉండటం వల్ల ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 65వ స్థానంలో ఉన్న శ్రీకాంత్, చివరి ఎనిమిదవ దశలో ఫ్రాన్స్‌కు చెందిన తోమా జూనియర్ పోపోవ్‌తో తలపడనున్నాడు. కాగా పోపోవ్ మరో భారత్ ఆటగాడు ఆయుష్ శెట్టిని 21-13, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అలాగే భారత్‌కు చెందిన మరో ప్లేయర్ సతీస్ కరుణాకరన్ కూడా డబుల్స్ భాగస్వామి క్రిస్టో పోపోవ్ చేతిలో 14-21, 16-21 తేడాతో ఓడి టోర్నమెంట్ నుండి నిష్క్రమించాడు.
ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల ద్వయం 21-17, 18-21, 21-15 తేడాతో ఫ్రాన్స్‌కు చెందిన లియా పలెర్మో-జూలియన్ మైయోపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తదపరి ఈ భరత్ ద్వయం చైనా జంట జియాంగ్ జెన్ బ్యాంగ్-వీయా జిన్‌తో తలపడనున్నారు.

# ఈ స్టార్స్‌కు ఇదే లాస్ట్ ఐపిఎల్

## ఈ సీజన్ తర్వాత రిటైర్మెంట్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్)-2025, సీజను 18 జూన్ 3న ముగుస్తుంది. ఇలాంటి పరిస్థితిలో చాలా మంది స్టార్ ఆటగాళ్ళు టోర్నమెంట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ సంవత్సరం ఐపీఎల్ లీగ్ నుంచి ఏడుగురు క్రికెటర్లు రిటైర్ కావొచ్చని తెలుస్తోంది. ఈ ఏడుగురు క్రికెటర్ల ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. దీంతో వచ్చే సీజన్‌కు ముందు ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ సీజన్ ఎంఎస్ ధోనికి భారీ పరాజయమే మిగిలింది. ధోని బ్యాటింగ్‌లో బాగా రాణించలేకపోయాడు. అలాగే, కెప్టెన్సీలో ప్రత్యేకంగా ఏమీ చూపించలేకపోయాడు. ధోని జట్టు ఐపీఎల్ 2025 నుంచి నిష్క్రమించింది. ఇటువంటి పరిస్థితిలో, ఈ సీజన్ ఎంఎస్ ధోనికి చివరి సీజన్ అని, అతను రిటైర్ కావచ్చునని చెబుతున్నారు. అలాగే ఈ సీజన్ కర్ణ్ శర్మకు చాలా చెడ్డది. బౌలింగ్‌లో అతను పెద్దగా మ్యాజిక్ చూపించలేకపోయాడు. కర్ణ్ వయసు 37 సంవత్సరాలు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఈ సంవత్సరం తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే ఛాన్స్ ఉంది. అలాగే డు ప్లెసిస్ ఈ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. అయితే ఢిల్లీకి ఈ ఆటగాడు పూర్తిగా పరాజయం పాలయ్యాడు. డు ప్లెసిస్ అనేక ఐపీఎల్ జట్ల తరపున ఆడాడు. కానీ ఈ సంవత్సరం అతనికి ఏమాత్రం కలిసిరాలేదు. ఇక ఐపీఎల్ 2025 సీజన్ ఇషాంత్ శర్మకు అంత ప్రత్యేకమైనది కాదు. అతనికి అవకాశం వచ్చిన మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యాడు. ఇషాంత్‌ను టీం ఇండియా నుంచి కూడా తొలగించారు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఇప్పుడు పదవీ విరమణ చేయవచ్చు అని తెలుస్తోంది. మోయిన్ అలీ మోయిన్ అలీ కేకేఆర్ తరపున ఆడాడు. కానీ, అతను విఫలమయ్యాడు. అలీ ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఆడిన మ్యాచ్‌ల్లో ఈ ఇంగ్లాండ్ స్పిన్నర్ అద్భుతాలు చేస్తాడని భావించారు, కానీ అది జరగలేదు. ఇది అలీకి చివరి సీజన్ కావొచ్చని అంతా భావిస్తున్నారు. ఆర్ అశ్విన్ పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ సంవత్సరం అశ్విన్ చెన్నై జట్టులో చోటు దక్కించుకున్నాడు. కానీ, అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం కూడా రాలేదు. ఇటువంటి పరిస్థితిలో, అశ్విన్ ఇప్పుడు ఐపీఎల్ నుంచి రిటైర్ కావొచ్చు. అజింక్య రహానే కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. రహానే కెప్టెన్సీ, బ్యాటింగ్‌లో బాగా రాణించాడు. కానీ అతని జట్టు ఎలిమినేట్ అయింది. కోల్‌కతా నైట్ రైడర్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇటువంటి పరిస్థితిలో, రహానే టీం ఇండియాకు తిరిగి రావడం కష్టమే. కానీ, అతను ఐపీఎల్ నుంచి కూడా నిష్క్రమించవచ్చని కూడా చెబుతున్నారు.

# ఇంగ్లండ్ టూర్‌కు భారత్ జట్టు కన్ఫర్మ్

## కెప్టెన్‌గా ఆయుష్, డిప్యూటీగా అభిజ్ఞాన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అండర్-19 భారత్ జట్టు ఖరారైంది. జూన్ 24 నుండి జూలై 23 వరకూ సుదీర్ఘ కాలం పాటు భారత్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ నియంత్రణ మండలికి చెందిన జూనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. 5 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేందుకు సెలక్టర్లు 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు. ఇందులో భాగంగా తొలుత 50 ఓవర్ల ఫార్మాట్లో వార్మప్ మ్యాచ్ జరగనుంది. అనంతరం ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. తదుపరి ఇరు జట్ల మధ్య రెండు మల్టీ డే మ్యాచ్‌లు జరుగుతాయి.
కాగా ఇంగ్లండ్‌లో పర్యటించే భారత్ జట్టుకు ముంబై ఆటగాడు, చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడికి డిప్యూటీగా అభిజ్ఞాన్ కుందును సెలక్ట్ చేశారు. అలాగే ప్రస్తుత ఐపీఎల్‌లో దుమ్ము రేపిన రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కింది. భారత్ జట్టులో ఆయుష్ మాత్రే (కెప్టెన్), అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్‌వన్ష్ సింగ్ (వికెట్ కీపర్), విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, వైభవ్ సూర్యవంశీ, ఆర్‌ఎస్ అంబరీష్, కనిష్క్ చౌహాన్, జలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మొహ్మద్ ఇనాన్, ఆదిత్య రానా, అన్మోల్‌జిత్ సింగ్, స్టాండ్ బై ప్లేయర్లుగా నమన్ పుష్కక్, దీపేశ్, వేదాంత్ త్రివేది, వికస్ల్స్ తివారి, అలంకృత్ రాపోలే (వికెట్ కీపర్) ఉన్నారు.



# జానీ ఐవ్ 'ఐఒ'ను ఓపెన్ ఎఐ కొనుగోలు!

**వాషింగ్టన్, మే 22:** చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ (ఓపెన్ ఎఐ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) హార్డ్‌వేర్‌లను రూపొందించేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే ఆపిల్ సంస్థ మాజీ డిజైనర్ జానీ ఐవ్ స్థాపించిన ఏఐ డివైజ్ స్టార్టప్ ఐఒను కొనుగోలు చేసింది. దీనికోసం 6.5 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఈ కొనుగోలు ద్వారా చాట్‌జీ పీటీ సాంకేతికతను ఉపయోగించి వినూత్న హార్డ్‌వేర్ ఉత్పత్తులను రూపొందించనుంది. ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్‌బుక్ వంటి ఆపిల్ ఉత్పత్తుల డిజైన్‌లో జానీ ఐవ్ కీలకపాత్ర పోషించారు. ఆయన స్థాపించిన స్టార్టప్‌యే ఐఒ. ఇది ఏఐ ఆధారిత హార్డ్‌వేర్ ఉత్పత్తుల అభివృద్ధిపై పనిచేస్తోంది. ఈసంస్థ కొనుగోలుతో ఓపెన్ ఏఐ హార్డ్‌వేర్ రంగంలో బలమైన పోటీదారుగా నిలవనుంది. అయితే ఎలాంటి హార్డ్‌వేర్‌ను రూపొందించబోతున్నారనే విషయంపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు. తాజా కొనుగోలుపై ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్‌ఆల్ట్‌మన్ స్పందించారు. ఇప్పటివరకు కంపెనీ చేసిన అతిపెద్ద



చర్యగా అభివర్ణించారు. దీంతో ఓపెన్‌ఏఐ విలువ లక్ష కోట్ల డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఐఒ విభాగానికి ఓపెన్‌ఏఐ ఎగ్జిక్యూటివ్ పీటర్ వెలిండర్ నాయకత్వం వహించనున్నారు. ఈ కొనుగోలు కోసం ఓపెన్ ఏఐ 5 బిలియన్ డాలర్లను ఈక్విటీ రూపంలో చెల్లిస్తోంది. గతంలో ఐఒలో ఓపెన్‌ఏఐ 23 శాతం వాటా కలిగిఉండగా, తాజా నిర్ణయంతో కంపెనీ పూర్తి యాజమాన్యాన్ని సొంతం చేసుకుంది.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాల తర్వాత బుధవారం లాభాలు చవిచూసినసూచీలు.. గురువారం మరోసారి నష్టాల బాట పట్టాయి. రిలయన్స్, ఐటీసీ, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,500 పాయింట్ల దిగువకు చేరింది. ట్రేడింగ్ చివర్లో కొన్ని రంగాల్లో కొనుగోళ్ల మద్దతు సూచీలను కొంత మేర కోలుకున్నట్లు చేసింది. అయితే ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మాత్రమే పాజిటివ్ ముగిసిన షేర్లుగా నిలిచాయి. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు కోలుకోవడం ఊరటనిచ్చే అంశం. దిగుమతి ఆధారిత కంపెనీలపై ఇది ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిపుణులు భావిస్తున్నారు. సెన్సెక్స్ ఉదయం 81,323.05 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లో కదలాడిన సూచి ఇంట్రాడేలో 80,489.92 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 644.64 పాయింట్ల



నష్టంతో 80,951.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 203.75 పాయింట్ల నష్టంతో 24,609.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 42 పైసలు క్షీణించి 86.01గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63.99 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3305 డాలర్ల వద్ద కొనసాగింది. కానీ, మూలధన మద్దతు ఉన్న రంగాల్లో నెమ్మదిగా రికవరీ ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాలు కీలకం.

# త్వరలోనే ఎన్ఎస్ఇ ఐపిఒ!

**ముంబై, మే 22:** ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ ఐపిఒ) పబ్లిక్ ఇష్యూకి మార్గం సుగమం కానున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి త్వరలోనే గ్రీన్ సిగ్నల్ పొందే అవకాశం ఉందని సెబి ఛైర్మన్ తుహిన్ కాంత పాండే స్వయంగా తెలిపారు. ఎస్ఎస్ఈ ఐపీఓకు సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే తొలగనున్నాయన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సెబి చీఫ్ ఎన్ఎస్ఈ ఐపీఓ గురించి ప్రస్తావించారు. త్వరలోనే అన్ని అవాంతరాలు దాటుకొని ఎన్ఎస్ఈ ఐపీఓకు వస్తుందని తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సమస్యలు పరిష్కారమవుతాయనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. రెగ్యులేటరీ ఆందోళన నేపథ్యంలో ఎన్ఎస్ఈ ఐపీఓ ప్రతిపాదన గత ఎనిమిదేళ్లకు పైగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి వద్దనే పెండింగ్‌లో ఉంది. సిబ్బందికి ఇచ్చే పరిహారం, క్లియరింగ్ కార్పొరేషన్‌లో యాజమాన్యం, టెక్నాలజీ వంటి అనేక అంశాలపై సెబి పలు ప్రశ్నలు సంధించింది. దీని కారణంగా ఐపీఓ రాక ఆలస్యం అవుతూనే వస్తోంది. అయితే తాజాగా ఎస్ఎస్ఈ తన లిస్టింగ్ ప్రక్రియను పునఃప్రారంభించింది. సెబి వద్ద నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఒసి) కోసం దరఖాస్తు చేసింది. ఎన్ఎస్ఈ 2016 నుంచి ఐపీఓకు రావాలని చూస్తోంది. రెగ్యులేటరీ ఆందోళనల కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యం అవుతూ వస్తోంది. 2019లో ఒకసారి, 2020లో రెండు సార్లు, 2024 ఆగస్టులో కూడా ఐపీఓ కోసం అభ్యర్థనలు చేసింది. ఇలా ఐపీఓ ప్రతిపాదన సెబి వద్ద ఎనిమిది సంవత్సరాలకు పైగా నిలిచిపోయింది. ఇదిలా ఉండగా, 2024 బుర్గండీ ప్రైవేట్ హురూన్ ఇండియా 500 జాబితా ప్రకారం, ఎన్ఎస్ఈ విలువ సుమారు రూ.4.7 లక్షల కోట్లుగా ఉంది. దీంతో భారత్‌లోనే 10వ అత్యంత విలువైన ప్రైవేటు కంపెనీగా నిలిచింది. ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలు తరచుగా కాంట్రాక్ట్‌ల గడువును మార్చుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఎన్ఎస్ఈ ప్రస్తుతం ఉన్న గురువారంగా ఉన్న కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీని




మంగళవారానికి మార్చాలని సెబీని కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ కాంట్రాక్ట్ ఎక్స్‌పైరీలపై ఈ నెలలోపు సెబి మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో గురువారం మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ షేర్లు 3 శాతం మేర నష్టపోయాయి.

# తయారీ రంగంలో భారత్ ముందడుగు

**న్యూఢిల్లీ, మే 22:** తయారీ రంగంలో భారత్ ఎంతో పురోగతి సాధించిందని, అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు ఎంతో ఆకర్షణీయంగా మార్చిందని ఎస్అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రస్తుతం జరుగుతున్న మార్పులు దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం కలిగిస్తాయని అభిప్రాయపడింది. అభివృద్ధి చెందుతున్న పరిణామాలు, వాణిజ్య సవాల్లకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థలు మారుతున్నందున ఈ అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకుని తన తయారీ వృద్ధిని వేగవంతం చేసుకోగలదని, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో మరింత బలంగా అనుసంధానం కాగలదని ఈ అదనపు ఉపాధి అవకాశాలను కల్పించొచ్చని పేర్కొంది. సరఫరా వ్యవస్థ వైవిధ్యంలో భాగంగా మధ్యకాలం నుంచి దీర్ఘకాలంలో భారత్‌కు ప్రయోజనం లభిస్తుందని వివరించింది. 2024-25లో భారత జిడిపి వృద్ధి నిదానించినప్పటికీ ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్నట్లు గుర్తు చేసింది. భారత నివేదిక అంచనా వేసింది. స్థానికంగానే విడిభాగాల సమీకరణ, తుది మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా ఉండడం, ప్రాంతీయ అనుసంధానత పెంచుకోవడం ద్వారా భారత్ తయారీ రంగం మరిన్ని అదనపు పెట్టుబడులను ఆకర్షించొచ్చని సూచించింది. భారత్ అత్యాధునిక టెక్నాలజీ సామర్థ్యాలు, తయారీ పోటీతత్వాన్ని పెంచుకోవడం ద్వారా తయారీలో



వృద్ధిలో ఎగుమతులపై ఆధారపడడం మోస్తరుగానే ఉన్నట్లు తెలిపింది. ఈ సానుకూలత వల్లే అంతర్జాతీయ వాణిజ్యం, టారిఫ్ విధానాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న మార్పుల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని పేర్కొంది. భారత స్థూల జిడిపిలో తయారీ విలువ 17.2 శాతంగా ఉన్నట్లు తెలిపింది. ఇటీవలి తయారీ పిఎంఐ గణాంకాలు పటిష్టంగా ఉండడాన్ని ప్రస్తావించింది.

# వాణిజ్యం

## చమురుకు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, మే 22:** దేశీయంగా చమురు వినియోగం వచ్చే దశాబ్ద కాలం పాటు గణనీయంగా పెరగనుంది. వార్షికంగా 4శాతం చొప్పున వృద్ధి చెందనుంది. ఎస్అండ్‌పి గ్లోబల్‌లో కమోడిటీ ఇన్‌సైట్స్ ఈ మేరకు అంచనాలు వెలువరించింది. దీని ప్రకారం 2025లో ఇప్పటి వరకు ఆయిల్ వినియోగం రోజుకు 4.8మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. గతేడాది ఇదే వ్యవధితో పోలిస్తే 4.3శాతం పెరిగింది. చమురు ఎగుమతి దేశాల నుంచి సరఫరా పెరగడం, అంతర్జాతీయంగా డిమాండ్ కాస్త మందగించడం వంటి అంశాల కారణంగా ఈ యేడాది చమురు రేట్లు కొంత నెమ్మదించినట్లు సంస్థ హెచ్ ఆఫ్ ఇండియా కంటెంట్ (క్రాస్ కమోడిటీస్) పులకిత్




అగర్వాల్ తెలిపారు. మెరుగైన ఆర్థిక వృద్ధి వంటి సానుకూలాంశాలతో భారత్‌లో ఆయిల్‌కు డిమాండ్ పెరుగుతోందన్నారు. అంతర్జాతీయంగా భారత్‌కి మరింత ప్రాధాన్యం లభిస్తోందని వివరించారు. రష్యా నుంచి వరుసగా నాలుగో యేడాది కూడా నిరాటంకంగా సరఫరా కొనసాగుతున్న నేపథ్యంలో ముడి చమురు కొనుగోళ్లకు మనకు మరిన్ని వనరులు అందుబాటులో ఉంటున్నాయని పేర్కొన్నారు. పర్యావరణహిత ఇంధనాల వ్యయాలు ఎంత తక్కువగా ఉంటే అంత వేగంగా వాటి వైపు మళ్లడం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరి జోహార్ చెప్పారు. ఈ విషయంలో వివిధ టెక్నాలజీలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వ విధానాలు, నియంత్రణ సంస్థల నిబంధనలు, కార్పొరేట్ల చొరవ మొదలైన అంశాలన్నీ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అయితే హరిత ఇంధనాల వైపు మళ్లినంత మాత్రాన పాత ఇంధనాల వినియోగం పూర్తిగా నిలిచిపోతుందడానికి లేదని తెలిపారు. బొగ్గు నుంచి చమురుకు మారినప్పటికీ ప్రపంచంలో బొగ్గు వినియోగం ఆగిపోలేదన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.